సూర్య
18వ వసంతంలోకి...
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

బుధవారం | 12 ఫిబ్రవరి 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 112
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...


APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, మాఘమాసం శు.పూర్ణిమ రా.7.09, ఆశ్లేష రా.7.35, వర్జ్యం ఉ.8.03 నుంచి 9.41 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.36 నుంచి 12.24 వరకు

## ప్రపంచానికి మనమే
# గేమ్ ఛేంజర్

- ఏఐ ప్రయోజనాలను అందరితో పంచుకోవాలి
- లక్షలాది మంది జీవితాల వికాసానికి ఏఐ
- పక్షపాతం లేని ఏఐని అభివృద్ధి చేద్దాం
- ప్రపంచ సుస్థిరతపై భారత్‌కు నిబద్ధత ఉంది
- మూడో అతిపెద్ద సౌరశక్తిని ఉత్పత్తి చేసే దేశంగా నిలిచాం


6లో

*21వ శతాబ్దం భారత్‌దేనని ప్రపంచంలోని నిపుణులు చెబుతున్నారు. భారత్ తన సొంత వృద్ధినే కాకుండా.. ప్రపంచ వృద్ధి రేటును నడిపిస్తోంది. మన ఇంధన రంగం కూడా ఇందులో ప్రధాన పాత్ర పోషిస్తుంది. వనరులు, మేధోసంపత్తి, ఆర్థిక బలం, రాజకీయ స్థిరత్వం, ప్రపంచ సుస్థిరతపై భారత్‌కు నిబద్ధత ఉన్నాయి. సౌర ఉత్పత్తి సామర్థ్యాన్ని రెండింతలు చేసి.. మూడో అతిపెద్ద సౌరశక్తిని ఉత్పత్తి చేసే దేశంగా నిలిచాం.*

## బలహీనంగా ఉంటే భవిష్యత్తు తెలియదు


6లో

- అంతర్జాతీయ క్రమబద్ధత, శాంతి సాధ్యం కాదు
- బ్రిడ్జ్ కాన్‌క్లేవ్‌లో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యలు

*అభివృద్ధి చెందుతున్న ప్రపంచ భద్రత, వినూత్న విధానాలు, బలమైన భాగస్వామ్యాలకు దారితీస్తాయని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఏరో ఇండియా 2025లో భాగంగా బెంగళూరులో ఏర్పాటుచేసిన బ్రిడ్జ్ కాన్‌క్లేవ్‌లో పాల్గొన్న ఆయన రక్షణ సామర్థ్యాల గురించి మాట్లాడారు.*

## లోక్‌సభలో మిథున్ రెడ్డి v/s సీఎం రమేష్




6లో

- ఏపీ లిక్కర్ స్కాంపై పార్లమెంట్‌లో ప్రస్తావించిన సీఎం రమేష్
- లిక్కర్ స్కాంలో మిథున్ రెడ్డి పాత్ర ఉందంటూ ఆరోపణలు
- సీఎం రమేష్ టీడీపీ తరపున మాట్లాడుతున్నాడంటూ మిథున్ ఆగ్రహం
- తనది కూటమి సర్కారు తరపునే ప్రస్తావనన్న సిఎం రమేష్

## ఇన్ని సవాళ్లెదుర్కోవడం
# ఇదే మొదటిసారి

ముఖ్యమంత్రిగా నాలుగోసారి బాధ్యతలు చేపట్టాను. గత మూడు సార్లు చూడనన్ని సవాళ్లు ఇప్పుడు చూస్తున్నా. అన్ని వ్యవస్థలు విధ్వంసం అయ్యాయి. దెబ్బతిన్న వ్యవస్థలను సరిచేసి ట్రాక్‌లో పెట్టేందుకు ఎఫెక్టివ్‌గా పని చేశాం...ఇక స్పీడ్ పెంచాల్సిన అవసరం ఉంది అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సచివాలయంలోని ఐదవ బ్లాక్‌లో మంత్రులు, కార్యదర్శులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖల పనితీరు, ఫలితాలు, లక్ష్యాలు, ప్రణాళికలపై చర్చించారు.



2లో

- కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులను దారిమళ్లించారు
- 2047 నాటికి 15 శాతం వృద్ధిరేటు సాధించాలి, ఆ లక్ష్యంగా పని చేయాలి
- తెలుగు జాతి నెంబర్-1 కావాలన్నది నాతో పాటు డిప్యూటీ సీఎం పవన్, ఎన్డీయే ఆలోచన
- ఫైళ్ల క్లియరెన్స్ స్థానాలు వ్యక్తులను ఎత్తి చూపడానికి కాదు...మరింత సమర్థవంతంగా పని చేసేందుకు
- మంత్రులు, అధికారులుగా ప్రజలకు మేలు చేసే మంచి అవకాశం లక్ష్య సాధనకు చిత్తశుద్ధితో పని చేద్దాం
- సమీక్షలో సీఎం చంద్రబాబు

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు


5లో

- ఒక్కరోజే రూ.9 లక్షల కోట్లు నష్టం
- రూ.9.3 లక్షల కోట్లు ఆవిరి కావడంతో 408 లక్షల కోట్లకు తగ్గిన మార్కెట్ క్యాప్
- మార్కెట్ నష్టాలకు ట్రంప్ టారిఫ్ ప్రభావంతో పాటు పలు కారణాలు

## ఈవీఎం డేటాను డిలీట్ చేయొద్దు


6లో

- ఈసీకి సుప్రీంకోర్టు ఆదేశాలు
- డేటా తొలగించడానికి ఎలాంటి ప్రక్రియను అనుసరిస్తున్నారు
- సవివరంగా ధర్మాసనానికి తెలియజేయాలని ఎన్నికల సంఘానికి సుప్రీం ఆదేశం

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## వాట్సాప్‌లోనే అన్ని
# ధృవపత్రాలిస్తాం

- క్యూఆర్ కోడ్ సహిత డిజిటల్ రేషన్ కార్డులివ్వబోతున్నాం
- శాఖలన్నీ డేటా లేక్‌తో అనుసంధానం కావాలి
- ఐటీ, ఆర్టీజీ శాఖ మంత్రి నారా లోకేష్ వెల్లడి

*వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరులకు కావాల్సిన అన్ని రకాల ధృవపత్రాలు పొందేలా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, ఆర్టీజీ శాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. ప్రజలకు సీమ్లెస్ సర్వీసులు అందజేయాలన్నదే తమ ఆశయమన్నారు. మంత్రులు, కార్యదర్శుల సదస్సులో భాగంగా ఆయన వాట్సాప్ గవర్నెన్స్ గురించి మాట్లాడారు. వాట్సాప్ గవర్నెన్స్ అనేది ప్రజలకు మనం కల్పిస్తున్న ఒక మంచి వేదికని దాన్ని మరింత ప్రజోపయోకరంగా ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నామన్నారు.*


2లో

## రాష్ట్ర పర్యాటక రంగానికి మహర్దశ

- త్వరలోనే రాష్ట్రంలో పట్టాలెక్కనున్న మరిన్ని పర్యాటక ప్రాజెక్టులు
- రాష్ట్ర పర్యాటకాభివృద్ధి కోసం కేంద్రం అందిస్తున్న సాయం పట్ల కృతజ్ఞతలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్


2లో

*రాష్ట్ర పర్యాటకాభివృద్ధి కోసం కేంద్ర పర్యాటక శాఖకు సమర్పించిన వివిధ ప్రాజెక్టుల డీపీఆర్ లను త్వరితగతిన ఆమోదించాలన్న మంత్రి కందుల దుర్గేష్ అభ్యర్థనకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ సానుకూలంగా స్పందించారు.*

## టెన్షన్ పెడుతోన్న బర్డ్ ఫ్లూ..

- అప్రమత్తమైన కేంద్ర ప్రభుత్వం
- వైరస్ పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ రాష్ట్రాలకు సూచన
- జిల్లా కలెక్టర్లకు పశు సంవర్ధక శాఖ కీలక ఆదేశాలు


7లో

## విద్యుత్ అందించేందుకు
# ప్రభుత్వం సిద్ధం

- రెప్పపాటు కూడా అంతరాయం ఏర్పడవద్దు
- 1912 నెంబర్ వినియోగదారులందరికీ చేరాలి
- ఉత్తమ సేవలు అందించే సిబ్బందికి పురస్కారాలు
- విద్యుత్ అధికారుల సమీక్షా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

*రానున్న వేసవిలో డిమాండ్ మేరకు విద్యుత్తును అందుబాటులోకి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో పరిధిలోని విద్యుత్ అధికారులతో వేసవిలో విద్యుత్ సరఫరా ప్రణాళిక పై సమీక్ష సమావేశం నిర్వహించారు.*


7లో

## అంతా ఇంతే!




బెదిరించడానికి కాదయ్యా, ఆలయానికి వెళ్తున్నా

## బీసీలపై మీ వైఖరి ఏంటి?

- స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచాలి
- లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం
- ఢిల్లీ ఆంధ్ర భవన్‌లో మీడియాతో ఎంపీ ఆర్. కృష్ణయ్య

*స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్ల పై ప్రభుత్వ వైఖరి ఏమిటని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య ప్రశ్నించారు. కామారెడ్డి డిక్లరేషన్ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం ఢిల్లీ ఆంధ్ర భవన్ లో మీడియాతో ఎంపీ ఆర్. కృష్ణయ్య మాట్లాడారు. రాష్ట్రంలో డెడికేటెడ్ బీసీ కమిషన్ బిసి రిజర్వేషన్లపై రిపోర్ట్ ఇచ్చింది. ఇందులో బీసీ జనాభా వివరాలు ఉన్నవి అయితే ప్రభుత్వం డెడికేటెడ్ కమిషన్ రిపోర్ట్ జనాభా లెక్కల ఆధారంగా స్థానిక సంస్థలలో పంచాయతీరాజ్ సర్పంచి ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లను 42% శాతం పెంచాలని డిమాండ్ చేశారు.*


3లో

## ఏరోస్పేస్, డిఫెన్స్‌తో
# రాష్ట్రం ఎంఓయు

- ప్రాజెక్టులు స్వదేశీ రక్షణ తయారీని పెంచుతాయన్నారు
- రానున్న రూ.2,458.84 కోట్ల పెట్టుబడి
- రాష్ట్ర మంత్రి టి.జి భరత్

*2025- ఏరోఇండియా 2025లో నాలుగు ప్రముఖ ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ కంపెనీ లతో ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్మెంట్ బోర్డ్ అవగాహన ఒప్పందాలు (లు) కుదుర్చుకుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఇది రాష్ట్ర పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడంలో ఒక ముఖ్యమైన ముందడుగు వేసినట్లే అని చెప్పారు.*


2లో

## నో వెహికల్ జోన్‌గా
# ప్రయాగ్‌రాజ్


6లో

- కుంభమేళాకు భారీగా తరలి వస్తున్న భక్తులు
- సుమారు 350 కి.మీ. పొడవున వాహనాలు నిలిచిపోయిన వైనం
- భారీ ట్రాఫిక్ జామ్‌లతో కొత్త ఆంక్షలు అమల్లోకి
- మరో 48 గంటల పాటు ఎవరూ ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లొద్దని ఎంపి సీఎం వినతి



## శ్రీశైల క్షేత్రానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలిగించవద్దు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అటవీ మార్గం గుండా శ్రీశైల క్షేత్రానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలిగించవద్ద ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. అటవీ ప్రాంతాల్లో రోడ్ల మరమ్మతు కూడా అటవీ శాఖ అధికారులు పూర్తిస్థాయిలో సహకరించాలని ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర స్చివాల్యంలో జ్రగిన మంత్రులు మరియు కార్య్దుల స్సులో భాగంగా అటవీ శాఖ ఈ ఆర్థిక సంవత్సరం జనవరి మాసంతానికి సాధించిన ప్రగతి మరియు మిగిలిన రెండు మాసాల్లో అమలుపరచాల్సిన కార్యాచరణ ప్రణాళికను ఆ శాఖ స్పెషల్ సిఎస్ జి అనంత రాము ప్జెంటేష్న్ ఇచ్చారు. శైవ క్షేత్రాలు ఎక్కువగా అటవీ ప్రాంత పరిధిలోనే ఉన్నాయని, అటవీ మార్గం ద్వారా ఆ దేవాలయాలకు వెళ్లే భక్తులను అటవీ శాఖ అధికారులు ఇబ్బంది కలిగిస్తున్నారని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు రాగా ఈ విషయంలో ముఖ్యమంత్రి తీవ్రంగా స్పందించారు. భక్తులు ఎవరికీ ఇబ్బంది కలిగించడానికి వీలులేదని, అందుకు తగ్గట్టుగా తక్షణమే క్షేత్రస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. కాలుష్య రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చి దిద్దేందుకు తగిన స్థాయిలో గ్రీనరీని పెంచాలని అటవీ శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోని పలు నగరాలను, పట్టణాలను కాలుష్య రహితంగా తీర్చిదిద్దే విషయంలో పురపాలక పట్టణాభివృద్ధి శాఖ తగు చర్యలు చేపట్టాలన్నారు. అందుకు అనుగుణంగా దేశంలోని పలు రాష్ట్రాలు కాలుష్య నియంత్రణకు అమలు చేస్తున్న బెస్ట్ ప్రాక్టీస్లను పరిగణలోకి తీసుకొని లక్ష్యాలను నిర్దేశించుకుని కృషి చేయాలన్నారు. అటవీ ప్రాంతాల్లో కాంటూర్ ట్రెంచెలను పెద్ద ఎత్తున నిర్మించేందుకు ఎన్ ఆర్ జి ఎస్ నిధులను వినియోగించు కోవాలన్నారు. రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో ఉన్న ఏనుగుల బెడదను నివారించేందుకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కర్ణాటక నుండి ఏనుగులను తీసుకొచ్చేందుకు ప్రత్యేకత చొరవ చూపుతున్నారన్నారు.

# ఇన్ని సవాళ్లెదుర్కోవడం ఇదే మొదటిసారి

- గత ప్రభుత్వం వ్యవస్థలను చిన్నాభిన్నం చేసింది ● కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులను దారిమళ్లించారు ● 2047 నాటికి 15 శాతం వృద్ధిరేటు సాధించాలి...ఆ లక్ష్యంగా పని చేయాలి ● తెలుగుజాతి నెంబర్-1 కావాలన్నది నాతో పాటు డిప్యూటీ సీఎం పవన్, ఎన్డీయే ఆలోచన ● ఫైళ్ల క్లియరెన్స్ స్థానాలు వ్యక్తులను ఎత్తి చూపడానికి కాదు...మరింత సమర్ధవంతంగా పని చేసేందుకు ● మాటలు చెప్పి ప్రజలను ఏమార్చే పాలకులు కనుమరుగు ● మంత్రులు, అధికారులుగా ప్రజలకు మేలు చేసే మంచి అవకాశం లక్ష్య సాధనకు చిత్తశుద్ధితో పని చేద్దాం ● మంత్రులు, కార్యదర్శులతో ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రిగా నాలుగోసారి బాధ్యతలు చేపట్టాను. గత మూడు సార్లు చూడనన్ని సవాళ్లు ఇప్పుడు చూస్తున్నా. అన్ని వ్యవస్థలు విధ్వంసం అయ్యాయి. దెబ్బతిన్న వ్యవస్థలను సరిచేసి ట్రాక్‌లో పెట్టేందుకు ఎఫెక్టివ్‌గా పని చేశాం...ఇక స్పీడ్ పెంచాల్సిన అవసరం ఉంది అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సచివాలయంలోని ఐదవ బ్లాక్‌లో మంత్రులు, కార్యదర్శులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖల పనితీరు, ఫలితాలు, లక్ష్యాలు, ప్రణాళికలపై చర్చించారు.

**ఉత్తమ పాలసీల రూపకల్పన, అమలు బాధ్యత మనదే**

2024 ఎన్నికల్లో ప్రజలు చారిత్రాత్మక తీర్పునిచ్చారు. ఎప్పుడూ ఇలాంటి మ్యాండేట్ రాలేదు. గత ఐదేళ్ల విధ్వంస పాలనకు విసుగు చెంది కొత్త ఆశలు, ఆకాంక్షలతో ప్రజలు ముందుకొచ్చి కూటమికి ఘన విజయం అందించారు. వారి ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చాల్సిన బాధ్యత మనపై ఉంది. ప్రతి 3 నెలకు ఒకసారి కలెక్టర్లతో సమావేశం పెడుతున్నాం. పాలసీలు తయారు చేస్తాం...వాటిని సక్రమంగా అమలు చేయాల్సిన పాలకులుగా మనపై బాధ్యత ఉంది. ఇతరులపై ఆధారపడితే కొత్త ఆలోచనలు రావు. నేను ప్రతి ఒక్కగంటా లెక్కిస్తున్నాను. 90 కేంద్ర ప్రాయోజిత పథకాలను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. పథకాల అమలుకు ఇచ్చిన నిధులను పక్కదారి పట్టించారు.

**15 శాతం వృద్ధి రేటుతో అగ్రభాగాన రాష్ట్రం**

స్వర్ణాంధ్ర విజన్-2047ను మీ సహకారంతో విడుదల చేశాం. వికసిత్ భారత్ 2047 ద్వారా ఏం చేయబోతోందో కేంద్రం తెలియజేసింది. 2047 నాటికి రాష్ట్రం అగ్రభాగాన ఉండేందుకు రాష్ట్రం చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరిస్తూ మనం కూడా డాక్యుమెంట్ విడుదల చేశాం. 15 శాతం వృద్ధి రేటు లక్ష్యంగా పెట్టుకున్నాం. సమర్ధవంతమైన నాయకత్వంలో ప్రభుత్వం కొనసాగితే గ్రోత్ రేట్‌లోమార్పు ఉంటుంది. స్వర్ణాంధ్ర విజన్ 2047లో 10 ప్రధాన సూత్రాలతో ముందుకెళ్తున్నాం. టెక్నాలజీని కూడా శాఖలు విరివిగా ఉపయోగించుకోవాలి. ప్రతి కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుని ఇల్లు, నీళ్లు, గ్యాస్, టాయిలెట్, ఇంటిపై సోలార్ వంటివి సదుపాయాలు కల్పించాలి. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని వీధిలైట్లు, రోడ్లు, డ్రైనేజ్, చెత్త సేకరణ చేసి హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీ లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. అయినప్పటికీ గత పాలన విధ్వంసం వల్ల రెవెన్యూ పెరగడం లేదు. రాష్ట్రంలో ఇండస్ట్రియల్ గ్రోత్ రేట్ మైనస్ 2.94లో ఉంది. ప్రతి సమస్య పరిష్కారానికి పాతపద్దతుల్లో కాకుండా ఇన్నోవేటివ్‌గా ఆలోచించాలి. ప్రతి ఒక్కరూ నిత్యం నేర్చుకోవడం అవసరం. అన్నీ తెలును అనే అహం ఉండకూడదు. కెపాసిటీ బిల్డింగ్ కోసం కర్మయోగితో ఒప్పందం చేసుకున్నాం.

**దస్త్రాల పరిష్కారంలో వేగం పెరగాలి**

దస్త్రాల పరిష్కారంలో కొందరు 6 నెలలకు పైగా సమయం తీసుకుంటున్నారు. ఇది ఏ విధంగా సమర్ధనీయం.? దస్త్రాల పరిష్కారంలో వేగం పెంచాలి. ఇటీవల విడుదల చేసిన ఫైళ్ల క్లియరెన్స్ స్థానాలు వ్యక్తులను ఎత్తి చూపడానికి కాదు...మరింత సమర్ధవంతంగా పని చేసేందుకు ఈ ర్యాంకులు విడుదల చేశాం. కేంద్రం బడ్జెట్‌ను మంత్రులు, కార్యదర్శులు అధ్యయనం చేసి, ఆయా శాఖల వారు కేంద్రం నుంచి ఎన్ని నిధులు రాబట్టుకోగలరో చూసుకోవాలి. కేంద్రం బడ్జెట్‌లో ఆయా శాఖలు ఒక్కశాతం నిధులు తెచ్చుకోగలిగినా మార్పు చూపించవచ్చు. మార్చి నెలలోపు అన్ని విభాగాలు శాఖలకు చేయాల్సిన ఖర్చులు చేయడంతో పాటు యూసీలు సమర్పించాలి. కమర్షియల్ సాగులో మరింత ప్రోత్సాహం కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయానికి ప్రాధాన్యం ఇచ్చింది. ఆ అవకాశాలను మనం అందిపుచ్చుకోవాలి. వినూత్న మార్గంలో వ్యవసాయంలో ఏపీ ముందుకెళ్తోంది. ప్రపంచంలో చోటుచేసుకుంటున్న మార్పుల కారణంగా రైతులు కూడా సాగు పద్ధతులు మార్చుకుంటున్నారు. ఆక్వా, హార్టికల్చర్, పామాయిల్, కాఫీ వంటి కమర్షియల్ సాగులో ముందుకెళ్తున్న వారికి ప్రోత్సాహకాలు అందించాలి ఏఐ, టెక్నాలజీని అన్ని శాఖలు అనుసంధానం చేసుకోవాలి. 1995లో ఐటీని అడాప్ట్ చేసుకున్నాం. ఇప్పుడు ఏఐని అడాప్ట్ చేసుకోవాలి. గృహ, ఆరోగ్యం, జల్ జీవన్ మిషన్ వంటి కొన్ని శాఖలు గత ప్రభుత్వంలో విధ్వంసం అయ్యాయి. ప్రజలకు తాగునీరు అందించేందుకు కేటాయించిన జల్ జీవన్ మిషన్ నిధులను గత ప్రభుత్వం మళ్లించింది. శాశ్వతంగా ఇంటింటికీ తాగునీరు అందిచాలన్న లక్ష్యంతో జల్ జీవన్ మిషన్ కింద కేంద్రం ఇచ్చిన నిధులను పక్కదారి పట్టించారు. జల్ జీవన్ మిషన్ పనులు పూర్తి చేసేందుకు కొన్ని రాష్ట్రాలు లక్ష కోట్ల దాకా నిధులు రాబట్టుకున్నాయి. స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంలో భాగంగా 15 శాతం గ్రోత్ రేట్, 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 42 వేల డాలర్ల తలసరి ఆదాయమే లక్ష్యంగా పెట్టుకున్నాం.

**చేతల్లో చూపించేవారికే ప్రజల్లో మనుగడ**

1995 నుంచి 2024 వరకు ఉన్న సమాచారాన్ని తీసుకుంటే...నాటి ఆలోచనా విధానం, అమలైన పాలసీలతోనే మెరుగైన ఫలితాలు వచ్చాయి. రాబోయే రోజుల్లో భావితరాలు గుర్తించుకునేలా మన పాలసీలు, అమలు విధానం ఉండాలి. ఈ యేడాది మీ శాఖల్లో ఏం చేయబోతున్నారనేది ముందుగానే నిర్ధేశించుకోవాలి. ప్రజల ఆకాంక్షలు నెరవేరేలా ప్రతి శాఖ పనిచేయాలి. గ్రామ, మండల స్థాయిలో కూడా ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నాం. నా నుంచి గ్రామస్థాయి నాయకుడి వరకు, సీఎస్ నుంచి గ్రామ సచివాలయ సిబ్బంది వరకూ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలి. తెలుగుజాతిని నెంబర్ వన్ కావాలన్నది నాతో పాటు డిప్యూటీ సీఎం పవన్, ఎన్డీయే ఆలోచన. మాటలు చెప్పి ప్రజలను ఏమార్చే పాలకులు కనుమరుగువతున్నారు. చెప్పింది చేసి చూపించే వారే ముందుకు రాగలుగుతున్నారు. చేతల్లో చూపించేవారికే ప్రజల్లో మనుగడ ఉంటుంది. మంత్రులు, అధికారులుగా మీకు ప్రజలకు మేలు చేసే మంచి అవకాశం లభించింది. అనుకున్న లక్ష్య సాధనకు చిత్తశుద్ధితో పని చేద్దాం. అని సీఎం చంద్రబాబు అన్నారు.

మొదటి సెషన్‌లో ప్రెజెంటేషన్‌లు

**1. ఈ-ఆఫీస్ అమలు**

అన్ని విభాగాలు ఫిబ్రవరి చివరి నాటికి ఈ-ఆఫీస్ వ్యవస్థను పూర్తిగా ఏర్పాటు చేసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సమ్మతిని నిర్ధారించడానికి దాని అమలుపై అంచనా వేయబడుతుంది. ఫైల్ ప్రాసెసింగ్‌ను వేగవంతం చేయడం యొక్క ప్రాముఖ్యతను, ముఖ్యంగా ఆర్థిక ఫైళ్లను, ఎక్కువ కాలం పెండింగ్‌లో ఉంచకూడదని ఆయన నొక్కి చెప్పారు. అడ్డంకులను సమీక్షించాలని, ఆలస్యానికి కారణాలను గుర్తించి, త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

**2. విభాగాల వారీగా జి.ఎస్ డీపీ లక్ష్యాలు**

తెలంగాణతో పోలిస్తే జి.ఎస్ డీ పీ లో ఛ87,000 కోట్ల కొరత ఉందని ముఖ్యమంత్రి హైలైట్ చేశారు తగ్గుతున్న కొనుగోలు శక్తిని పరిష్కరించాలని నొక్కి చెప్పారు. ఆర్థిక వృద్ధి ఈ లక్ష్యాలను సాధించడంపై ఆధారపడి ఉంటుంది కాబట్టి, జి.ఎస్ డీ పీ లక్ష్యాలను చేరుకోవడానికి ఒక వ్యూహాత్మక విధానం అవసరమని ఆయన నొక్కి చెప్పారు.

**3. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ**

ప్రజా ఫిర్యాదుల పరిష్కార అండ్ వ్యవస్థ పనితీరును పనితీరు, హీట్‌మ్యాప్ ఆధారంగా పర్మరియు తక్కువ ఫిర్యాదుల పునఃప్రారంభ శాతాల ఆధారంగా విశ్లేషించారు. ముఖ్యమంత్రి రెవెన్యూ, హోం, పంచాయతీ రాజ్ మరియు పౌర సరఫరాలను ఆందోళన కలిగించే ప్రధాన రంగాలుగా గుర్తించారు, జిల్లా స్థాయి పరిపాలనను బలోపేతం చేయాలని నొక్కి చెప్పారు. ఫిర్యాదులను బదిలీ చేయడం మాత్రమే పరిష్కారం కాదని మరియు ఫిర్యాదుల పరిష్కార నాణ్యతను క్రమపద్ధతిలో సమీక్షించాలని ఆయన పేర్కొన్నారు.

**4. సానుకూల ప్రజా అవగాహన**

పెన్షన్ పంపిణీ, అన్నా క్యాంటీన్లు, వరి సేకరణ, ఆలయ సేవలు, ప్రభుత్వ ఆసుపత్రులు, రేషన్ పంపిణీ, సేవలు మరియు ఎరువుల లభ్యత వంటి వ్యవసాయ సంబంధిత సేవలు వంటి అవగాహనను ప్రభావితం చేసే కీలకమైన ప్రభుత్వ-ప్రజా సంబంధాల పాయింట్లను ముఖ్యమంత్రి హైలైట్ చేశారు. ఈ సేవలను సమర్ధవంతంగా పర్యవేక్షించ డానికి దోషరహిత వ్యవస్థ అవసరాన్ని సమాచార శాఖ కమిషనర్ హిమాన్షు శుక్లా నొక్కి చెప్పారు. పెన్షన్ పంపిణీని నెలవారీగా సమీక్షిస్తారు, అన్నా క్యాంటీన్లు వారానికోసారి పర్యవేక్షించబడతాయి,

**5. మిషన్ కర్మయోగి కర్మయోగి) - ఉద్యోగుల శిక్షణ కార్యక్రమం**

ప్రభుత్వ ఉద్యోగులకు నిరంతర శిక్షణ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, మిషన్ కర్మయోగి చొరవను ముఖ్యమంత్రి వివరించారు. నాలెడ్జ్ సొసైటీతో కలిసి పనిచేయడానికి తో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. కర్మ పాయింట్ సిస్టమ్ పనితీరు మూల్యాంకనానికి అనుసంధానించ బడుతుంది మరియు గ్లోబల్ ఇన్స్టిట్యూట్ ఫర్ గుడ్ గవర్నెన్స్ () జ్ఞాన మార్పిడి కేంద్రంగా పనిచేస్తుంది. భవిష్యత్ రోడ్‌మ్యాప్‌లో శిక్షణా కార్యక్రమాల విస్తరణ మరియు డిజిటల్ లెర్నింగ్ చొరవలు ఉన్నాయి. భారత ప్రభుత్వం శిక్షణ కోసం బాహ్య వనరులను అందించడంతో పాటు, బాగా నిర్మాణాత్మకమైన దార్శనిక పత్రం మరియు కార్యాచరణ ప్రణాళికను రూపొందించామని ముఖ్యమంత్రి నొక్కి చెప్పారు.

# వాట్సాప్‌లోనే అన్ని ధృవపత్రాలిస్తాం

- క్యూఆర్ కోడ్ సహిత డిజిటల్ రేషన్ కార్డులివ్వబోతున్నాం ● శాఖలన్నీ డేటా లేక్‌తో అనుసంధానం కావాలి ● ఐటీ, ఆర్టీజీ శాఖ మంత్రి నారా లోకేష్ వెల్లడి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరులకు కావాల్సిన అన్ని రకాల ధృవపత్రాలు పొందేలా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, ఆర్టీజీ శాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. ప్రజలకు సీమ్లెస్ సర్వీసులు అందజేయాలన్నదే తమ ఆశయమన్నారు. మంత్రులు, కార్యదర్శుల సదస్సులో భాగంగా ఆయన వాట్సాప్ గవర్నెన్స్ గురించి మాట్లాడారు. వాట్సాప్ గవర్నెన్స్ అనేది ప్రజలకు మనం కల్పిస్తున్న ఒక మంచి వేదికని దాన్ని మరింత ప్రజోపయోకరంగా ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నామన్నారు. దీనికి సంబంధించి ఆయా శాఖలన్నీ కూడా తమ డేటాను ఆర్టీజీఎస్లోని డేటా లేక్కు అనుసంధానం చేసి సహకారం అందివ్వాలని కోరారు. వాట్సాప్ ద్వారా సర్టిఫికెట్లు జారీ చేయాలంటే ఆయా శాఖల సహకారం చాలా అవసరమన్నారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చాలా కీలక ప్రక్రియ అన్నారు. అధికారులు తమ శాఖల్లో ఈ దిశగా సాంకేతికపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వంలో అన్ని సేవలు ఆన్లైన్ చేయాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయమన్నారు. రేషన్ కార్డుల మొదలు అన్నీ కూడా ప్రజలకు చాలా సులభంగా ఆన్లైన్లోనే అందించే దిశగా దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో పౌరులకు డిజిటల్ రేషన్ కార్డులు అందజేస్తామని, తద్వారా పౌరులు క్యూ ఆర్ కోడ్ తోనే రేషన్ పొందే సదుపాయం కల్పించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ప్రజాభిప్రాయాన్ని, ప్రజల సంతృప్తి శాతాలను కూడా వాట్సాప్ ద్వారానే మదింపు వేసే అవకాశాలను పరిశీలిస్తున్నామన్నారు. అన్ని శాఖలు వాట్సాప్ గవర్నెన్స్తో ఇంటిగ్రేటెడ్ అవ్వాలన్నారు. ఒక పౌరుడు ఒక ఆలయానికి వెళ్లాలనుకుంటే వాట్సాప్లోనే ఆలయంలో దర్శనం, ఆర్జిసేవలు పొందడ, వసతి పొందడం, ట్రాన్స్పోర్టేషన్ అన్నీ కూడా వాట్సాప్లో అనుసంధానమవ్వాలన్నారు. ఇవన్నీ చేయాలంటే ఆయా శాఖలు తమ ఐటీ విభాగాలను సాంకేతికంగా మెరుగుపరచుకుని తమకు తగిన సహకారం అందివ్వాలని సూచించారు. అందరి భాగస్వామ్యం, సహకారంతోనే దీన్ని విజయవంతం చేయగలుగుతామన్నారు.


## రాష్ట్ర పర్యాటక రంగానికి మహర్దశ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర పర్యాకాభివృద్ధి కోసం కేంద్ర పర్యాటక శాఖకు సమర్పించిన వివిధ ప్రాజెక్టుల డీపీఆర్ లను త్వరితగతిన ఆమోదించాలన్న మంత్రి కందుల దుర్గేష్ అభ్యర్థనకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ సానుకూలంగా స్పందించారు. మంగళవారం వెలగపూడి సచివాలయంలోని తన పేషీలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తో మంత్రి కందుల దుర్గేష్, టూరిజం శాఖ ఎండీ ఆమ్రపాలి కాట. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. స్వదేశీ దర్శన్ క్రింద అభివృద్ధి చేయదలచిన నాగార్జున సాగర్, అహోబిలం, సూర్యలంక ప్రాజెక్టులకు సంబంధించిన డీపీఆర్ లను త్వరితగతిన ఆమోదించమన్న మంత్రి దుర్గేష్ అభ్యర్థనకు కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ సానుకూలంగా స్పందించి మరో వారం పది రోజుల్లో సంబంధిత ప్రక్రియ చేపడతామన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటకాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం తరవున వివిధ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపినందుకు కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖకు మంత్రి కందుల దుర్గేష్ కృతజ్ఞతలు తెలిపారు. పర్యాటక మౌలిక సదుపాయాలను బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని కేంద్రమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాలైన ప్రసాద్, స్వదేశీ దర్శన్ 2.0, శాస్కి స్కీమ్ ల సహకారంతో రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధి జరుగుతుందని మంత్రి కందుల దుర్గేష్ కేంద్రమంత్రికి వెల్లడించారు. ప్రధానంగా విశాఖపట్టణం జిల్లా సింహాచలం ఆలయ అభివృద్ధి పనులు 60 శాతం పూర్తయ్యాయని, కాకినాడ జిల్లా అన్నవరం దేవాలయ అభివృద్ధికి టెండర్ల ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా కొన్నాళ్లు పనులు నిలిచిపోనున్నాయని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ వివరించారు. స్వదేశ్ దర్శన్ 2.0 క్రింద బొర్రా గుహలు- లంబసింగి ప్రాజెక్టులకు టెండర్ల ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటికే బిడ్ వేశామన్నారు. శాస్కి స్కీమ్ క్రింద చేపడుతోన్న గండికోట ఫోర్ట్ కు సంబంధించిన టెండర్లు ఇప్పటికే స్వీకరించామన్నారు. పర్యాటకులకు సాహసోపేతమైన అనుభవాలను కల్పించేందుకు సర్వత్రా సిద్ధమవుతోందన్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టు అభివృద్ధి ప్రక్రియ ప్రస్తుతం టెండర్ దశలో ఉందని త్వరలోనే పట్టాలెక్కుతుందని వెల్లడించారు. అందులో భాగంగా పుష్కర్ ఘాట్, హేవలాక్ వంతెనల ఆధునికీకరణ చేపట్టనున్నామన్నారు. ప్రసాద్ స్కీం క్రింద సింహాచలం ఆలయ అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయని తెలువుతూ ఇప్పటికే మంజూరైన రూ. 54.04 కోట్ల నిధుల్లో తొలి విడతగా రూ.13.69 కోట్లు వినియోగించామని, మిగిలిన 2,3వ విడత నిధులు త్వరతగతిన మంజూరు చేస్తే మరో 5 నెలల్లో పనులు పూర్తవుతాయని కేంద్ర మంత్రికి మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.

# అర్జీల పరిష్కారంలో అలసత్వం వద్దు

- మంత్రులు, అధికారులు అందరూ దృష్టి పెట్టాలి ● అపరిష్కృత అర్జీలు లేకుండా చూసుకోండి ● మూడు జిల్లాల నుంచే అత్యధిక ఫిర్యాదులు ● అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రజల నుంచి అందిన అర్జీలు, ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు ఏ మాత్రం అలసత్వం ప్రదర్శించరాదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో జరిగిన మంత్రులు, కార్యదర్శుల సదస్సులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ ఎస్)పై ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్పై ఆయన మాట్లాడుతూ అర్జీలు ఏవీ కూడా అపరిష్కృతంగా ఉంచకుండా అన్నిటిని పరిష్కరించాలన్నారు. దీనిపైన మంత్రులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రధానంగా రెవెన్యూ విభాగం నుంచి ఎక్కువగా అర్జీలు వచ్చాయని, వాటి పరిష్కార మార్గాలు కనుగొనాలన్నారు. వచ్చిన ఫిర్యాదుల్లో ఆర్థికపరమైనవి, ఆర్థికేతరమైనవి ఎన్ని ఉన్నాయి, వ్యక్తిగత సమస్యలు ఏమున్నాయి అనేది తెలుసుకుని వాటిని పరిష్కరించాలన్నారు. కొంతమంది అధికారులు తమ వద్దకొచ్చిన అర్జీని కింది స్థాయి అధికారికో, పై స్థాయి అధికారికో బదిలీ చేసి చేతులు దులిపేసుకుంటున్నారని ఇలాంటి ధోరణిని ఎంత మాత్రం ఉపేక్షించబోమని తెలిపారు. ప్రజలు అర్జీలు ఇచ్చిన తర్వాత వాటిని క్షుణ్ణంగా పరిశీలించి ఆ సమస్యను పరిష్కరించదగ్గదైతే దాన్ని పరిష్కరించాలి లేదా అది పరిష్కారం కాదనే విషయాన్ని ఆ అర్జీ ఇచ్చిన వారిని పిలిచి వివరంగా చెప్పి అవగాహన కల్పించాలన్నారు. ఫిర్యాదులు పరిష్కారం చేయడంలో అవసరమైతే ఆయా శాఖల్లో సంస్కరణలు తీసుకురావాలన్నారు.

**శ్రీకాకుళం, పార్వతీపురం, చిత్తూరు జిల్లాల నుంచే ఎక్కువ**

శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, చిత్తూరు జిల్లాల నుంచే అత్యధికంగా అర్జీలు ఉన్నాయి. పల్నాడు, కృష్ణా జిల్లాల నుంచి అతి తక్కువ ఫిర్యాదులు వచ్చాయి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ పీజీఆర్ ఎస్ గ్రీవెన్స్పైన ప్రజెంటేషన్ ఇచ్చారు. పీజీఆర్ ఎస్ ద్వారా అందిన ఫిర్యాదుల్లో టాప్ ఫైవ్లో ఉన్నవన్నీ కూడా రెవెన్యూ సంబంధిత అర్జీలే ఎక్కువ ఉన్నాయని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు మొత్తం 7,42,301 అర్జీలు వస్తే అందులో 60.7 శాతం పరిష్కారమయ్యాయని, 38.6 శాతం పరిష్కార క్రమంలో ఉన్నాయని, 0.87 శాతం ఫిర్యాదులు సమీక్షించాల్సి ఉందని చెప్పారు. రెవెన్యూలో మ్యుటేషన్లపైనే ఎక్కువగా 94,324 ఫిర్యాదులు వచ్చాయి. తర్వాత సర్వేసెటిల్మెంట్ అండ్ ల్యాండ్ రికార్డులకు సంబంధించి 88,758, రెవెన్యూ రికార్డుల కరెక్షన్ల కోసం 71,059, పట్టాదారు పాసుపుస్తకాల కోసం 29,948 అర్జీలు వచ్చాయని చెప్పారు.

# డీజీ సునీల్ కుమార్‌కు సంబంధించిన ఆధారాలను సేకరించిన సీఐడీ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సీఐడీ మాజీ డీజీ పీవీ సునీల్ కుమార్‌పై విచారణలో భాగంగా కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆయనపై ఫిర్యాదు చేసిన న్యాయవాది లక్ష్మీనారాయణను సీఐడి అధికారులు కార్యాలయానికి పిలిపించారు. ఆ క్రమంలో ఆయన వద్దనున్న సాక్ష్యాలను వారు తీసుకున్నారు. అలాగే ధరణికోట వెంకటేష్, దారపనేని నరేంద్రతోపాటు సీనియర్ జర్నలిస్ట్ కొల్లు అంకబాబును సైతం సీఐడీ కార్యాలయానికి రావాలని సూచించారు. సీఐడీ మాజీ డీజీ పీవీ సునీల్ కుమార్‌పై విచారణలో భాగంగా న్యాయ వాది గూడపాటి లక్ష్మీనారాయణ స్టేట్‌మెంట్‌ను సీఐడీ అధికారులు రికార్డు చేశారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నుంచి వచ్చిన ఆదేశాలతో సీఐడీ అధికారులు ఈ విచారణ ప్రారంభించారు. మంగళవారం సీఐడీ అధికారులు.. న్యాయవాది లక్ష్మీనారాయణను పిలిపించి.. ఈ ఆరోపణలపై విచారించారు. గతంలో సీఐడీ డీజీగా ఉన్న సమయంలో పీవీ సునీల్ కుమార్.. అరాచకాలకు పాల్పడ్డారని, అలాగే అనేక మందిని నిర్బంధించారని.. అంతేకాకుండా ఆయన సమక్షంలో వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారంటూ గతంలో కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు న్యాయవాది లక్ష్మీనారాయణ ఫిర్యాదు చేశారు. దీనిపై ఆ సమయంలో హోం శాఖ స్పందించి.. ఈ వ్యవహారంపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. కానీ పోలీస్ శాఖ దీనిపై సరైన రీతిలో స్పందించలేదు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం తన ఫిర్యాదు వ్యవహారం ఎంత వరకు వచ్చిందంటూ కేంద్ర హోం శాఖకు మళ్లీ న్యాయ వాది లక్ష్మి నారాయణ లేఖ రాశారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు డీజీపీ ఈ వ్యవహారంపై విచారణ ప్రారంభించారు. అందులోభాగంగా ఈ ఆరోపణలు చేసిన న్యాయ వాది లక్ష్మీనారాయణను సీఐడీ అధికా రులు విచారణకు పిలిపించారు. ఆ క్రమంలో ఆయన వద్దనున్న ఆధారాలను తీసుకున్నారు. అలాగే టీడీపీ మీడియా సెల్ ఇన్ ఛార్జ్ దారపనేని నరేంద్ర, సీనియర్ జర్నలిస్ట్ కొల్లు అంకబాబు తోపాటు, టీడీపీకి చెందిన నేత ధరణికోట వెంకటేష్‌లను అరెస్ట్ చేసిన తీరుకు సంబంధించి తన వద్దనున్న సాక్ష్యాధారాలను సీఐడీ అధికారులకు ఈ సందర్భంగా ఆయన అందజేశారు.

## మేనిఫెస్టోలో చెప్పిన విధంగానే ఇసుక సరఫరా




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మేనిఫెస్టోలో చెప్పిన విధంగానే ఇసుక సరఫరా జరుగుతుందని భూగర్భ గనుల శాఖపై శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా తెలిపారు. కార్యదర్శుల సమావేశం లో మీనా మాట్లాడుతూ రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానాన్ని మేనిఫెస్టోలో చెప్పిన విధంగా జూన్ నెల నుంచి రాష్ట్రంలో అమలు చెస్తుండగా పూర్తి స్థాయిలో సెప్టెంబర్ నెల నుంచి అమలు చేస్తున్న తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రజలకు ఉచిత ఇసుకను అందుబాటులో ఉంచుతున్నట్టు చెప్పారు. కొత్త రీచ్ లను కూడా అందుబాటులోకి తెస్తున్నామని రీచ్ లలో కొత్తగా 15 శాతం రిజర్వేషన్లను వడ్డెర కులస్తులకు కేటాయించామని అన్నారు. రీచ్ ల వద్ద సీసీ కెమెరాలు ద్వారా పర్యవేక్షణతో పాటు గోదావరి, ఎన్టిఆర్ జిల్లాల్లో జిల్లా కలెక్టర్లు రాత్రపూటి తనిఖీలు కూడా చేస్తున్నారన్నారు. వాట్సప్ ద్వారా సమీక్ష తోపాటు కృత్రిమ మేధను కూడా ఉపయోగించు కుంటునచనామని అన్నారు. ఇసుక రీచ్‌ల వద్ద వాస్తవ పరిస్థితిని తెలుసుకునేందుకు డ్రోన్ల ద్వారా సర్వేలు చేస్తున్నట్టు వివరించారు.

## ఏరోస్పేస్, డిఫెన్స్‌తో ఏపీ ఎంఓయు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : 2025- ఏరోఇండియా 2025లో నాలుగు ప్రముఖ ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ కంపెనీ లతో ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్మెంట్ బోర్డ్ అవగాహన ఒప్పందాలు (లు) కుదుర్చుకుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఇది రాష్ట్ర పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడంలో ఒక ముఖ్యమైన ముందడుగు వేసినట్లే అని చెప్పారు. ఈ ఒప్పందాలు సమిష్టిగా రూ.2,458.84 కోట్ల పెట్టుబడిని సూచిస్తాయన్నారు. అంతేకాకుండా 8వేలకు పైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సృష్టించే అవకాశం ఉందన్నారు. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యాల్లోకి ప్రవేశించే కంపెనీలలో సముద్ర రక్షణ మరియు మానవరహిత ఉపరితల వాహన సాంకేతికతలలో అగ్రగామి అయిన సాగర్ డిఫెన్స్ ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్, రక్షణ తయారీలో కీలకమైన , స్పేస్ టెక్నాలజీ కాంపోనెంట్స్లో ప్రత్యేకత కలిగిన మీడియా మ్యాట్రిక్స్ వరల్డ్వైడ్ లిమిటెడ్ కంపెనీ ఉందన్నారు. సోమవారం రాత్ర బెంగుళూరులో పరిశ్రమలు వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి భరత్ సమక్షంలో అవగాహన ఒప్పందాలు అధికారికంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ్రా. యువరాజ్, , ప్రభుత్వ కార్యదర్శి, పరిశ్రమలు వాణిజ్యం మరియు ఆహార ప్రాసెసింగ్ శాఖ, , ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇన్వెస్ట్మెంట్, మరియు భాగస్వామ్య సంస్థల నుండి సీనియర్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ పెట్టుబడి భారతదేశంలో ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ తయారీకి ప్రధాన గమ్యస్థానంగా మారడానికి ఆంధ్రప్రదేశ్ నిబద్ధతను బలపరుస్తుంది. పెట్టుబడిదారుల-స్నేహపూర్వక విధానాలు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు మరియు వ్యూహాత్మక స్థానంతో, రాష్ట్రం ప్రపంచ మరియు దేశీయ పరిశ్రమ నాయకులను ఆకర్షిస్తూనే ఉంది. ఈ సహకారాలు సాంకేతిక పురోగతులను మరింత ముందుకు తీసుకువెళతాయి, ఆవిష్కరణలను ప్రోత్సహిస్తాయి మరియు బలమైన పారిశ్రామిక స్థావరాన్ని ఏర్పరుస్తాయి, భారతదేశం యొక్క ఏరోస్పేస్ మరియు రక్షణ వృద్ధి కథనంలో ఆంధ్రప్రదేశ్ను కీలకంగా ఉంచుతుంది.

## పోర్టు వెనక్కిచ్చేసినా కేసులు కేసులే!



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కాకినాడ పోర్టును కబ్జా చేసి మళ్లీ తిరిగి ఇచ్చేశారన్న ప్రచారం జరుగుతోంది. అయితే కేసులు మాత్రం అంత తేలికగా వదిలి పెట్టే అవకాశాలు లేవు. కేసును కొనసాగించేందుకే సీఐడీ నిర్ణయించుకుంది. వైవీ సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్ రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ పై సీఐడీ చాలా కఠినంగా వ్యవహరిస్తోంది. వాటాలను అరబిందో రియాలిటీ అండ్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్‌కు బదిలీ చేయించేందుకు బెదిరింపులకు పాల్పడింది విక్రాంత్ రెడ్డేనని సీఐడీ హైకోర్టుకు తెలిపింది. 2020లో కాకినాడ సీ పోర్టుతో పాటు కాకినాడ సెజ్‌కు సంబంధించిన వాటాలపై హక్కులను వదులుకోవాలని పోర్ట్ ప్రమోటర్ కేవ్ రావును తన ఇంటికి పిలిచి మరీ విక్రాంత్ బెదిరించారని సీఐడీ హైకోర్టుకు తెలిపింది. కాకినాడ సీ పోర్టుకు రూ.3,666 కోట్లు, కాకినాడ సెజ్‌కు కూడా నష్టం చేకూర్చేలా చేశారని సీఐడీ స్పష్టంచేసింది. అంతే కాదు ఎడిటింగ్ సంస్థతో కుమ్మక్కు అయి తప్పుడు నివేదికలు రెడీ చేయించడం.. వాటితో నోటీసులు ఇప్పించడం లాంటివన్నీ ఆయన కనుసన్నల్లోనే జరిగాయన్నారు. ఈ వ్యవహారంలో పోర్టును తిరిగి కేవీరావు ఔరో రియాలిటీ ఇచ్చేసినట్లుగా ప్రచారం జరుగుతోంది. అయితే కేసును మాత్రం సీఐడీ వదిలి పెట్టే అవకాశం లేదు. ఇందులో ఇన్వాల్వ్ అయిన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది.

## వైసీపీపై విమర్శలు చేయడానికే టీడీపీ పరిమితం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధన కోసం రూ. 11, 440 కోట్లు నిధులు ఇవ్వడం బాగానే ఉన్నా.. ఉద్యోగులకు పూర్తిస్థాయిలో జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము రాష్ట్ర సమస్యల్ని కేంద్రం దృష్టికి తెచ్చి పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తుంటే.. టీడీపీ సభ్యులు మాత్రం వైఎస్ఆర్సీపీ మీద ఆరోపణలు చేయడానికే పరిమితం అయ్యారని మండిపడ్డారు. టీడీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. విశాఖ రైల్వే జోన్ ఇచ్చినప్పటికీ వాల్తేరు డివిజన్ పూర్తిగా ఇందులో ఉండేలా చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ క్రమంలోనే పోలవరం ప్రాజెక్టుపై కీలక వ్యాఖ్యలు చేశారు. పోలవరం ప్రాజెక్ట్ 45.7 మీటర్ల ఎత్తుతో నిర్మాణం చేయాలని తమ ప్రభుత్వ హయాంలో కేంద్రానికి ప్రతిపాదనలు పంపించామని, అయితే, టీడీపీ అధికారంలోకి వచ్చాక 41.5 మీటర్లకు తగ్గించడమే కాకుండా, సవరించిన అంచనా వ్యయం కూడా తగ్గిందన్నారు. ఎత్తు తగ్గడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు నీరు అందించడం సాధ్యం కాదన్నారు.

## సుప్రీంకోర్టు వ్యాఖ్యలు వైసీపీకి చెంపపెట్టు

నేరమయ రాజకీయాలపై సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. క్రిమినల్ కేసులు ఉంటే ఉద్యోగాలకే అర్హత ఉండదని... అలాంటప్పుడు క్రిమినల్ కేసులు ఉన్న వ్యక్తులు పార్టీలను ఎలా నడుపుతారని, ప్రజా ప్రతినిధులుగా ఎలా ఉంటారని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. ఈ నేపథ్యంలో చిలకలూరిపేట టీడీపీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ... సుప్రీంకోర్టు వ్యాఖ్యలు వైసీపీకి చెంపపెట్టు అని అన్నారు. హత్యా రాజకీయాల పునాదులపై వైసీపీని జగన్ నిర్మించారని విమర్శించారు. క్రిమినల్ కేసులు ఉన్నవారు పాలకులైతే రాష్ట్రం ఎలా ఉంటుందో గత ఐదేళ్లలో చూశామని ప్రత్తిపాటి అన్నారు. హత్యలు చేసి దర్జాగా పాలన సాగించారని... వారి తప్పులను కప్పిపుచ్చుకునేందుకు ఇతరులపై బురద చల్లారని మండిపడ్డారు. అబద్ధాలతో ప్రజలను మోసం చేశారని... రాష్ట్రాన్ని అడ్డంగా దోచేసి, అప్పులకుప్పగా మార్చారని దుయ్యబట్టారు. సమాజంలో ఉండటానికే అర్హత లేని వ్యక్తులను అందలం ఎక్కిస్తే ఏమవుతుందో రాష్ట్ర ప్రజలు ఇప్పటికైనా గ్రహించాలని సూచించారు.



# మంత్రి సీతక్కతో క్రిస్ప్ సెక్రటరీ భేటీ

తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః సెక్రటేరియట్లో మంత్రి సీతక్కతో క్రిస్ప్ థింక్ ట్యాంక్ సంస్థ మెంబర్ సెక్రటరీ, భారత ప్రభుత్వ మాజీ కార్యదర్శి, రిటైర్డ్ ఐఏఎస్ ఆర్.సుబ్రమణ్యం భేటీ అయ్యారు.
పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, విద్య, వైద్య వ్యవస్థలు, మహిళా సాధికారతల బలోపేతంపై చర్చ జరిగింది. పేదరిక నిర్మూలన, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి రంగాల్లో తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు క్రిస్ప్ సంసిద్ధత వ్యక్తం చేసింది. క్రిస్ప్ తెలంగాణ ప్రభుత్వంతో ఎంఓయూ కుదుర్చుకుంది. మంత్రి సీతక్క సమక్షంలో క్రిస్ప్ మెంబర్ సెక్రటరీ సుబ్రహ్మణ్యం, సీఆర్డీ డైరెక్టర్ సృజనలు ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. గ్రామ సభల నిర్వహణ, గ్రామ పంచాయతీలను స్వయం సమృద్ధిగా మార్చే ప్రణాళికలు, స్థానిక ప్రభుత్వాల్లో సంస్కరణలు తెచ్చే దిశలో యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని మంత్రి సీతక్క కోరారు.

# వర్గీకరణపై తొలి తీర్మానం తెలంగాణదే

● దీనికి చొరవ తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డిని అభినందిస్తున్నాం
● నివేదికలోని లోపాలను సీఎం దృష్టికి తీసుకెళ్లనున్న మందకృష్ణ
● ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం నుండి రేవంత్ రెడ్డి మద్దతు ఇస్తూనే ఉన్నారు
● సీఎంకి మందకృష్ణ బహిరంగ లేఖ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఎస్సీ వర్గీకరణ పై రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదింప చేయడం అభినందనీయమని సీఎం రేవంత్ రెడ్డి అభినందిస్తున్నామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు.
మంగళవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిరి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేశారు. సీఎం భేటీ అనంతరం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మీడియాతో మాట్లాడుతూ దేశంలో మరి రాష్ట్రంలో ఎస్సీ ఉపకులాల వర్గీకరణ చేపట్టకముందే రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మొదటిసారి అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదింప చేయడం సీఎం రేవంత్ రెడ్డి గొప్పతనం అన్నారు.
ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమిట్ మెంట్ ను అభినందించినట్లు మందకృష్ణ మాదిగ తెలిపారు.
ఒక కమిట్ మెంట్ తో వర్గీకరణ ప్రక్రియను చేపట్టిన ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కి ఒక సోదరుడిగా అండగా మందకృష్ణ మాదిగ అన్నారు. ఉపకులాల వర్గీకరణలో పలు సమస్యలను సీఎంకు వివరించినట్లు తెలిపారు.
రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా, మాదిగ, మాదిగ ఉపకులాలకు మేలు చేయాలనే మంచి లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఉందని స్పష్టం చేసిన సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు.
అసెంబ్లీలో చర్చించి, కేబినెట్ సబ్ కమిటీ వేసి, న్యాయ కమిషన్ వేసి, నివేదికలను వేగంగా తీసుకుని, కేబినెట్‌లో చర్చించి, అసెంబ్లీలోనే నిర్ణయం తీసుకున్నామని సీఎంకు వివరించడం తెలిపారు.
దీనివల్ల ఎలాంటి న్యాయ పరమైన చిక్కులు లేకుండా చేశామని వివరించిన సీఎం రేవంత్ రెడ్డి వర్గీకరణకు తీర్మానం చేయాలని ప్రతిపక్ష ఎమ్మెల్యేగా అసెంబ్లీలో కొట్లాడిన విషయాన్ని ప్రతినిధులు గుర్తు చేశారు. సమస్యలు, అభ్యంతరాలను కేబినెట్ సబ్ కమిటీతో పాటు కమిషన్ దృష్టికి తీసుకెళ్లాలని సీఎం సూచించినది తెలిపారు.



# హౌసింగ్ భూముల రక్షణకు ద్విముఖ వ్యూహం

● రెండు సంస్థల నుంచి 18 ఎకరాలు స్వాధీనం
● రూ. 25 కోట్లతో ప్రహరీగోడల నిర్మాణం ● మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: ప్రభుత్వ భూములను అక్రమంగా కబ్జా చేసే కబ్జాదారుల ఆటలికసాగవు, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న హౌసింగ్ బోర్డు, డెక్కన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (దిల్) భూముల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ద్విముఖ వ్యూహాన్ని అవలంబిస్తుంది. ఒకవైపు ఉన్న భూములను పరిరక్షిస్తూనే మరోవైపు గతంలో ఆక్రమణలకు గురైన భూములను తిరిగి దక్కించుకునేందుకు నడుం బిగించింది.
అలాగే ఈ దిశగా ఇప్పటికే చేపట్టిన చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. అల్పాదాయ, మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి వర్గాలకు ఇళ్లు నిర్మించేందుకు ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం హౌసింగ్ బోర్డును ఏర్పాటు చేసింది. హౌసింగ్ బోర్డు , దిల్ పరిధిలో వేల ఎకరాల భూములు ఉన్నాయి.
ప్రధానంగా హైదరాబాద్ , రంగారెడ్డి, మేడ్చల్ పరిధిలోనే ఐదు వందల ఎకరాల వరకూ ఉన్నాయి. గతంలో జాయింట్ వెంచర్ కింద వివిధ సంస్థలకు కేటాయించిన భూములను ఆయా సంస్థలు నిబంధనల మేరకు వినియోగించని భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటుంది. గతంలో సరైన పర్యవేక్షణ, పరిరక్షణ లేక పలుచోట్ల హౌసింగ్ బోర్డు భూములు ఆక్రమణలకు గురయ్యాయి.
భూముల ధరలు భారీగా పెరుగుతుండడం, కబ్జాకు గురికావడం, కోర్టులలో కేసులు ఇలా అనేక సమస్యలు, వివాదాల నేపథ్యంలో వాటిని రక్షించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. భూములను ఆక్రమణల నుంచి కాపాడుకోవడానికి దాదాపు 25 కోట్ల రూపాయిలతో ప్రహరీగోడలను నిర్మిస్తుంది.
రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ హౌసింగ్ బోర్డు 20 జాయింట్ వెంచర్ ప్రాజెక్ట్ లను చేపట్టింది. ఇందులో 14 ప్రాజెక్ట్ లు పూర్తికాగా మిగిలిన ప్రాజెక్ట్ లు కోర్టు కేసుల్లో ఉన్నాయి. అధికారంలోకి వచ్చిన వెంటనే హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భూముల పరిరక్షణతోపాటు కోర్టు కేసులలో ఉన్నప్రాజెక్టుల్లో ప్రభుత్వవాదనలు బలంగా వినిపించేలా పకడ్బందీ చర్యలు తీసుకున్నారు.
ఈ చర్యలతో వేల కోట్ల రూపాయిల విలువ చేసే 18 ఎకరాల భూములను రెండు సంస్థల నుంచి స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఆర్బిట్రేషన్ అవార్డును అనుసరించి ఇందు ఈస్ట్రన్ ప్రావిన్స్ ప్రాజెక్ట్ లిమిటెడ్,
బండ్లగూడకు సంబంధించిన ఒప్పందం మేరకు అభివృద్ధి చెయ్యని మరియు ఎల్ ఐ జి గృహాలు నిర్మించనందున ఇందుకు సంబంధించిన 10.41 ఎకరాల స్థలాన్ని స్వాధీనపరచుకోవడమే కాకుండా భవిష్యత్తులో కబ్జాకు గురికాకుండా ప్రహరీగోడ నిర్మాణము చేపట్టింది. అలాగే మధుకాన్ ప్రాజెక్ట్ నుంచి 7.32 ఎకరాలను స్వాధీనం చేసుకుంది. యూనివర్సల్ డెవలపర్స్ గచ్చిబౌలి , కూకట్పల్లిలో ఇచ్చిన పవర్ ఆఫ్ అటార్నీని సస్పెండ్ చేయడం జరిగింది.

# భక్తులకు ఇబ్బంది లేకుండా చూడాలి

● మహాశివరాత్రికి శివాలయాల్లో ఏర్పాట్లు చేయాలి ● భక్తుల తాకిడి ఎక్కువగా ఉండే వేములవాడ, కాళేశ్వరం, భద్రకాళి దేవస్థానాల్లో చర్యలు చేపట్టాలి ● దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, ఈఓలతో సచివాలయంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సమీక్ష



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివాలయాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా శివాలయాల్లో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అవసరమైన ఏర్పాట్లపై దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, ఈఓలతో సచివాలయంలో మంత్రి కొండా సురేఖ సమీక్షా సమావేశ నిర్వహించారు. భక్తుల తాకిడి ఎక్కువగా ఉండే వేములవాడ, కాళేశ్వరం, భద్రకాళి తదితర దేవస్థానాల్లో అవసరమైన ఏర్పాట్లపై మంత్రికి అధికారులు వివరించారు. గత ఏడాది శివరాత్రి నిర్వహణ అనుభవాల ఆధారంగా ఈ ఏడాది చర్యలు చేపట్టాలని మంత్రి సూచన. ప్రధానగా క్యూ మేనేజ్ మెంట్, మంచి నీటి వసతి, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, వాహనాల పార్కింగ్, ఆరుబయట ప్రదేశాల్లో విద్యుద్దీపాల ఏర్పాటు, చలువ పందిళ్ల(తడకలతో) ఏర్పాటు, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాట్లు తదితర అంశాలపై అధికారుల నుండి మంత్రి సురేఖ వివరాలు సేకరించారు. మహాశివరాత్రి నేపథ్యంలో శివాలయ క్షేత్రాలకి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారని జిల్లా యంత్రాంగం సహాయ సహకారాలతో భక్తులకు ఎటువంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా పోలీస్ శాఖ సమన్వయంతో ట్రాఫిక్ నియంత్రణకు తగు చర్యలు చేపట్టాలని చెప్పారు. ఆయా దేవాలయాలున్న పట్టణాల్లోని ప్రధాన కూడళ్లలో స్థానిక, ఆంగ్ల భాషల్లో సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షా సమావేశంలో దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యార్, కమిషనర్ శ్రీధర్, అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి, వరంగల్ డిసి సంధ్యారాణి, ఆర్జేసీ రామకృష్ణ, హైదరాబాద్ డీసీ కృష్ణ ప్రసాద్, జిల్లా అసిస్టెంట్ కమిషర్లు, అన్ని ప్రముఖ శివాలయాల ఈవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రాముని పేరుపై దాడులు సహించం

**మంత్రి శ్రీధర్ బాబు వార్నింగ్**



తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: రామరాజ్యం పేరా అరాచకాలు సాగిస్తే సహించేది లేదని మంత్రి శ్రీధర్ బాబు వార్నింగ్ ఇచ్చారు. చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్పై దాడి అమానవీయ చర్య, తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మంగళవారం చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్ను జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి హనుమంతరావు పరామర్శించారు. సౌందర్య రాజన్ను కలిసి ఆరోగ్య పరిస్థితిపై శ్రీధర్ బాబు, మహేందర్ రెడ్డి ఆరా తీశారు. దాడి ఘటనను అడిగి నేతలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. చిలుకూరు బాలాజీ దేవాలయం వద్ద భద్రత పెంచాలని పోలీసులను ఆదేశించారు. రాముని పేరుపై దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.రంగరాజన్పై దాడి చేసిన నిందితుల్లో ఇప్పటికే కొందరిని పోలీసులు అరెస్టు చేశారని మంత్రి శ్రీధర్ బాబు గుర్తుచేశారు

# సర్వేలో పాల్గొన కుంటే మాట్లాడే అర్హత, హక్కు లేదు!

● ఆ రెండు పార్టీలకు కులగణనపై మాట్లాడే నైతిక అర్హత లేదు ● బీసీలకు న్యాయం చేసేలా ప్రభుత్వం కృషి చేస్తోంది
● కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావుకు ఫామ్‌లు పంపుతున్నాం ● మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః దేశంలోనే మార్గదర్శకంగా కులగణన సర్వే తెలంగాణ ప్రభుత్వం చేపట్టిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాంగ్ డైరెక్షన్లో పోయేలా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ప్రవర్తిస్తున్నాయని.. ఆ రెండు పార్టీలకు కులగణనపై మాట్లాడే నైతిక అర్హత లేదని విమర్శించారు. మొన్నటి సర్వేలో పాల్గొనని కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావుకు ఫామ్లు పంపుతున్నామని ఎద్దేవా చేశారు. బీజేపీకి చేతనైతే దేశవ్యాప్త సర్వేకు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి అనుమతి తీసుకోండన్నారు. బీసీలకు న్యాయం చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి పొన్నం చెప్పుకొచ్చారు. కరీంనగర్ జిల్లాలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలోనే మార్గదర్శకంగా కులగణన తెలంగాణ ప్రభుత్వం చేపట్టింది. ఎవరి లెక్క ఎంతో తేలాలని రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో చెప్పారు. రాంగ్ డైరెక్షన్లో పోయేలా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ప్రవర్తిస్తున్నాయి. ఆ రెండు పార్టీలకు కులగణనపై మాట్లాడే నైతిక అర్హత లేదు. కులగణనను వ్యతిరేకిస్తూ బీజేపీ అఫిడవిట్ ధాఖలు చేసింది. మొన్నటి సర్వేలో పాల్గొనని కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావుకు ఫామ్లు పంపుతున్నాం. ప్రణాళిక సంఘం ఆధ్వర్యంలో కులగణన సర్వే చేశాం. ఇప్పుడైనా మీ వివరాలు ఇవ్వండి.. అప్పుడే మీకు మాట్లాడే అవకాశం ఉంటుంది. సర్వేలో పాల్గొనని వారికి మాట్లాడే అర్హత, హక్కు లేదు అని అన్నారు. బీజేపీకి చేతనైతే దేశవ్యాప్త సర్వేకు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి అనుమతి తీసుకోండి. నిర్ణయం నుంచి నివేదిక దాకా, నివేదిక నుంచి నిధుల దాకా ఎలా అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది. బీసీలకు న్యాయం చేసేలా కృషి చేస్తున్నాం. మేధావులు, అన్ని కులాల ప్రతి నిధులతో సమావేశం నిర్వహిస్తాం.బీసీలలో ముస్లీం మైనా రిటీ అనేది ఇప్పుడు కొత్తది కాదు. అర్బన్ నక్సల్స్ పేరుతో ఒక సెక్షన్ క్రిందకు నెట్టవద్దు. ఎర్ర చొక్కా వెసుకున్న వారంతా నక్స ల్స్ అనడం సరైన పద్ధతి కాదు. నేను నిన్న నామినేషన్ సందర్భంగా ఎర్ర చొక్కా వేసుకున్నా. అంతమాత్రాన నేను నక్సలైట్ అవుతానా? అని మంత్రి పొన్నం ప్రశ్నించారు.

# బీసీలపై మీ వైఖరి ఏంటి?


● స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచాలి
● లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం
● ఢిల్లీ ఆంధ్ర భవన్‌లో మీడియాతో ఎంపీ ఆర్. కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్ల పై ప్రభుత్వ వైఖరి ఏమిటని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య ప్రశ్నించారు. కామారెడ్డి డిక్లరేషన్ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం ఢిల్లీ ఆంధ్ర భవన్ లో మీడియాతో ఎంపీ ఆర్. కృష్ణయ్య మాట్లాడారు. రాష్ట్రంలో డెడికేటెడ్ బీసీ కమిషన్ బిసి రిజర్వేషన్లపై రిపోర్ట్ ఇచ్చింది. ఇందులో బీసీ జనాభా వివరాలు ఉన్నవి అయితే ప్రభుత్వం డెడికేటెడ్ కమిషన్ రిపోర్ట్ జనాభా లెక్కల ఆధారంగా స్థానిక సంస్థలలో పంచాయతీరాజ్ సర్పంచి ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లను 42% శాతం పెంచాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పును దృష్టిలో ఉంచుకొని రిజర్వేషన్లు పెంచకుండా ప్రభుత్వం తప్పించుకోవడానికి కుట్రలు చేస్తుందని విమర్శించారు సుప్రీంకోర్టు తీర్పు 20 సంవత్సరాలకు పూర్వం వచ్చింది. అగ్రకులాలలో పేదలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు సీలింగ్ సుప్రీంకోర్టు ఎత్తివేసింది ఇప్పుడు ఏ సీలింగ్ లేదు. ఇచ్చిన మాట ప్రకారం అసెంబ్లీలో రిజర్వేషన్లు పెంచుటకు చట్టం చేయాలి తర్వాత వచ్చే పరిణామాలను ఎలా ఎదుర్కోవాలో చూద్దామని కృష్ణయ్య సవాల్ చేశారు.

# బీసీ సోదరులను మోసం చేసిన కాంగ్రెస్ సర్కార్

● ఖమ్మం జిల్లాలోని ప్రత్యేక రాజకీయ సమీకరణాల వల్ల బీఆర్ఎస్‌కు కొంత నష్టం జరిగింది
● డిప్యూటీ సీఎంతో కలిపి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారు పైసా ఉపయోగం లేదు ● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: ఖమ్మం జిల్లాలోని ప్రత్యేక రాజకీయ సమీకరణాల వల్ల బీఆర్ఎస్కు కొంత నష్టం జరిగిందన్నా కేటీఆర్. ఇవాళ ఆయన మాట్లాడుతూ.. డిప్యూటీ సీఎంతో కలిపి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారని, కానీ వరదల సమయంలో వాళ్లతో పైసా ఉపయోగం లేదని ఆయన విమర్శించారు. ఒక కుటుంబం వరద నీళ్లలో చిక్కుకుంటే కనీసం హెలికాప్టర్ తెప్పించి కాపాడాలన్న సోయి మంత్రులకు లేదని ఆయన మండిపడ్డారు. ఎమ్మెల్యేల బర్త్డేలకు ఇంకా వేరే పనికిమాలిన పనులకు మంత్రులు హైదరాబాద్ నుంచి కూతవేటు దూరానికి కూడా హెలికాప్టర్లలో పోతున్నారని ఆయన హెద్దేవ చేశారు. బీఆర్ఎస్ హయాంలో వరదలు వచ్చినప్పుడు భూపాలపల్లి జిల్లాలోని మారుమూల గ్రామాలకు కూడా నాలుగు హెలికాప్టర్లను పంపి ప్రజలను కాపాడామని, మాకు ప్రాణం విలువ తెలుసు అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. వరద తగ్గుముఖం పట్టినంకనే ఖమ్మంలో మంత్రులు పర్యటించారు. ముఖ్యమంత్రి రేవంత్ కూడా ఓపెన్ టాప్ జీపులో చేతులు ఊవుతూ కాలు కింద పెట్టకుండా అటు ఇటు తిరిగి వెళ్లిపోయాడు. ప్రజలు తిడుతున్న తిట్లను వింటే పౌరుషమున్న ఎవడైనా బకెట్ నీళ్లలో దూకి చచ్చేవాడని, కానీ రేవంత్ రెడ్డికి రోశం లేదు కాబట్టి అన్ని దులుపుకొని తిరుగుతున్నాడని ఆయన సెటైర్ వేశారు. అంతేకాకుండా..మా స్కూటీ ఏమైందని కాలేజీ పిల్లలు కూడా పోస్ట్ కార్డు ఉద్యమం మొదలుపెట్టారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా లేకపోయేసరికి ఎంతో నష్టపోయామన్న భావనలో తెలంగాణలోని ప్రతి ఒక్కరూ ఉన్నారు. ముఖ్యమంత్రి నియోజకవర్గం లోని పనులతో పాటు తెలంగాణలోని ప్రతి పని కాంట్రాక్టు కూడా ఇవ్వాళ ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రికే దక్కుతుంది. కాంట్రాక్టు మంత్రి, ఆయన కమిషన్ల కోసమే ముఖ్యమంత్రి పని చేస్తున్నారని నిన్న కొడంగల్ లో చెప్పా. డిప్యూటీ సీఎం 30% కమిషన్లు తీసుకొని పనులు చేస్తున్నారని సొంత పార్టీ ఎమ్మెల్యేనే చెవ్తున్నారు. బీసీ సోదరులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. 42% రిజర్వేషన్ అమలు చేస్తామని, సబ్ ప్లాన్ అమలు చేస్తామని లక్ష కోట్ల బడ్జెట్ ఇస్తామని ఐదు వందల శాతం బీసీ జనాభాను తగ్గించింది. కేసీఆర్ చేపించిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీ జనాభా 51.5% ఉంటే రేవంత్ చేసిన కులగరణ సర్వేలో ఐదున్నర శాతం తగ్గించి 46% కి బీసీ జనాభాను చూపిస్తుంది. మహబూబ్నగర్ జిల్లాలో కళ్యాణ లక్ష్మి చెక్కులు ఇస్తున్న ఓ మంత్రిని తులం బంగారం లేదని మహిళలు ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకుల గల్లాలు పట్టి ప్రజలు కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. పోలీసులను అడ్డం పెట్టుకొని ఖమ్మం జిల్లా లోని ముగ్గురు మంత్రులు స్థానిక సంస్థల్లో ఏకగ్రీవానికి కుట్ర లు చేస్తున్నారు. ఈ కుతంత్రాలను గులాబీ దండు అడ్డుకుం టుంది. త్వరలోనే ఖమ్మం వస్తాను. అని కేటీఆర్ అన్నారు.

AU SMALL FINANCE BANK

**Registered Office:** 19-A Dhuleshwar Garden, Jaipur, Rajasthan, India, 302001.
**www.aubank.in**

**LOAN AGAINST GOLD - AUCTION NOTICE ON "AS IS WHERE IS" BASIS**

The below mentioned borrower/s have been issued notices to pay their outstanding amounts towards the loan against gold facilities availed from AU Small Finance Bank Limited ("Bank"). Since the borrower/s has/have failed to repay his/their dues, we are constrained to conduct an auction of pledged gold items/articles on **18 FEB 2025** between **11:00 AM – 3:00 PM** (Time) at below mentioned branches according to the mode specified therein. In the case of deceased borrowers, all conditions will be applicable to legal heirs. Please note that in the event of failure of the above auction, the bank reserves its right to conduct another auction without prior intimation.

**E-Auction Branch Details (E-auction will be conducted by using Weblink - https://gold.samil.in)**

**ADDANKI** - 24660000983816 24660000985123 24660001040024 24660001042791 24660001067504 24660001069150 24660001071195 24660001107460 24660001110784 24660001115234 24660001141284 24660001213670 24660001235098 24660001247195 | **AKIVIDU** - 24660001024455 24660001048790 24660001066135 24660001066655 24660001134488 | **ALLAGADDA** - 24660002155041 24660002214481 24660002313174 | **ANAKAPALLE** - 24660001061534 24660001092135 24660001386993 24660001931368 | **ANANTHAPUR** - 24660000958924 24660001007288 24660001048170 24660001052842 24660001055286 24660001067554 24660001070627 24660001119207 24660001120184 24660001145307 24660001627371 | **ATMAKUR** - 24660000979764 24660001052182 24660001996364 24660002064182 | **BADVEL** - 24660002221217 | **BHAVANIPURAM-VIJAYAWADA** - 24660001924012 24660002151498 24660002172228 | **BOBBILI** - 24660000988487 24660001039797 24660001075518 24660001080008 24660001125485 24660001125745 24660001127142 24660001130665 24660001137413 24660001140046 24660001140966 24660001141404 24660001145927 24660001711353 | **CHIRALA** - 24660000996552 24660001053960 24660001070337 24660001103027 24660001113818 | **CHITTOOR - CB ROAD** - 24660000855898 24660000969814 24660000970681 24660000977628 24660000977838 24660000978066 24660000993897 24660001020813 24660001040414 24660001040604 24660001041723 24660001047222 24660001064969 24660001113908 24660001114786 24660001117021 24660001119877 24660001124097 24660001464066 24660001652243 24660001660397 24660001695761 24660001747294 24660001747444 24660001779684 24660001780541 24660002170252 24660002195344 24660002203572 24660002218784 24660002287172 24660002316819 | **DARSI** - 24660000972517 24660001083833 24660001097426 24660001097656 24660001106642 24660001117571 24660001118229 24660001701852 | **DEVARAPALLI** - 24660001004934 24660001024315 24660001069550 24660001440822 24660002177919 | **ELURU** - 24660001114796 | **GANNAVARAM** - 24660001018427 24660001049108 24660001100563 24660001129098 | **GIDDALUR** - 24660000965491 24660001016991 24660001050485 24660001138101 24660002382773 | **GUDIVADA** - 24660001017389 | **GUDUR** - 24660001083083 24660001095640 24660001134478 | **GUNTAKAL** - 24660001009494 24660001045525 24660001070097 24660001087425 24660001099823 24660001112060 24660001115474 24660001118669 24660001118909 24660001119737 24660001140026 24660001210165 24660001613847 | **GUNTUR** - 24660000984634 24660001029636 24660001075938 24660001078773 24660001113458 24660001254022 24660001272517 24660001746906 24660002177719 24660002179515 | **JANGAREDDIGUDEM** - 24660001004984 24660001005062 24660001005162 24660001017079 24660001032440 24660001039697 24660001108908 24660001109106 24660001143351 24660001143731 24660001145917 24660001412645 24660002132384 24660002165332 24660002297353 | **KADAPA** - 24660000984364 24660001413174 24660001739280 | **KAKINADA** - 24660000977218 24660001052012 24660001110734 24660001115154 24660001231155 24660001376262 24660002265384 24660002309943 | **KALYANDURG** - 24660000958624 24660000964633 24660000964833 24660001103387 24660001104015 24660001138331 24660001586636 | **KANIGIRI** - 24660001883837 24660002195724 | **KAVALI** - 24660000981230 24660000993537 24660001006070 24660001006150 24660001006280 24660001006690 24660001006980 24660001007328 24660001084971 24660001089902 24660001127362 24660001327115 24660002264435 | **KOVUR** - 24660001021731 24660001025564 24660001068402 24660001070657 24660001076256 24660001138541 | **KURNOOL** - 24660000958514 24660001012088 24660001012288 24660001067344 24660001083513 24660001086857 24660001087265 24660001101281 24660001143071 24660001360472 24660002116695 24660002259285 | **MACHILIPATNAM** - 24660001002927 24660001003355 24660001406487 24660002244384 | **MADANAPALLI -CTM ROAD** - 24660000960360 24660001138391 24660001219959 24660001323723 24660001573181 | **MARKAPUR** - 24660001128110 | **MURALI NAGAR-VISAKHAPATNAM** - 24660001110314 24660001138591 24660001951740 24660002172908 24660002223544 24660002275144 24660002275334 | **NAIDUPETA** - 24660001079071 24660001081666 24660001102489 24660001168204 | **NANDIGAMA** - 24660001068222 24660001132942 24660001137273 24660002285855 | **NANDIKOTKUR** - 24660001052082 24660001106442 | **NANDYALA** - 24660000966919 24660001340950 24660001679592 24660001927586 24660002157727 24660002189626 | **NARASANNAPETA** - 24660001048870 24660001061804 24660001073142 24660001089182 24660001348815 24660001574199 24660002262479 24660002315331 | **NARASARAOPET** - 24660001018667 24660001145607 | **NELLORE-BV NAGAR** - 24660001045025 24660001059699 24660001114146 24660001118509 24660002217855 24660002295746 | **NUZVID** - 24660001011780 24660001106812 24660001234940 24660002228464 24660002248766 | **PALAKOLLU** - 24660001005052 24660001023297 24660001042361 24660001057323 | **PEDDAPURAM** - 24660000979194 24660001064469 24660001077154 24660001092285 24660001126074 24660001126754 24660001128590 24660001129478 24660001131644 24660002019078 24660002250562 | **PIDUGURALLA** - 24660000989685 24660001032230 24660001099763 24660001105354 24660001120764 24660001125495 24660001142153 24660001142213 24660001145687 24660002100915 24660002248706 24660002259995 24660002281023 24660002281053 | **PILERU** - 24660000983476 24660000984814 24660001043429 24660001173684 24660001173894 | **PONNUR** - 24660001119747 | **PRODDATUR** - 24660001029236 24660001743982 | **RAJAHMUNDRY** - 24660001008526 24660001008716 24660001019765 24660001023707 24660001042951 24660001043079 24660001093594 24660001112230 24660001118649 24660001144669 24660001309600 24660001324921 24660001418724 24660001685740 24660001716924 24660002178667 24660002216437 24660002240721 24660002292762 24660002306178 | **RAJAMPET** - 24660001043819 24660001044147 | **RAMACHANDRAPURAM** - 24660000965481 24660000999346 24660001017709 24660001018567 24660001043759 24660001089662 24660001099343 24660001776089 24660002299219 24660002325912 | **RAMANAYYAPETA-KAKINADA** - 24660002167388 24660002206666 | **RAZAM** - 24660001028288 24660001087455 24660002182849 | **REPALLE** - 24660000970701 24660001066715 24660001102729 24660001123119 24660001356550 24660002315461 | **SUJATHA NAGAR-ONGOLE** - 24660001128510 | **TADEPALLIGUDEM** - 24660001063851 | **TADPATRI** - 24660000960130 24660000987409 24660000987969 24660000988057 24660000988867 24660001001509 24660001001739 24660001062723 24660001090209 24660001095560 24660001101291 24660002204920 24660002236939 | **TIRUPATI - RC ROAD** - 24660000961078 24660000969764 24660000993577 24660000997070 24660000997200 24660001026642 24660001041813 24660001098244 24660001099423 24660002278949 24660002279397 24660002286274 24660002323415 | **TIRUVURU** - 24660001029106 | **TUNI** - 24660000997260 24660001016691 24660001060456 24660001067154 24660001094002 24660001113448 24660001229490 24660001589241 24660002093886 24660002231098 24660002282281 24660002321289 | **VIJAYAWADA BRANCH** - 24660000974684 24660000990653 24660001058681 24660001062993 24660001073602 24660001140766 24660001141614 24660001421408 24660001421998 24660002218284 24660002276743 | **VISAKHAPATNAM** - 24660001001959 24660001019525 24660001023747 24660001030854 24660001082494 24660001082804 24660001086967 24660001109076 24660001117921 24660001144219 24660001334632 24660001501788 24660002196973 24660002197031 24660002234823 | **VIZIANAGARAM** - 24660000963914 24660000988407 24660001075128 24660001089212 24660001090919 | **VKOTA** - 24660000961188 24660001007148 24660001051254 24660001673003 | **YEMMIGANUR** - 24660000958754 24660001044207 24660001104405 24660001125265 24660001144149 24660001535274 24660002070380 24660002140869 24660002213513 |

**Note:** The auction is subject to certain terms and conditions mentioned in the bid form, which is made available before the commencement of auction.

Sd/-
**Manager**
**AU Small Finance Bank Limited**

విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు నినాదంతో పెద్ద ఎత్తున ఉద్యమించి సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు సిద్ధమైన నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వ వైఖరికి, ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా మరో ఉద్యమానికి తెర లేచి నాలుగేళ్లు అయింది. విశాఖ పట్టణంలో ఉక్కు పరిశ్రమ కోసం జరిగిన ఉద్యమం.... ఈ ఉద్యమాన్ని తెన్నేటి విశ్వనాథం నాయకుడై ముందుండి నడిపించారు. తాటికొండ ఎమ్మెల్యే టి. అమృత రావు, ప్రత్తి శేషయ్య లాంటి నాయకులు ఈ ఉద్యమంలో పాల్గొ న్నారు. ఈ ఉద్యమంలో భాగంగా 32 మంది ప్రాణాలర్పించారు. విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు అంటూ తెన్నేటి విశ్వనాథం నడిపిన ఉద్యమ ఫలితంగా, నాటి దేశ ప్రధాని ఇందిరా గాంధీ 1970 ఏప్రిల్ 10 విశాఖ పట్నంలో ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్ప నున్నట్లు పార్లమెంటు లో ప్రకటించింది. కర్మాగారం కోసం కురుపాం జమీందారులు 6000 ఎకరాలను 1970లో దానం చేసారు. 1970 జూన్‌లో ఏర్పాటు చేసిన స్థల పరిశీలన కమిటీతో కర్మాగారపు ప్రణా ళికలు మొదలయ్యాయి. 1971 జనవరి 20న ఇందిరా గాంధీ చేత కర్మా గారం శంకు స్థాపన కార్యక్రమం జరిగింది. 26 వేల ఎకరాల విస్తీర్ణంలో ఈ కర్మాగారం ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి 10వేల కోట్ల రూపాయలతో 20 ఎకరాల భూమి నిచ్చి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకరించింది. 1977 లో నిర్మాణం మొదలైంది. 1979లో రష్యాతో ఒప్పందం కుదుర్చు కున్నారు. రూ. 3897.28 కోట్ల అంచనా తో 3.4 మిలియన్ టన్నుల సామర్థ్యం గల కర్మాగార నిర్మాణం ప్రారంభించారు. కానీ నిర్మాణంలో ఎన్నో అడ్డంకులు ఎదురు కావడం, ప్రభుత్వాలు మారడం వలన ఇది పూర్తవ డానికి 20 ఏళ్లు పట్టింది. పూర్వ సంయుక్త రష్యా సహకారంతో నివేదికలో అనేక మార్పులు చేర్పులు జరిగాయి. నాటి సీఎం బ్రహ్మానంద రెడ్డి కృషికి 1980లో ఇందిరా గాంధీ చొరవ తోడై, ఫలితంగా 80 నుండి 1983 వరకు విశాఖ ఉక్కు కర్మాగారం వేగం పుంజుకుంది. రష్యా తో సాంకేతిక ఒప్పందం చేశారు. 1980 నవంబరులో దస్తూర్ కో సమగ్ర నివేదిక సమర్పిం చింది. కోక్ ఒవెన్, సెగ కొలిమి, సింటర్ ప్లాంట్ల రూప కల్పనకై పూర్వపు రష్యా దేశంతో 1981 ఫిబ్రవరిలో ఒప్పందం కుది రింది. 1982 జనవరిలో సెగ కొలిమి నిర్మాణానికి, ఉద్యోగస్థుల పట్టణానికి శంకు స్థాపన జరిగింది. 1982 ఫిబ్రవరిలో రాష్ట్రీయ ఇస్పాత్ నిగం లిమిటెడ్ ఏర్పడింది. 1982 ఏప్రిల్ నెలలో వైజాగ్ స్టీల్, భారతీయ ఉక్కు సంస్థ నుండి విడివడి గా గుర్తింపు పొందినది.
వైజాగ్ స్టీల్ గా ప్రసిద్ధమైన విశాఖ ఉక్కు కర్మాగారం భారతదేశం లోని అత్యా

## కొనసాగుతున్న విశాఖ ఉక్కు ఉద్యమం

ధునిక మైన ప్రభుత్వరంగ ఉక్కు తయారీ దారు. ఇది, విశాఖ పట్టణం నగరానికి దాదాపు 26 కిలోమీటర్ల దూరంలో, జర్మనీ, సోవియ ట్ రష్యాల సాంకేతిక సహకారంతో నిర్మించ బడింది. 1987 డిసెంబరు నాటికి కర్మాగారం నిర్మాణం పూర్తయ్యింది. 1990 సెప్టెంబరులో ఉత్పత్తి ప్రారంభ మైంది. అప్పటికి నిర్మాణ వ్యయం రూ. 9 వేల కోట్లకు చేరుకుంది.
1992 ఆగస్టు 8న అప్పటి ప్రధాని పి.వి. నరసింహారావు విశాఖ ఉక్కు కర్మా గారాన్ని జాతికి అంకితం చేశారు. మొదట్లో ఉక్కు ఉత్పత్తిలో దేశంలోనే మొదటగా నిలిచింది. 1994లో మొదటి సారిగా రూ. 50 కోట్ల నికర లాభాలను ఆర్జించింది. కానీ కర్మాగారం నిర్మాణం కోసం నిధులు లేక పోవడంతో ఇతర సంస్థలపై ఆధార పడటంతో 1998-2000 సంవత్సరంలో ఖాయిలా పరిశ్రమగా మిగిలింది. ఈ సందర్భంగా ఉక్కు కార్మిక సంఘాలు అనేక ఉద్యమాలు చేపట్టడంతో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి ఉక్కు వడ్డీలను ఈక్విటీగా మార్చడం జరిగింది. ఆ తర్వాత ఉక్కు ఉత్పత్తిలో అగ్రగామిగా ఉంటూ ప్రపంచ శ్రేణి ఉక్కు కర్మాగారంగా నిలబడింది. కర్మాగారం యొక్క ఉత్పత్తులు మన్నిక కలిగినవిగా దేశ విదేశాలలో పేరుగన్నవి. సంస్థ రాబడిలో 80% జపాన్, జర్మనీ, అమెరికా సంయుక్త రాష్ట్రాలు, దుబాయ్, సింగపూర్, ఆస్ట్రేలియా, దక్షిణ అమెరికా దేశాలకు చేయ బడుతున్న ఎగుమతుల ద్వారానే వస్తున్నది. 33వేల ఎకరాలలో విస్తరించి ఉన్న వైజాగ్ స్టీల్, భారత దేశంలో తీర ప్రాంతంలో ఉన్న ఏకైక ఉక్కు కర్మాగారం. 3.6 ఎం. టి గా ఉన్న ఉత్పత్తి సామర్థ్యాన్ని 6.3ఎం. టి కి పెంచే రూ. 8,692 కోట్ల విస్తరణ ప్రాజెక్టును నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ 2009 మే 29న ప్రారంభించారు. మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రి పాలనలో దాని ఉత్పత్తి సామర్థ్యం పెంచారు. 2010 నవంబరు 10న నవరత్న హోదా పొందినది. కర్మాగారం విస్తరించి ఉన్న ప్రాంతం, భారత దేశం, ఆసియా మైనర్ లలోనే అతి పెద్దది. సంవత్సరానికి 21 మిలియన్ టన్నుల సామర్థ్యం ఉన్నప్పటికీ, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ముడి పదార్థాల కొరత, కొవిడ్ 19 మహమ్మారి, మార్కెట్ తిరోగ మన కారణాల వల్ల 7.3 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంకు తగ్గింది. విశాఖ స్టీల్ ప్లాంట్ కు స్వంత ఇనుప ఖనిజం గనులు లేక పోవడం వల్ల ఏటా విశాఖ స్టీల్ సుమారు మూడు వేల కోట్లు ఇనుప ఖనిజం కోసం అదనంగా ఖర్చు చేస్తున్నది. టాటా స్టీల్, స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా, జిందాల్ స్టీల్, ఇతర ప్లాంట్లకు... స్వీయ ముడి సరుకు సమకూర్పు లేకుండా, నేషనల్ మినరల్ కార్పొరేషన్ నిర్వహణ లో బైలాదిలా గనులు, ఆస్ట్రియా నుండి ముడి బొగ్గు సరఫరాపై విశాఖ ప్లాంట్ ఆధార పడి ఉండడం వల్ల సమస్యలు ఎదురవు తున్నాయి. ఇలా మరో రెండేళ్ల పాటు నష్టాలు రావడం తథ్యమనే భావనతో, కేంద్రం ప్రైవేటీకరణ నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సీమాంధ్ర, తెలంగాణకు చెందిన నేతలు పోరాటాలు, కొందరి ప్రాణ త్యాగంతో పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు సంస్థ నేడు ప్రైవేటు పరం కావడాన్ని ప్రజలు జీర్ణించు కోలేక పోతున్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం విషయంలో అన్ని రాజకీయ పార్టీలు ఏకతాటిపైకి వచ్చాయి. "విశాఖ ఉక్కు ఆంధ్ర ప్రదేశ్ ప్రజల హక్కు" అనే నినాదం రాష్ట్ర వ్యాప్తంగా వినిపిస్తోంది. వైజాగ్ స్టీల్ ను ప్రైవేటీకరణ చేయవద్దంటూ అధికార వైఎస్ఆర్సీపీ తో పాటు టీడీపీ, వామపక్షాలు గళమెత్తాయి. సెంటర్ ఫర్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు), ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటియుసి), ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్టియుసి) లతో కూడిన ఉమ్మడి కార్యాచరణ కమిటీ (జెఏసి) పేరిట ఉద్యోగులు ప్రైవేటీకరణ చర్యకు వ్యతిరేకంగా ఆందోళనను ఉధృతం చేసే కార్యాచరణ చేపట్టారు. విశాఖ స్టీలు కర్మాగారాన్ని అమ్మాలనే కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలను మూడేళ్ల కాలంగా ఎదిరిస్తునే ఉన్నారు.. నిరసన గళాలు ప్రకటిస్తూనే ఉన్నారు. ఆంధ్రుల ఆత్మ గౌరవం పేరిట అన్ని ప్రాంతాలలో అఖిల పక్ష సమావేశాలు, కోటి సంతకాల సేకరణ ఉద్యమాల లాంటివి నానాటికీ ఉధృతం అవుతున్నాయి. విశాఖ ఉక్కు కర్మాగారం పైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమం పురుడు పోసుకుని, ఫిబ్రవరి 12వ తేదీ నాటికి నాలుగేళ్ళు పూర్తి అయింది.
కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ నిర్ణయం వాపసు తీసుకో వాలని, తీసుకునే వరకూ దీర్ఘకాలిక పోరాటం కొనసాగు తుందని ఆందోళన కారులు స్పష్టం చేస్తూ, ధృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నారు.




## బహుజన రాజ్య స్థాపనకై సిద్ధమవుదాం

■ ప్రతి అంశంపై ప్రత్యక్షంగా, పరోక్షంగా కులం ప్రభావం ■ స్వాతంత్రం ముందు తర్వాత కూడా అగ్రవర్ణాలదే పెత్తనం ■ ఆనాటి నుండి నేటి వరకు పాలితులుగానే బీసీ ఎస్సీ ఎస్టీ లు ■ రాజ్యాంగ బద్ధంగా కులాలకి సమ పంపిణీ కాని రిజర్వేషన్ల ఫలాలు ■ ఆయా రాష్ట్రాలే వర్గీకరణ చేసుకోవచ్చని ఇటీవల సుప్రీం వెసులుబాటు

పుల్లెంల గణేష్
9553041549

భారతదేశ సామాజిక వ్యవస్థలో కులానికి ఉన్న ప్రాధాన్యత ఏంటో జగమెరిగిన సత్యం. నేడు ఆధునిక భారతంలో కూడా ప్రభుత్వ విధి విధానాలను ప్రభుత్వ పథకాలను అమలు చేయాలంటే ప్రతి అంశంపై ప్రత్యక్షంగా, పరోక్షంగా కులం యొక్క ప్రభావం ఉంటది. ఐతే కులంతో అనాటి నుండి నేటి వరకు అత్యధికంగా లబ్ధి పొందుతున్నది 10% ఉన్న అగ్రకులాలే ఎందుకనగా స్వాతంత్రానంతరం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వంలో మెజార్టీ నాయకులు అగ్రకులాల నాయకులే, ఐతే కులం మూలంగా అత్యధికంగా వెనుకబాటుకి గురవుతున్నది మాత్రం మెజారిటీగా ఉన్న అణగారిన వర్గాలేనని సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక అంశాలని క్షుణ్ణంగా పరిశీలిస్తే నిరూపణ అవుతుంది. ఐతే అగ్రవర్ణాలమని చెప్పుకుంటూ స్వాతంత్రం ముందు స్వాతంత్రం తర్వాత కూడా భారతదేశ పాలన వ్యవస్థలో చక్రం తిప్పుతున్నది మాత్రం 10% ఉన్న అగ్రవర్ణాలైతే 90% పైగా ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ లు ఆనాటి నుండి నేటి వరకు పాలితులుగానే ఉంటున్నారు అనేది చరిత్ర నిరూపిస్తున్నది. ఐతే కులం లోని తారతమ్యాల కారణంగా ఎస్సీ రిజర్వేష న్ల ఫలాలు రాజ్యాంగ బద్ధంగా, చట్టబద్ధంగా అన్ని కులాలకి సమ పంపిణి కావడం లేదని ఎస్సి కులాల్లో కూడా చైతన్యవంతులైన కొన్ని సమూహాలు మాత్రమే విద్య, ఉద్యోగ పరంగా లబ్ధి పొందడం అదే ఎస్సీ కులాల్లో అనేక చిన్నచిన్న కులాలు విద్యా, ఉద్యోగాల్లో అత్యంత వెనుకబాటుకు గురవడం అనేది ఒక విధంగా అసమానతలకి దారితీస్తున్నది. ఐతే ఎస్సీ కులాల రిజర్వేషన్ ఫలాలు సమ పంపిణీ కావాలని అంశంతో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో మూడు దశాబ్దాలుగా అనేక మంది నాయకులు ఎస్సీ వర్గీకరణ కావాలని సామాజిక న్యాయం కోసం పోరాటాలు చేస్తున్నారు వారిలో ప్రధానంగా ఎమ్మార్పీఎస్ వేదికగా మందకృష్ణ మాదిగ కృషి కాదు అనలేనిది.
ఇక ఆనాటి సామాజిక పోరాటాల మూలంగా సామాజిక న్యాయం అమలుకై చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణని 1999 నుండి 2004 వరకు అమలు చేయడం జరిగింది. అప్పుడు ఎస్సీల్లో 59 కులాలు ఉన్నట్టుగా గుర్తించి నాలుగు భాగాలుగా విభజించి ఏ.గ్రూపు కులాలకి 1%బీ బి.గ్రూప్ కులాలకి 7%బీ సి.గ్రూప్ కులాలకి 6%బీ డి.గ్రూప్ కులాలకు 1% రిజర్వేషన్లని కేటాయించడం జరిగింది. అయితే కొద్ది కాలానికి ఆ యొక్క వర్గీకరణ అంశాన్ని శాస్త్రీయ దృక్పథం తో సమ పంపిణీ కావడం లేదని సుప్రీంకోర్టు కొట్టి వేయడం జరిగింది. ఇక ఆనాటి నుండి నేటి వరకు కూడా ఎస్సీ వర్గీకరణకై అనేక సామాజిక పోరాటాలు జరుగుతూనే ఉన్నాయి. అందులో భాగంగా గత సంవత్సరం ఆగస్టు. 1న సుప్రీంకోర్టు ధర్మసనం ఏడుగురు న్యాయమూర్తులతో కూడిన బెంచ్ కేంద్ర పార్లమెంట్ చట్టంతో సంబంధం లేకుండా ఆయా రాష్ట్రాలే వర్గీకరణ చేసుకోవచ్చని వెసులుబాటు ఇస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది.

వర్గీకరణ అమలుకై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలో భాగంగా తాజాగా ఫిబ్రవరి 4 న అసెంబ్లీ వేదికగా ఎస్సీ వర్గీకరణ అమలుకై చట్టబద్ధత చేస్తామని హామీ ఇస్తూ, రాష్ట్ర ప్రభుత్వం వేసిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ ఐన షామిమ్ అక్తర్ గారు ఇచ్చిన రిపోర్ట్ లోని క్రిమిలేయర్ అంశాన్ని మినహాయిస్తూ, మిగతా అంశాలు అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పడం జరిగింది. అయితే తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తామంటున్న ఎస్సీ వర్గీకరణలో భాగంగా 59 కులాలను గుర్తించి మూడు విభాగాలుగా విభజించారు. వాటిలో గ్రూప్. 1 కేటగిరిలో సామాజికంగా ఆర్థికంగా విద్యాపరంగా అత్యంత వెనుకబడిన 15 కులాలని చేర్చి 3.288% జనాభాకి 1% రిజర్వేషన్ కేటాయిస్తామని, గ్రూప్. 2 కేటగిరీలో మద్యస్థంగా లబ్ధి పొందిన కులాలుగా 18 సమూహాలని ప్రధానంగా మాదిగ ఇతర ఉప కులాలని చేర్చి 62.48% జనాభాకి 9% రిజర్వేషన్లని కేటాయిస్తామని, గ్రూప్. 3 కేటగిరీలో మెరుగైన ప్రయోజనాలు పొందిన కులాలుగా 26 సమూహాలని ప్రధానంగా మాల ఇతర ఉప కులాలని చేర్చి 33.963% జనాభాకి 5% రిజర్వేషన్లని 2011 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్స్ కేటాయిస్తామని తీర్మానం చేయడం జరిగింది. అయితే ఈ నూతన వర్గీకరణ ప్రక్రియతో కొందరు విభేదించిన, సమర్ధించిన ఎస్సి ల చిరకాల కల నెరవేరబోతున్నందుకు సంతోషిస్తూ, స్వల్ప పొరపాట్లను వెతికి మళ్లీ వర్గీకరణ అంశాన్ని ఇలానే కొనసాగించకుండా ఇక విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పొందుతు, తరతరాలుగా రాజ్యాధికారంలో, సంపదలో, భూభాగంలో అన్యాయానికి గురవుతున్నందుకు బహుజన రాజ్యాధికార స్థాపన పోరాటానికై సిద్ధమవుదామని ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఐన డా. విశారదన్ మహారాజ్ ఎస్సీ ఎస్టీ బీసీ ప్రజాస్వామ్యవాద నాయకులని ఏకమవుదామని ఆహ్వానిస్తూ పిలుపునివ్వడం జరిగింది. ఎందుకంటే ఈ ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ప్రధాన ఎజెండాగా తీసుకొని మూడు దశాబ్దాలుగా ఎందరో కార్యకర్తలు అమరులు కావడం జరిగింది. ఇకపై ఇదే ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ప్రధాన ఎజెండాగా భావించకుండా రాజ్యాధికార యుద్ధం చేద్దామని అదే ఎస్సీ ఎస్టీ బీసీల సకల సమస్యలకి పరిష్కర మార్గాన్ని చూపిస్తుందని చరిత్ర నిరూపిస్తున్నది విశారదన్ మహారాజ్ అభిప్రాయం. భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ %political power is the master key, by which you can open each and every louck% అన్నారు. అనగా రాజ్యాధికారం అనే మాస్టర్ "కీ" తో సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చని సందేశాన్ని ఇచ్చాడు. కాబట్టి ఇకనైనా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో దశాబ్దాల కాలంగా ఎస్సీ వర్గీకరణ అమలుకై ఎందరో నాయకులు పోరాటం చేసినప్పటికీ ఆ ఒక్క సమస్యని జీవితకాల సమస్య కాదు. కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు కాబోతున్న తరుణంలో ఇక ఇన్నాళ్లుగా వర్గీకరణ కోసం పోరాడిన నాయకులందరూ కూడా రాజ్యాధికార పోరాటంపై దృష్టి పెట్టి తెలంగాణ రాష్ట్రంలో మెజారిటీగా ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ నాయకులు ఏకమై బహుజన రాజ్యాధికారాన్ని సాధించుకోవడమే ముందున్న అంతిమ లక్ష్యం అని భావించాలి. ఎందుకంటే అణగారిన వర్గాలకి తెలంగాణ రాష్ట్రంలో నేటి వరకు రాజ్యాధికారం లేకపోవడం మూలంగా రాజకీయ,సంపద, భూభాగ, వ్యాపారం ఇలా అనేక రంగాల్లో సమాన వాటా దక్కక తీవ్రంగా నష్టపోయినట్టుగా అనేక గణాంకాలు నిరూపిస్తున్నాయి.
ఒకప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అగ్రకులాలు మాల మాదిగల పై చేసిన అనేక దాడుల సంఘటనల్లో ఒకరికొకరు అన్నదమ్ముల వలె కలిసి పోరాడి హక్కులకై, న్యాయం కోసం ఉద్యమించారు. అంతేకాకుండా నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో బహుజన రాజ్య స్థాపన కోసం మాన్యశ్రీ కాన్షీరాం వచ్చినప్పుడు వారి ఆలోచనలకి అనుకూలంగా ఎందరో దళిత బహుజన నాయకులు కృషి చేశారు. కాన్షీరాం మరణనంతరం ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో అణగారిన వర్గాల్లో బహుజన రాజ్యాధికార ఆకాంక్ష బలహీనమైపోయింది. ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడమే జీవితకాల లక్ష్యంగా ఆయా నాయకులు భావించకుండా, ఒకనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో బహుజన రాజ్య స్థాపనకై రాజకీయ రణ రంగాన్ని సృష్టించిన దళిత, బహుజన నాయకులు నేడు అంతే స్థాయిలో బహుజన రాజ్యాధికార భూకంపనలు సృష్టించాల్సిన అత్యవసరత ఉన్నదనే సత్యాన్ని అణగారిన వర్గాల నాయకులు గ్రహించాలి.
ఎస్సీ వర్గీకరణ తో రాష్ట్రస్థాయిలోని ప్రభుత్వ ఆధ్వర్యంలోని విద్యా ఉద్యోగాల్లో అవకాశాన్ని దక్కించుకోగలం కానీ కేంద్ర స్థాయి ఉద్యోగాల్లో సమాన వాటాకి రాష్ట్రస్థాయి చట్టాలు సరిపోవు కాబట్టి అంతిమంగా పార్లమెంటులో జనభా ధమాషా ప్రకారం ఆయా కులాల ప్రతినిధులు ఉంటేనే అన్ని సామాజిక వర్గాల వారికి అన్ని రంగాల్లో తమకి పంపిణీ జరుగుతుంది. కనీసం రాష్ట్ర పరిధిలోని చట్టాలకు లోబడి అన్ని రంగంలో సమన్యాయం చేసుకోవాలనిన ప్రభుత్వ పాలనలో ప్రతినిధులుగా జనాభా దామాషా ప్రకారం బీసీ ఎస్సీ ఎస్టీ నాయకులు ఉన్నప్పుడే ఆయా కులాలకు సామాజిక రాజకీయ ఆర్థిక రంగాల్లో సామన్యాయం జరుగుతది అనే వాస్తవాన్ని నేటి బీసీ ఎస్సీ ఎస్టీ నాయకులు గ్రహించి ఇకనైనా పరివర్తన చెంది సామాజిక పోరాటాలని రాజ్యాధికార పోరాటం దిశగా మళ్లించి యుద్ధ ప్రాతిపదికన ఆధిపత్య కులాల కబంధ హస్తాల్లో బందీ ఐపోయిన రాజ్యాన్ని ఉలిక్కిపడేలా సామాజిక రాజకీయ పోరాటాలు చేయాల్సిన తక్షణ అవసరత ఉన్నదనే అంశాన్ని అణగారిన వర్గాల నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మేధావులు విద్యావంతులైన నాయకులు, ప్రజలు గ్రహించాల్సిన సత్యం. కడు పేదరికంలో పుట్టి పెరిగిన వారికె స్వేచ్ఛ సమానత్వం సోదరభావ ప్రజాస్వామ్య గణతంత్ర భావాల విలువ తెలుస్తుంది. కాబట్టి పూలే అంబేద్కర్ కాన్షీరాం ల మార్గంలో ప్రయాణిస్తున్న ఇకనైనా అణగారిన వర్గాల నాయకులు స్వశక్తితో స్వధర్మంతో చైతన్యవంతులై స్వరాజ్యం కోసం అగ్రకుల రాజకీయ నాయకులతో రాజ్యాంగ బద్ధ ప్రజాస్వామ్య రాజకీయ యుద్ధానికి పూనుకోవాలి. ప్రభుత్వంలో అన్ని కులాల నాయకులు సమాన ప్రాతినిధ్యంలో ఉన్నప్పుడే సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక పరివర్తన సాధ్యమవుతుంది అనే చారిత్రక సత్యాన్ని అగ్రకులాల నాయకులు కూడా గ్రహించి ఇకనైనా పరివర్తన చెంది అణగారిన వర్గాల నాయకులని కలుపుకొని సామాజిక పరివర్తన కోసం నైతిక విలువలు మానవత్వం ఉన్న బుద్ధి జీవులుగా పరివర్తన చెందాల్సిన చారిత్రక అవసరత ఉన్నది.



- ఈదునూరి మహేష్
9949134467

## పల్లెల్లో మొదలైన 'స్థానిక' సందడి...!

■ ముందస్తు ఏర్పాట్లు చకచకా చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ■ తమ జెండాలను ఎగిరేసేందుకు తగ్గట్టుగా పార్టీల పన్నాగాలు ■ ఇప్పటికే అభ్యర్థుల కోసం అన్వేషణ చేస్తున్న నేతలు ■ అధికారంలో లేని పార్టీతో ఉంటే అధికారం దక్కదేమో..? అనుమానం ■ ఆచి..తూచి నేతలను చేర్చుకోవాలని అధిష్టానానికి సూచనలు..

తెలంగాణలోని పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి నెలకొంది. స్థానిక ఎన్నికల కోసం ఇంకా నోటిఫికేషన్ విడుదల కాకపోయినా ఎన్నికల నిర్వహణకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లన్నీ రాష్ట్ర ప్రభుత్వం చకచకా చేస్తోంది. మరో పక్క రాజకీయ పార్టీలు కూడా ఎన్నికల్లో సత్తా చాటేందుకు సమాయత్తం అవుతున్నాయి. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే బీఆర్ఎస్, బీజేపీలను స్థానిక ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేసి సత్తా చాటాలని చూస్తోంది. టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తన పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఈ మేరకు దిశానిర్దేశం కూడా చేశారు. పీసీసీ చీఫ్ భాధ్యతల అనంతరం మొదటిసారి ఎన్నికలు కావడంతో స్థానిక ఎన్నికలను ఆయనతో పాటు సిఎం రేవంత్, తదీతర మంత్రులు, ఆయా నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలు సవాల్గా స్వీకరిస్తున్న తరుణంలో ప్రతిపక్షాలు సైతం స్థానిక పోరులో ఎలాగైనా అధికార పార్టీని చిత్తు చేస్తూ, గ్రామాల్లో ఆయా పార్టీల జెండాలను ఎగిరేసేందుకు తగ్గట్టుగానే పన్నాగాలు పన్నుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని నాయకత్వంపై దృష్టి సారించారు.
గ్రామ స్థాయిలో ఆర్థికంగా, సామాజికంగా బలమైన నాయకుడు ఎవరనే విషయంలో సర్వే కూడా చేయిస్తున్నారు. బలమైన నాయకుడు, ప్రజా దరణతోపాటు ఆర్థికంగా బలమైన నేత ఏ పార్టీలో ఉన్నా ఫర్వా లేదనే ఉద్దేశంతో ముందుకెళ్తున్నారు. గెలుపు గుర్రమని భావిస్తే చాలు వారిని తమ వైపు లాక్కోవాలనే ఆలోచనతో పావులు కదుపుతున్నారు. ఈ విషయంలో బీఆర్ఎస్ పరిస్థితి కొంత దయనీయంగా ఉన్న తమ పార్టీ నుంచి ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్న వారిని అడ్డుకునే ప్రయ త్నంలో విఫలమవుతోంది. పార్టీ మారకుండా అడ్డుకునే స్థోమత లేక చేతులెత్తేస్తోంది. అధికారంలో లేని పార్టీలో ఉంటే ఐదేళ్ల పాటు ఏం చేయలేమని, పదేళ్లు వెనకబడి పోతామనే భావనతో సాధారణ కార్య కర్త కూడా ఆలోచిస్తున్నాడు. ఇది బీఆర్ఎస్ను దారుణంగా దెబ్బతీస్తోంది.
రాష్ట్రంలో అధికారంలో లేని పార్టీతో ఇంకా కొనసాగితే స్థానిక ఎన్నికల అవకాశాన్ని చేజార్చుకున్నట్లే అవుతుందనే భావనతో ఆశావహులున్నారు. ఇంకా బీఆర్ఎస్లోనే కొనసాగితే గ్రామస్థాయిలో అధికారం దక్కకుండా పోతుందనే భావనతో పార్టీలు మారేందుకు జంప్ జిలానీలు ఆలోచిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరితే అవకాశం దక్కితే పోటీ చేయవచ్చని, అదృష్టం బాగుంటే ఎన్నికల్లో గెలవొచ్చని, గెలిస్తే ఐదేళ్లపాటు అధికారానికి అధికారం, సంపాదనకు సంపాదన అనే తరహా ఆలోచనలు చేస్తున్నారు. ఒకవేళ పోటీ చేసే అవకాశం రాకపోయినా, పోటీ చేసి గెలవకపోయినా పార్టీలో అభివృద్ధి పనుల కాంట్రాక్టులు, అధికార పార్టీని అడ్డం పెట్టుకుని ఇసుక దందాలు, పోలీస్ పైరవీలు, సెటిల్మెంట్లు ఒకటేమిటి అన్నీ చేయవచ్చనే ఆలోచన చేస్తున్నారు. అందుకే చాలా మంది అధికార పార్టీ వైపే అడుగులేస్తున్నారు.
ఇతర పార్టీల నుంచి వచ్చే వారిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే ముందు ఆచి తూచి చేర్చుకోవాలని ఉమ్మడి జిల్లా నాయకత్వం అధిష్టానానికి సూచిస్తోంది. స్థానిక ఎన్నికల సమయంలో కొత్తగా చేరిన వారితో అప్పటికే పార్టీలో ఉన్న పాత కేడర్తో పడక పోతే లాభం కన్నా నష్టమే ఎక్కువగా ఉంటుందన్న అభిప్రాయాన్ని జిల్లా నాయకత్వం అధిష్టానానికి నివేదిస్తుంది. ఈ సమస్యలన్నీ అధిగమించి ముందుకెళ్లాలనే ఆలోచనతో కాంగ్రెస్ పార్టీ దూకుడుగా ముందుకెళ్తోంది.
స్థానిక ఎన్నికల్లో గతంలో పోటీ ద్విముఖంగా ఉండేది. కానీ, ఇప్పుడున్న పరిస్థితుల్లో మూడు పార్టీలు బలంగానే ఉన్నాయి. దీంతో పోటీ అన్ని చోట్లా త్రిముఖంగా జరిగే అవకాశాలే ఉన్నాయని రాజకీయానుభవం ఉన్న సీనియర్లు చెబుతున్నారు. త్రిముఖం లో గెలుపు అవకాశాలు కూడా అధికార పార్టీకే ఉంటాయని చెబుతున్నారు. అందుకే ఆశావహులంతా కాంగ్రెస్ వైపే మొగ్గు చూపుతున్నారని తెలుస్తోంది. రాజకీయ వలసలు ఎక్కువగా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లోకే ఉంటాయని, హిందూ ధర్మం సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న బీజేపీ నుంచి వలసలు చాలా తక్కువగానే ఉంటాయని రాజకీయ పరిశీలకులు చెపుతున్నారు.
కాంగ్రెస్ పార్టీ మద్దతుతో స్థానికంలో పోటీ చేస్తే ప్రభుత్వ వ్యవస్థలన్నీ సహకరిస్తాయనే నమ్మకం కూడా ఆశావహులకు ఉంది. ఎందుకంటే ఈ విషయాన్ని బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పదేళ్లపాటు ఆశావహులు ప్రతి ఎన్నికల్లో ప్రత్యక్షంగా చూసిన సందర్భాలున్నాయి. ఆ అనుభవాన్ని బట్టి వ్యవస్థల సహకారంపై కూడా నమ్మకం పెట్టుకుంటున్నారు.

## బాయ్ కాట్ 'లైలా' నినాదం ముదిరిందా?

(తేజస్వి)

ఈ మధ్య దక్షిణాది సినిమాల్లో 'బాయ్ కాట్' ట్రెండ్ విస్తృతంగా నడుస్తుంది. సినిమా రిలీజ్ ఫంక్షన్ ఈవెంట్లలో ఏదో ఒక్క వ్యాఖ్య చర్చకు దారి తీయడం,అది తదుపరి ఇలాంటి బాయ్ కాట్ హ్యాష్ టాగ్లకు కారణమవ్వడం గమనిస్తూనే ఉన్నాం. ఇప్పుడు తాజాగా విస్వక్ సేన్ 'లైలా' సినిమా విషయంలోనూ అదే జరిగింది. విస్వక్ సేన్ హీరోగా రాం నారాయణ్ అనే దర్శకుడు తీసిన సినిమానే లైలా. ఆ సినిమా ఈ నెల వేలంటైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 14 న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ ఆదివారం సినిమాకు సంబంధించిన ప్రి రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఫంక్షన్ లో ఈ సినిమాలో నటించిన పృథ్వీ కూడా మాట్లాడారు. తన పాత్ర గురించి చెబుతూ పృథ్వీ తన పాత్ర మేకల సత్యం అని,మేకల సత్యం దగ్గర మొదట 150 మేకలు ఉన్నాయని, చివరకు వచ్చేసరికి 11 మిగిలాయని కామెంట్ చేసారు బహిరంగంగా వేదికపై. అయితే పృథ్వీ రాజ్ మాట్లాడింది సినిమాకు సంబంధించిందే అయినా కావాలనే తమ పార్టీని ఉద్దేశించి మాట్లాడారని వైసిపి నేతలు మండిపడ్డారు. దీనికి వైసిపి ఎమ్మెల్యే, యర్రగొండపాలెం శాసనసభ్యుడు తాటిపర్తి చంద్రశేఖర్ మండిపడుతూ స్పందించారు కూడా. చిత్ర వేడుకల్లో నటులు హుందాగా ప్రవర్తించాలని బీరాజకీయ విమర్శలు ,వ్యాఖ్యలు మంచివి కావని సూచించారు. అలాగే ఇప్పుడున్న 11 గొర్రెలే రేపు గర్జించే సింహాలవుతాయని అవే శత్రువులను చీల్చి చెండాడతాయని కూడా అన్నారు. రోజులు ఎప్పుడు ఒకేలా ఉండవని, సినిమాలను వ్యక్తిగత కక్షలకు బాలి చేయొద్దని కూడా హెచ్చరించారు. అయితే ఇది ఇక్కడితో ఆగలేదు. సోషల్ మీడియాలో వేల హ్యాష్ ట్యాగ్లు 'బాయ్ కాట్ లీల' పేరుతో హల్చల్ చేస్తున్నాయి.
ఇక ఈ పరిస్థితులలో స్వయంగా లైలా మూవీ మేకర్స్ అందరూ మళ్ళీ ప్రెస్ మీట్ పెట్టారు. 'పృథ్వీ వ్యాఖ్యలతో మాకు ఎటువంటి సంబంధం లేదు'అని ఈ ప్రెస్ మీట్ లో ఈ చిత్ర యూనిట్ స్పష్టం చేసింది. ఇకపోతే విస్వక్ సేన్ కూడా వ్యక్తిగతంగా ఈ సందర్భంగా క్షమాపణ చెప్పాడు. "ఈ ఈవెంట్ లో జరిగిన దానికి నేను క్షమాపణ చెబుతున్నాను. ఈ సినిమాలో ఎవరో ఒకరు తప్పు చేస్తే మిగిలిన వారు కూడా చేసినట్టేనా? పృథ్వీ ఇలా మాట్లాడిన విషయం మాకు తెలియదు. ఆటను మాట్లాడిన విషయానికి సినిమాకు సంబంధమే లేదు. పృథ్వీ మాట్లాడిన దానికి ఇన్ని వేల హ్యాష్ టాగ్స్ తో సినిమాని చంపేస్తే ఎలా? మేము చిరంజీవి గారిని తీసుకురావడానికి వెళ్ళినప్పుడు ఈ సంఘటన జరిగింది. ఆటను మాట్లాడినదానికి మాకు ఏ సంబంధం లేదు. ఎంతో కష్టపడి ఈ సినిమా తీసాము. దయచేసి ఈ వివాదాన్ని ఇంతటితో ముగించండి. మా ప్రమేయం లేని దానికి మమ్మల్ని బాధితుల్ని చెయ్యొద్దు. రాజకీయాలు మాట్లాడేంత అనుభవం నాకు లేదు అని విస్వక్ సేన్ బహిరంగంగానే చెప్పారు. ఇకపోతే కమెడియన్ పృథ్వీ గతంలో వైఎస్సార్ సిపి లో పని చేసారు. 2019 ఎన్నికల్లో ఆ పార్టీకే ప్రచారం కూడా చేసారు.
ఆ ఎన్నికల్లో జగన్ అధికారంలోకి వచ్చాక ఎస్వీబిసి చైర్మన్ బాధ్యతలు కూడా జగన్ పృథ్వీకి అప్పగించారు. తర్వాత ఆయనపై ఆరోపణలు రావడంతో ఆయన పదవికి రాజీనామా చేసారు. ఆ తర్వాత కొంతకాలానికి ఆ పార్టీకి పూర్తిగా దూరమయ్యారు. 2024 సమయానికి జనసేన పవన్ కళ్యాణ్ కి దగ్గరై, ఆ పార్టీకి ప్రచారం కూడా చేసారు. ఈ క్రమంలో ఈ వ్యాఖ్యలు తమ పార్టీని ఉద్దేశించినవే అని వైసిపి శ్రేణులు మండిపడుతున్నాయి.
ఈ వ్యాఖ్యలు ఇప్పుడే కాదు పృథ్వీ గతంలో గేమ్ చెంజర్ సినిమా ఈవెంట్ లో కూడా ఇలాంటివే చేసారు. "మొన్న ఓ సినిమాలో చెప్పాం...అసలే పవర్ లో లేము...మనకు కేవలం 11 వచ్చాయి. అందువల్ల ఎక్కడ దొరికితే అక్కడ సెటైర్లు వేస్తాము"అని అన్నారు. ఆ వ్యాఖ్యలు కూడా అప్పట్లో దూమారాన్ని రేపాయి. సినిమాల ఈవెంట్లలో ఇలా రాజకీయ ప్రస్తావనలు చేయడం ఎప్పటినుండో జరుగుతూనే ఉంది. అవి సినిమాలకు లేని పోనీ కష్టాలను తెచ్చి పెడుతున్నాయి. ఇంతకుముందు సాయి పల్లవి నటించిన 'అమరన్' సినిమా విడుదల అయినప్పుడు కూడా అంతకుముందు ఎదో ఇంటర్వ్యూలో సాయి పల్లవి మాట్లాడింది ఆధారంగా చేసుకుని విపరీతంగా హ్యాష్ టాగ్స్ తో అమరన్ విషయంలోనూ ఇదే భారం పడేలా చేసారు.




ఎన్నో కోట్లు పెట్టి తీసే సినిమాలకు ఇలాంటి రాజకీయ వ్యాఖ్యల దూమారాలు సినిమా సక్సెస్ ను ప్రభావితం చేయడంలో ముఖ్య పాత్ర పోషించడం శోచనీయం. విస్వక్ సేన్ పోయిన సంవత్సరం నుండి సినిమా కెరియర్ లో దూసుకుపోతున్న నటుడు . పోయిన ఒక్క సంవత్సరంలోనే వరుసగా గామి, గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి, మెకానిక్ రాకీ లాంటి మూడు సినిమాలతో దుమ్ము దులిపెసాడు. తనదైనా శైలి సినిమాలతో 'మాస్ కా దాస్ 'లా ఎదుగుతున్నాడు. ఇంకో పక్క లవర్ బాయ్ పాత్రలు పోషిస్తున్నాడు. ఇలాంటి నటుల సినీ విజయాలకు ప్రేక్షకుల సహకారం, థియేటర్ లో ప్రేక్షకులు సినిమాలు చూడటం చాలా అవసరం. ఈ నేపథ్యంలో ఈ హ్యాష్ టాగ్స్ వార్ ఎక్కడికి దారి తీస్తుందో చూడాల్సిందే.

# బిజినెస్

## గుజరాత్ ఇంజెక్ట్ లిమిటెడ్ మూడో త్రైమాసిక ఫలితాలు

GUJARAT INJECT (KERALA) LIMITED

వడోదరా: -లిస్టెడ్ గుజరాత్ ఇంజెక్ట్ (కేరళ) లిమిటెడ్ దేశంలోని వ్యవసాయ ఉత్పత్తుల రంగంలో ప్రముఖ సంస్థ. డిసెంబర్ 2024 ముగిసిన త్రైమాసికంలో కంపెనీ 4,500% నికర లాభ వృద్ధిని నమోదు చేసింది. ఈ కంపెనీ ముఖ్యంగా పెద్ద ఎత్తున కూరగాయలు, పండ్ల వ్యాపారం నిర్వహిస్తుంది. ఇది నేరుగా రైతుల నుండి తాజా పంటలను కొనుగోలు చేసి, అత్యుత్తమ నాణ్యత, తాజాదనం, నష్టం లేకుండా సరఫరా గొలుసును నిర్వహిస్తూ, వాటిని వ్యాపారులకు అందిస్తుంది. డిసెంబర్-2024 త్రైమాసికంలో గుజరాత్ ఇంజెక్ట్ (కేరళ) లిమిటెడ్ నికర లాభం ?21.16 లక్షలు ఉండగా, గత సంవత్సరం ఇదే కాలంలో ?0.46 లక్షలు మాత్రమే ఉండేది. అంటే ఇది 45 రెట్లు పెరిగింది. అలాగే, కంపెనీ ఆదాయం కూడా ?315.23 లక్షలకు చేరుకుంది, ఇది గత సంవత్సరం ఇదే కాలంలో ?21.59 లక్షలు మాత్రమే ఉండేది. ఇది 1,360% వృద్ధిని సూచిస్తోంది. 2024 డిసెంబర్తో ముగిసిన తొమ్మిది నెలల కాలానికి, కంపెనీ ఆదాయం ?1,480.86 లక్షలుగా ఉంది, గత సంవత్సరం ఇదే కాలంలో ఇది ?36.96 లక్షలు మాత్రమే. అంటే మొత్తం 3,906% వృద్ధి. అదే విధంగా, కంపెనీ నికర లాభం ?94.40 లక్షలు ఉండగా, గత సంవత్సరం ఇదే కాలంలో ఇది ?4.48 లక్షలు మాత్రమే ఉండేది, అంటే 2,007% పెరిగింది.

కంపెనీ యొక్క మెరుగైన ఆర్థిక పనితీరు దాని షేర్ ధరలో కూడా ప్రతిబింబిస్తోంది. గత నెలలో షేర్ ధర 35% పెరిగింది. అదనంగా, ట్రేడింగ్ వాల్యూమ్ కూడా పెరిగింది, ఇది స్టాక్ యొక్క సానుకూల దిశను సూచిస్తోంది.

## అమెజాన్ బజార్ లో వ్యాలెంటైన్స్ డే 'ప్యార్ బజార్'




బెంగుళూరు: వాలెంటైన్స్ డేని మరింత ప్రత్యేకం చేసుకోండి - మరింత అందుబాటు ధరలో Amazon.inలో కొత్త స్టోర్ ఫ్రంట్ అయిన అమెజాన్ బజార్లో పొందండి. ఈ స్టోర్ బజార్ ఫ్యాషన్, గృహాలంకరణ, వంటగది ఉత్పత్తులు మరియు ఫోన్ యాక్సెసరీల పై భారీ తగ్గింపులను ఆఫర్ చేస్తుంది. చక్కని రొమాంటిక్ డేట్ కు సొబగులు అద్దేందుకు మెరిసే జ్యువలరీ మొదలుకుని, మీ V-డే అలంకరణకు వ్యక్తిగత అభిరుచిని తెలియచెప్పే మనసును హత్తుకునే గృహాలంకరణ సామాగ్రి వరకు - మీరు ప్రేమించే వారితో కోరుకునే చక్కని వాలెంటైన్స్ డే కోం కావలసినవి అన్నీ అమెజాన్ బజార్ వారి ప్రత్యేకంగా రూపొందించిన ప్యార్ బజార్ విభాగంలో లభిస్తాయి, కేవలం రూ. 99తో ప్రారంభం అవుతాయి. అమెజాన్ బజార్తో, బడ్జెట్ను గురించి జాగ్రత్త వహించే షాపర్లు కూడా ఫ్రీ డెలివరీ, డెలివరీ లభించిన తర్వాత చెల్లింపు, ఇబ్బందులు లేని 5-రోజుల రిటర్న్ సౌకర్యాలను పొందవచ్చు. UPI చెల్లింపుల పై అదనంగా క్యాష్బ్యాక్ ఆఫర్లను కూడా మీరు పొందవచ్చు. "అమెజాన్లో, మా కస్టమర్ల కోసం మేము మరింత ఎక్కువ విలువను అందించేందుకు మార్గాలను నిరంతరం అన్వేషిస్తూ ఉంటాము. అమెజాన్ బజార్తో, అన్ని ఉత్పత్తుల పై భారీగా తగ్గింపు ధరలను అందించటం మాకు ఎంతో ఉత్కంఠను కలిగిస్తోంది. ప్రత్యేకమైన వ్యాలెంటైన్స్ డే కోసం మేము సెలక్షన్ను రూపొందించాము - ప్యార్ బజార్ - బడ్జెట్ గురించి జాగ్రత్త వహించే మా కస్టమర్ల కోసం. డ్రెస్లు, షర్ట్లు, జీన్స్, జ్యువలరీ, సాఫ్ట్ టాయ్స్, ఫోన్ యాక్సెసరీలు, మరియు అలంకరణ సామాగ్రి - ప్రతి కస్టమర్ కోసం ఏదో ఒకటి ఉన్నది. అవి నిజంగా బహుమతులను అందుబాటు ధరల్లో ఉండేట్లుగాను, వినోదభరితంగాను చేస్తాయి,"అని జహీద్ ఖాన్-డైరెక్టర్, సెంట్రల్ షాపింగ్ ఎక్స్పీరియన్స్, అమెజాన్ ఇండియా అన్నారు.

## 'నవనీత్ ఏఐ'ని పరిచయం చేసి న నవనీత్ ఎడ్యుకేషన్ లిమిటెడ్



ముంబై: విద్యా రంగంలో అగ్రగామిగా ఉన్న నవనీత్ ఎడ్యుకేషన్ లిమిటెడ్, ఉపాధ్యాయులకు జ్ఞానం మరియు వనరులను సులభంగా యాక్సెస్ చేయడానికి రూపొందించబడిన ఒక వినూత్న వేదిక అయిన నవనీత్ ఏఐని ప్రారంభించినట్లు ప్రకటించింది నవనీత్ విస్తృతమైన విద్యా సామగ్రి కేటలాగ్ను ఉపయోగించుకుని, నవనీత్ ఏఐ సాధనాలు క్విజ్లు, హోంవర్క్, పిపిటిలు, ఫ్లాష్కార్డ్లు, సారాంశాలు మరియు మరిన్నింటిని సృష్టించడానికి ఇంటరాక్టివ్, యూజర్-ఫ్రెండ్లీ ప్లాట్ఫామ్ను అందించడం ద్వారా ఉపాధ్యాయులు పాఠాలను మరింత సమర్థవంతంగా అందించడంలో సహాయపడతాయి. దశాబ్దాలుగా, భారతదేశం అంతటా ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ప్రసిద్ధ నవనీత్ డైజెస్ట్లు, సమగ్ర వర్క్బుక్లు, నవనీత్ 21 మోస్ట్ లైక్లీ క్వశ్చన్ సెట్లు, ప్రీ-ప్రైమరీ మరియు వివిధ పిల్లల పుస్తకాలు వంటి నవనీత్ యొక్క ప్రఖ్యాత విద్యా వనరులపై ఆధారపడుతున్నారు. నవనీత్ ఏఐ 50,000ం నవనీత్ వనరులపై ఆధారపడి ఉంటుంది మరియు తరగతులను మరింత ఆకర్షణీయంగా మరియు ప్రభావవంతంగా చేయడానికి ఇంటరాక్టివ్ అవుట్పుట్ను అందిస్తుంది. తరగతి గది అనుభవాలను మెరుగుపరచడానికి ఉపాధ్యాయులను శక్తివంతమైన సాధనంతో సన్నద్ధం చేయడం ద్వారా, నవనీత్ ఎడ్యుకేషన్ సాంప్రదాయ విద్యా వనరులను ఆధునిక సాంకేతికతతో అనుసంధానించడం లక్ష్యంగా పెట్టుకుంది. "నవనీత్ ఏఐతో మా లక్ష్యం అభ్యాస వనరులను నేటి విద్యావేత్తల అవసరాలకు మరింత అందుబాటులోకి తీసుకురావడం మరియు అనుకూలీకరించడం" అని నవనీత్ ఎడ్యుకేషన్ లిమిటెడ్ బ్రాండింగ్, మార్కెటింగ్ మరియు అమ్మకాల డైరెక్టర్ దేవీష్ మాట్లాడుతూ "విశ్వసనీయ కంటెంట్తో డిజిటల్ టెక్నాలజీని అనుసంధానించడం ద్వారా, యువ మనస్సులను ప్రేరేపించే వారి లక్ష్యంలో మేము ఉపాధ్యాయులకు మద్దతు ఇస్తున్నాము. సాంకేతిక పురోగతికి అనుగుణంగా ఉండటానికి మరియు అభివృద్ధి చెందుతున్న విద్యా డిమాండ్లను తీర్చడానికి మా నిబద్ధతను నవనీత్ ఏఐ సూచిస్తుందన్నారు.

## రెడ్ వెల్వెట్ మరియు గోల్డ్ హెయిర్ కేర్ వాలెంటైన్స్ డే స్పెషల్



సిరామిక్ ఫినిషింగ్లో బర్గుండి మరియు కాపర్ రెడ్ రిచ్ కలర్ కాంబినేషన్ ఇప్పుడు డైసన్ డెమో స్టోర్స్లో మరియు డైసన్.ఇన్లో అందుబాటులో ఉంది వాలెంటైన్స్ డేను దృష్టిలో ఉంచుకుని పరిమిత-ఎడిషన్గా డైసన్ విలాసవంతమైన రెడ్ వెల్వెట్ కలెక్షన్ను పరిచయం చేసింది. ఈ ప్రత్యేకమైన కలర్వే డైసన్ ఎయిర్ర్యాప్ ఐ.డి.™ మల్టీ-స్టైలర్ మరియు డైసన్ ఎయిర్స్ట్రెయిట్ ™ స్ట్రెయిట్నర్లో అందుబాటులో ఉంటుంది. కొత్త కలర్వే అనేది రిచ్ మరియు అధునాతన వర్ణం కాగా, ఇది అధునాతన సాంకేతికతను కాలాతీత స్టైల్ను మిళితం చేస్తూ, ఇది ప్రత్యేకమైన వ్యక్తికి సరైన బహుమతిగా చేస్తుంది. ఈ లోతైన, రిచ్ రెడ్ వెల్వెట్ వెల్వెట్ టెక్స్చర్లు, సిరామిక్స్ ఫినిషింగ్లతో సిగ్నేచర్ రిచ్నెస్ను, సంతృప్తతను సృష్టిస్తూ, పేర్కొంటున్నట్లుగానే చక్కగా ఉంటుంది. కలర్వే ప్రస్తుత శ్రేణికి కొత్త కోణాన్ని జోడిస్తూ, వినియోగదారులకు ప్రత్యేకమైన సౌందర్యాన్ని అందిస్తుంది. రెడ్ వెల్వెట్ కలెక్షన్ భారతదేశం అంతటా డైసన్.ఇన్ మరియు డైసన్ డెమో స్టోర్లలో అందుబాటులో ఉంది.

## టిసిఎస్ తో మస్కట్ క్లియరింగ్ మరియు డిపాజిటరీ భాగస్వామ్యం



మస్కట్ ఎ ముంబై : టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ , ఐటి సేవలు,కన్సల్టింగ్ మరియు వ్యాపార పరిష్కారాలలో గ్లోబల్ లీడర్, మస్కట్ క్లియరింగ్ అండ్ డిపాజిటరీ), ఒమన్ సెంట్రల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ డిపాజిటరీ వ్యవస్థను ఆధునీకరించడానికి ఒక ఒప్పందంపై సంతకం చేసింది. మస్కట్ క్లియరింగ్ అండ్ డిపాజిటరీ మార్కెట్ పార్టిసిపెంట్లందరికీ సమగ్ర క్లియరింగ్, సెటిల్మెంట్ & డిపాజిటరీ) సేవలను అందిస్తుంది. అత్యుత్తమ మస్కట్ క్లియరింగ్ అండ్ డిపాజిటరీ పరిష్కారాలను అందించడంతో పాటు,మస్కట్ క్లియరింగ్ అండ్ డిపాజిటరీ ఇప్పుడు టిసిఎస్ గ్లోబల్ నైపుణ్యం మరియు కొలేటరల్ మేనేజ్మెంట్, సెంట్రల్ కౌంటర్పార్టీ క్లియరింగ్ మరియు రిస్క్ మేనేజ్మెంట్ వంటి మార్కెట్కి కొత్త సేవలను అందించే సామర్థ్యం నుండి ప్రయోజనం పొందుతుంది. ఈ ఆధునికీకరణ చొరవలో భాగంగా క్వార్ట్జ్ నుండి పరిష్కారాలను అమలు చేయడానికి మస్కట్ క్లియరింగ్ అండ్ డిపాజిటరీ టిసిఎస్ తో సహకరిస్తుంది. టిసిఎ కస్టమర్ అనుభవాన్ని మార్చడానికి మరియు మస్కట్ క్లియరింగ్ అండ్ డిపాజిటరీ యొక్క పరివర్తన లక్ష్యాలను చేరుకోవడానికి దాని డిజిటల్ మరియు క్లౌడ్-ఎనేబుల్డ్ సొల్యూషన్లను కూడా అమలు చేస్తుంది. మస్కట్ క్లియరింగ్ & డిపాజిటరీ సిఈఓ మొహమ్మద్ అల్ అబ్రి మాట్లాడుతూ, "మిడిల్ ఈస్టర్న్ మరియు గ్లోబల్ మార్కెట్లలో అనేక అమలులతో ప్రపంచవ్యాప్తంగా మిషన్-క్రిటికల్ సొల్యూషన్లను అమలు చేయడంలో టిసిఎస్ అనుభవం ఉంది.

# సెన్సెక్స్ 1000 పాయింట్లు డౌన్

- 9 లక్షల కోట్లు ఆవిరి
- సెన్సెక్స్ వెయ్యి పాయింట్లకు పైగా నష్టపోయింది



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాల నేపథ్యంలో వరుసగా ఐదో రోజూ సూచీలు భారీ నష్టాలు ఎదుర్కొన్నాయి. స్టీల్, అల్యూమినియం దిగుమతులపై 25 శాతం టారిఫ్ విధిస్తానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొనడం, ఈ విషయంలో ఎలాంటి మినహాయింపులూ ఉండవన్న ప్రకటనలు వాణిజ్య యుద్ధ భయాలను తీవ్రతరం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లతో పాటు మన మార్కెట్లూ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. స్మాల్, మిడ్క్యాప్ స్టాక్స్లో సైతం అమ్మకాలు వెల్లువెత్తాయి. ఓ దశలో సెన్సెక్స్ 1200 పాయింట్ల మేర నష్టపోగా.. నిఫ్టీ 23వేల దిగువకు చేరింది.

**జీతం ఉంది.. మరి ప్లాన్ ఉందా బ్రో..!**

సెన్సెక్స్ ఉదయం 77,384.98 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 77,311.80) స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. తర్వాత నష్టాల్లోకి వెళ్లింది. ఉదయం ఓ మోస్తరు నష్టాల్లో ట్రేడయిన సెన్సెక్స్.. మధ్యాహ్నం తర్వాత భారీ నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 76,030.59 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 1018.20 పాయింట్ల నష్టంతో 76,293.60 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం ఇంట్రాడేలో 22,986.65 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 309.80 పాయింట్ల నష్టంతో 23,071.80 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 60 పైసలు మేర బలపడి 86.85 వద్ద ముగిసింది.

సెన్సెక్స్ 30 సూచీలో ఒక్క భారతీ ఎయిర్టెల్ మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. జొమాటో, టాటా స్టీల్, టాటా మోటార్స్, పవర్గ్రిడ్ కార్పొరేషన్, ఎల్అండ్టీ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.9 లక్షల కోట్లు ఆవిరై రూ.408 లక్షల కోట్లకు చేరింది. అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 76 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2932 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

**కారణాలు ఇవే..**

స్టీల్, అల్యూమినియంపై టారిఫ్ విధించడంతో పాటు రానున్న రెండ్రోజుల్లో తమపై సుంకాలు వేస్తున్న వారిపై ప్రతీకార సుంకాలు విధిస్తానంటూ ట్రంప్ చేస్తున్న వ్యాఖ్యలు వాణిజ్య భయాలను పెంచుతున్నాయి.

దేశీయ ఈక్విటీ మార్కెట్లో విదేశీ సంస్థాగత మదుపర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. ఫిబ్రవరి 10న కూడా రూ.2,463 వేల కోట్ల విలువైన షేర్లను విక్రయించారు.

దేశీయంగా రూపాయి మరింత బలహీన పడుతుండడం కూడా విదేశీ మదుపర్ల అమ్మకాలకు ప్రధాన కారణంగా నిలుస్తోందని విశ్లేషకులు చెబుతున్నారు. క్యూ3 ఫలితాలు సైతం మెప్పించకపోవడం ఇంకో కారణమని విశ్లేషిస్తున్నారు.

## 3వ ఒడిశా మైనింగ్ అండ్ ఇంఫ్రాస్ట్రక్చర్ ఇంటర్నేషనల్ ఎక్స్పో




భువనేశ్వర్: భారతదేశపు అతిపెద్ద మైనింగ్ మరియు ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రదర్శనకు భువనేశ్వర్ వేదిక కానుంది. మార్చి 6 నుంచి 9, 2025 వరకు ఒడిశా భువనేశ్వర్ బారాముండా గ్రౌండ్లో3వ ఒడిశా మైనింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇంటర్నేషనల్ ఎక్స్పోఘనంగా నిర్వహించనున్నారు . ఫ్యూచరెక్స్ ట్రేడ్ ఫెయిర్ అండ్ ఈవెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ప్రదర్శన కుపి హెచ్ డి చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ, స్కిల్ కౌన్సిల్ ఆఫ్ మైనింగ్ సెక్టార్సహా ఒడిశా అసెంబ్లీ ఆఫ్ స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ కో-ఆర్గనైజర్గా సహకరిస్తున్నాయి. అలాగే, ఎన్ జీ వోభాగ స్వామిగా హెల్ప్, ఇండి ట్రీ, నాలెడ్జ్ పార్టనర్గా అన్వేషి ఫౌండేషన్మద్దతు నిస్తున్నాయి. ఈ నాలుగు రోజుల భారత్తో పాటు ప్రపంచవ్యాప్తంగా మైనింగ్, నిర్మాణం, ఇన్ఫ్రాస్ట్రక్చర్ రంగాలకు చెందిన ప్రముఖ సంస్థలను ఒకే వేదికపైకి తీసుకు రానుంది. ఆవిష్కరణ, సహకారం, వ్యాపార అవకాశాలపై దృష్టి సారించిన ఈ ఎక్స్పో, ప్రదర్శనదారులు మరియు సందర్శకులకు విశేష విలువను అందించనుంది.

ఈ ఎక్స్పోలో అత్యాధునిక మైనింగ్ మెషినరీ, సాంకేతిక పరిష్కారాలు, సేవలు మరియు సరఫరా ఉత్పత్తులను ప్రదర్శించనున్నారు. ఈ కార్యక్రమంలో 250 కి పైగా సంస్థలు పాల్గొన నున్నాయి. ఈ ప్రదర్శనలోసానీ, ష్వింగ్ స్టెటర్, థైసెన్క్రూప్ ఇండస్ట్రీస్, కెవైబి కాంబాట్, టోర్సా క్రషర్, హాలిస్టోన్, ఎంబి క్రషర్, ఎక్యూపెజ్, ఓషన్ కన్వేయర్స్, సాక్షం కాస్టింగ్, త్రిశూల్ ట్రేడ్, టాటా హిటాచీ, దీపక్ ఫెర్టిలైజర్స్, గ్నూ స్టీల్ కాస్టింగ్, ఏ ఆర్ బి బేరింగ్స్, ఆర్గానోటెక్ ఎక్యూప్ మెంట్ వంటి పేరొందిన కంపెనీలు తమ అత్యాధునిక ఉత్పత్తులను ప్రదర్శించనున్నాయి.

ఈ ఏడాది ఎక్స్పోలోరష్యా, జర్మనీ, కొరియా, జపాన్, తైవాన్దేశాల నుండి అంతర్జాతీయ ప్రాతినిధ్యం భారీగా ఉండనుంది. ఈ దేశాల కంపెనీలు అత్యాధునిక మైనింగ్ పరికరాలు, పరిష్కారాలను ప్రదర్శించి, మైనింగ్ కార్య కలాపాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధిని మెరుగుపరిచే టెక్నాలజీలను ప్రవేశపెట్టనున్నాయి. అదనంగా, దేశవ్యాప్తంగా మరియు విదేశాల నుండి వాణిజ్య ప్రతినిధులు, కొనుగోలు సంస్థలు హాజరవుతారు, తద్వారా భారతీయ మరియు అంతర్జాతీయ సంస్థలకు నెట్వర్కింగ్, భాగస్వామ్య అవకాశాలు లభిస్తాయి.

భారతదేశంలోని ప్రధాన మైనింగ్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ రంగంలో ఉన్న రాష్ట్రాలుఒడిశా, ఛత్తీస్గఢ్, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, జారండ్, రాజస్థాన్, గుజరాత్, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, గోవాకూడా ఈ ఎక్స్పోలో పాల్గొననున్నాయి.

## మూడో తృతీయంలో ఐస్ మేక్ రిఫ్రిజరేషన్ ఆదాయ వృద్ధి 34%



హైదరాబాద్ : భారతదేశంలో వినూత్న శీతలీకరణ పరిష్కారాల యొక్క ప్రదాత మరియు 50 కి పైగా రకాల శీతలీకరణ పరికరాల యొక్క ప్రముఖ తయారీదారు అయిన ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్ , డిసెంబర్ 31, 2024 తో ముగిసిన మూడవ త్రైమాసికానికి దాని ఆడిట్ చేయని ఏకీకృత ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. బలమైన మార్కెట్ డిమాండ్ మరియు కార్యాచరణ సామర్థ్యాల కారణంగా కంపెనీ బలమైన ఆదాయ వృద్ధిని నివేదించింది.

కార్యకలాపాల నుండి వచ్చే ఆదాయం 34% పెరిగి రూ. 110.56 కోట్లకు చేరుకుంది. ఈబాఐటిడిఏ 6% పెరిగి రూ. 06.89 కోట్లకు చేరుకుంది. పన్నుకు ముందు లాభం ( రూ. 3.59 కోట్ల వద్ద ఉంది, మరియు నికర లాభం 39% మెరుగుపడి రూ.1.81 కోట్ల కు చేరుకుంది.

2025 ఆర్థిక సంవత్సరం మొదటి తొమ్మిది నెలల్లో, కార్యకలాపాల నుండి ఏకీకృత ఆదాయం 25% పెరిగి రూ. 299.17 కోట్ల కు చేరుకుంది. నికర లాభం రూ. 11.24 కోట్ల వద్ద ఉంది, ఇది 5% స్వల్ప తగ్గుదలను ప్రతిబింబిస్తుంది.

ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్ సిఎండి చంద్రకాంత్ పటేల్ మాట్లాడుతూ,"25 మూడో తృతీయంలో మా బలమైన 34% వార్షిక ఆదాయ వృద్ధి అధిక-నాణ్యత శీతలీకరణ పరిష్కారాలను అందించడం మరియు మా మార్కెట్ కార్య కలాపాలను విస్తరించడం పట్ల మా నిబద్ధతను నొక్కి చెబుతుంది.

పెరుగుతున్న కార్యాచరణ వ్యయాల కారణంగా లాభదాయ కతలో కొన్ని అడ్డంకులు ఎదుర్కొన్నప్పటికీ, స్థిరమైన పనితీరును పెంచడానికి మేము సామర్థ్య మెరుగుదలలు మరియు వ్యూహాత్మక వృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారిస్తూనే ఉన్నాము. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ. 500 కోట్ల ను మరియు 2027-28 ఆర్థిక సంవత్సరం నాటికి రూ. 1,000 కోట్ల మా ఆదాయ లక్ష్యాలను చేరుకోవడానికి మాకు సహాయపడుతుంది.

## గిల్ట్-ఫ్రీ బెంటో కేక్లను పరిచయం చేసిన యమ్మీ బీ



హైదరాబాద్ - అపరాధ రహిత ఆనందానికి అంకితమైన భారతదేశంలోని ప్రముఖ కేఫ్ చైన్ యమ్మీ బీ, వాలెంటైన్స్ డే కోసం తన ఉత్తేజకరమైన బెంటో కేక్ల లభ్యతను ప్రకటించింది. శుద్ధి చేసిన పిండి (మైదా), గ్లూటెన్ లేదా ప్రిజర్వేటివ్లు లేకుండా రూపొందించిన ఈ రుచికరమైన, ఒకే ఒక్క సర్వ్ కేక్లు ఇప్పుడు హైదరాబాద్లోని యమ్మీ బీ అవుట్లెట్లలో అందుబాటులో ఉన్నాయి.

జూబ్లీహిల్స్, కొండాపూర్, కోకాపేట్ మరియు కూకట్పల్లిలోని యమ్మీ బీ లొకేషన్లలో కస్టమర్లు ఈ ఆహ్లాదకరమైన క్రియేషన్లను ఆస్వాదించవచ్చు లేదా సౌకర్యవంతమైన డెలివరీ కోసం ఆన్లైన్లో ప్రీ-ఆర్డర్ చేయవచ్చు. "మా కస్టమర్ల అభివృద్ధి చెందుతున్న అభిరుచులను నిజంగా ప్రతిబింబించే ఉత్పత్తిని రూపొందించాలని మేము కోరుకుంటున్నాము" అని యమ్మీ బీ వ్యవస్థాపకుడు & CEO సందీప్ జంగాలా చెప్పారు. "మా బెంటో కేక్లతో, మేము వాలెంటైన్స్ డే కోసం సంతోషకరమైన ట్రీట్ను అందించడమే కాకుండా నాణ్యమైన పదార్థాలు మరియు వినూత్నమైన, ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాల పట్ల మా నిబద్ధతను బలోపేతం చేస్తున్నాము. ఇది రాజీ లేకుండా జీవితంలోని ప్రత్యేక క్షణాలను ఆస్వాదించడం" అని ఆయన అన్నారు.

బెంటో కేకులు ఇప్పుడు హైదరాబాద్లోని అన్ని యమ్మీ బీ అవుట్లెట్లలో అందుబాటులో ఉన్నాయి. కస్టమర్లు బ్రాండ్ వెబ్సైట్ ద్వారా ప్రీ-ఆర్డర్లను కూడా చేయవచ్చు మరియు డెలివరీ ప్లాట్ఫారమ్లను ఎంచుకోవచ్చు, క్లాసిక్ సెలబ్రేషన్ ట్రీట్లో ఈ తాజా టేక్కు సులభంగా యాక్సెస్ని నిర్ధారిస్తుంది.

## వివో ఇండియా సిఐఈటి -ఎన్ సీ ఈఆర్టి భాగస్వామ్యం




వినూత్న ప్రపంచ స్మార్ట్ఫోన్ బ్రాండ్ వివో , దాని ప్రధాన సిఎస్ఆర్ = కార్యక్రమం, వివోలెనైట్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ ఇనిషియేటివ్ కోసం సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ - ఐఐటి మద్రాస్ ప్రవర్తక్ టెక్నాలజీస్ ఫౌండేషన్ మరియు యుఎన్ గ్లోబల్ కాంపాక్ట్ నెట్వర్క్ ఇండియా (లతో వ్యూహాత్మక భాగస్వామ్యాలను ఏర్పరచుకుంది. ఈ సహకారాలు టిఐ ఇనిషియేటివ్ను మరింతగా పెంచడానికి సిద్ధంగా ఉన్నాయి. ఇది భారతదేశ యువతకు, ముఖ్యంగా 8-12 తరగతుల విద్యార్థులకు వినూత్న పరిష్కారాల ద్వారా ప్రపంచంలోని అత్యంత ముఖ్యమైన సామాజిక సవాళ్లను పరిష్కరించడానికి అవసరమైన వనరులు, మార్గదర్శకత్వం మరియు వేదికలను అందించడం ద్వారా వారికి సాధికారత కల్పించడంపై దృష్టి పెడుతుంది.

ఈ సంస్థలు కలిసి, యువ మనస్సులను శక్తివంతం చేయడం మరియు సృజనాత్మక సాంకేతికత ఆధారిత ఆలోచనలను అర్థవంతమైన సామాజిక మార్పుగా మార్చడం అనే చొరవ యొక్క లక్ష్యాన్ని విస్తృతం చేస్తాయి.

3వ ఎడిషన్ భారతదేశం అంతటా 8%-%12 తరగతుల విద్యార్థులకు అవకాశాన్ని అందించింది. మూడు దశల్లో నిర్వహించబడే ఈ కార్యక్రమం, సాఫ్ట్వేర్-టెక్ ఇన్నోవేషన్స్, వ్యవసాయం & వాతావరణ మార్పు, మరియు కమ్యూనిటీ డెవలప్మెంట్ ఇన్నోవేషన్స్ వంటి కీలక రంగాలలో వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి యువ మనస్సులను ప్రోత్సహిస్తుంది.

చివరి దశలో, టాప్ 10 ఆలోచనలలో పాల్గొనేవారు పరిశ్రమ వర్క్షాప్లకు హాజరవుతారు మరియు ఐఐటి ఎం ప్రవర్తక్ టెక్నాలజీస్ ఫౌండేషన్ నుండి విశిష్ట విషయ నిపుణుల నుండి మార్గదర్శక సెషన్లను స్వీకరిస్తారు, వారి నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటారు. వారు జూన్ 2025లో న్యూఢిల్లీలో జరిగే గ్రాండ్ ఫినాలేలో వారి తుది నమూనాలను ప్రదర్శిస్తారు. ఈ చొరవలో పాల్గొనేవారు మొత్తం =ం.35 లక్షల వరకు స్కాలర్షిప్లు మరియు రివార్డులను గెలుచుకునే అవకాశం ఉంటుంది.

## కానన్ ఇండియా ఐ కెన్ విత్ కానన్ ప్రచారం

Canon

ప్రముఖ డిజిటల్ ఇమేజింగ్ కంపెనీలలో ఒకటైన కానన్ ఇండియా, కానన్ ఉత్పత్తులు, పరిష్కారాలు మరియు చొరవల యొక్క పరివర్తన ప్రభావాన్ని జరుపుకునే దాని తాజా ప్రచారాన్ని 'ఐ కెన్ విత్ కానన్'ప్రారంభించింది. కానన్ యొక్క సాంకేతికత, సేవ మరియు సంస్కృతి అసాధారణ ఫలితాలను సాధించడానికి వ్యక్తులు, వ్యాపారాలు మరియు సంఘాలను ఎలా శక్తివంతం చేస్తుందో స్ఫూర్తిదాయకమైన నిజ జీవిత కథలను కొత్త ప్రచారం ప్రదర్శిస్తుంది.

ఈ ప్రచారం దాని వాటాదారులతో అర్థవంతమైన సంబంధాలను పెంపొందించడంలో మరియు బ్రాండ్ సాంకేతిక నాయకుడిగా మాత్రమే కాకుండా దాని కస్టమర్లు, ఉద్యోగులు మరియు సమాజం కోసం పురోగతిలో భాగస్వామిగా కూడా వారసత్వాన్ని ఎలా నిర్మించిందో కానన్ యొక్క అచంచలమైన నిబద్ధతను నిజంగా ప్రతిబింబిస్తుంది. వినియోగదారులు, ఎస్ఎంఈ లు, ఎంటర్ప్రైజ్లు, ప్రభుత్వం మరియు సామాజిక రంగాలలో దాని ప్రభావాన్ని హైలైట్ చేసే కథనాలతో విస్తృత ప్రేక్షకులను ఆకర్షిస్తూ, ఈ ప్రచారం సాధారణ క్షణాలను అసాధారణ అవకాశాలుగా మార్చడానికి అంకితమైన విశ్వసనీయ భాగస్వామిగా కానన్ స్థానాన్ని బలోపేతం చేస్తుంది, ఐ కెన్ విత్ కానన్స్ఫూర్తిని కలిగి ఉంది.

ప్రచార ప్రారంభం గురించి , కానన్ ఇండియా అధ్యక్షుడు & సిఈఓ తోషియాకి నోమురా ఇలా అన్నారు, "రెండు దశాబ్దాలకు పైగా, ఆనన్ ఇండియా దేశవ్యాప్తంగా లెక్కలేనన్ని విజయగాథలకు కేంద్రంగా ఉంది. ఐ కెన్ విత్ కానన్ పరిష్కారాలు వ్యక్తులు మరియు వ్యాపారాలు వారి పూర్తి సామర్థ్యాన్ని అన్లాక్ చేయడానికి ఎలా సాధికారత కల్పించాయో చూపిస్తుంది. ఈ ప్రచారంలో ప్రదర్శించబడిన ప్రతి కథనం మా ఉత్పత్తులు మరియు సేవల ద్వారా శ్రేష్ఠత, ఆవిష్కరణ మరియు కనెక్షన్ను ప్రారంభించడానికి మా నిబద్ధతకు నిదర్శనం." అన్నారు.

## నథింగ్ ఫోన్ ((3ఏ) సిరీస్ మేడ్ ఇన్ ఇండియా




న్యూఢిల్లీ - లండన్ కేంద్రంగా ఉన్న నథింగ్ సంస్థ భారత్లో తయారు చేసిన తన సరికొత్త సృజనాత్మక స్మార్ట్ఫోన్ నథింగ్ ఫోన్ (3ఏ) సిరీస్ను ప్రకటించింది. భారత్లోని గొప్ప తయారీ వ్యవస్థను అందిపుచ్చుకోవాలన్న కంపెనీ నిబద్ధత, స్థానిక ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడి, సాంకేతిక ఆవిష్కరణలకు చేయూత ఇవ్వాలన్న కంపెనీ విధానాలకు ఇది అనుగుణంగా నిలుస్తోంది. ఉద్యోగ కల్పనలో నథింగ్ గణనీయమైన చేయూత అందిస్తోంది. (3ఏ) ఫోన్ సిరీస్ తయారవుతున్న చెన్నై ఫ్యాక్టరీలో 500లకు ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఇందులో 95% మంది మహిళలే. స్థానికంగా తయారు చేయాలన్న బ్రాండ్ నిబద్ధతకు అనుగుణంగా నథింగ్ ఫోన్ (3ఏ) సిరీస్ ఉత్పత్తిలో ఈ కేంద్రం కీలకంగా నిలుస్తోంది. భారత్లో నథింగ్ బలోపేతమవుతున్న కొద్ది దాని స్థానిక శ్రామిక శక్తి విస్తరిస్తూ, "మేక్ ఇన్ ఇండియా' కు అనుగుణంగా మరింత బలోపేతమవుతుంది.

భారత్ మార్కెట్పై నిబద్ధతకు అనుగుణంగా ఆఫ్టర్-సేల్స్-సపోర్టు నెట్వర్క్ బలోపేతాన్ని నథింగ్ కొనసాగిస్తోంది. ఐదు ప్రయారిటీ డెస్కులు, 300 మల్టీ బ్రాండ్ సర్వీస్ సెంటర్లతో పాటు బెంగళూరు, ఢిల్లీ, ముంబయి, హైదరాబాద్, చెన్నైలో ఐదు ప్రత్యేక సర్వీసు సెంటర్లను సంస్థ ఇప్పుడు నిర్వహిస్తోంది. గతేడాది ప్రారంభంలో 2,000గా ఉన్న నథింగ్ రిటెయిల్ ఇప్పుడు 7,000 స్టోర్స్కు విస్తరించి, భారతీయ స్మార్ట్ఫోన్ రంగంలో తన కీలకభూమికను మరింత బలోపేతం చేసుకుంది.

## కాప్స్టన్ సర్వీసెస్ లిమిటెడ్ ఆర్థిక ఫలితాలు

KAPSTON SERVICES LIMITED

హైదరాబాద్, : ఎండ్-టు-ఎండ్ మ్యాన్పవర్ సొల్యూషన్స్ ప్రొవైడర్ అయిన కాప్స్టన్ సర్వీసెస్ లిమిటెడ్, డిసెంబర్ 31, 2024 తో ముగిసిన 25 మూడో త్రైమాసికాని కి తన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. మూడో త్రైమాసికం 25లో మొత్తం ఆదాయం రూ. 182.41 కోట్లుగా ఉంది, ఇది 24 మూడో త్రైమాసిక్లో రూ. 137.47 కోట్లతో పోలిస్తే, 32.69% పెరిగింది ఈబిఐటిడిఏ రూ. 8.34 కోట్లుగా ఉంది, ఇది 24 మూడో త్రైమాసికాని లో రూ. 5.88 కోట్లతో పోలిస్తేబీ 41.84% వృద్ధిని నమోదు చేసింది. పాట్ రూ.4.53 కోట్లుగా ఉంది, ఇది రూ. 2.69 కోట్లు, ఇది 68.40% పెరిగింది.

ఫలితాలపై మేనేజింగ్ డైరెక్టర్ శ్రీకాంత్ కోడాలి మాట్లాడుతూ, "మంచి సంఖ్యలను ప్రకటించడం మాకు సంతోషంగా ఉంది. కార్యకలాపాల స్థాయి పెరుగుదల మరియు కొత్త భౌగోళిక ప్రాంతాల నుండి పెరుగుతున్న సహకారాల కారణంగా వృద్ధి మెరుగుపడింది. త్రైమాసికంలో మరియు గత తొమ్మిది నెలల్లో మా క్లయింట్ చేరిక బలంగా ఉంది మరియు మేము మా ప్రస్తుత క్లయింట్లకు మార్క్యూ క్లయింట్లను జోడిస్తూనే ఉన్నాము. దేశం అంతటా విస్తరించాలనే మా ప్రయత్నం కొనసాగుతుందని మరియు కొత్త భౌగోళిక ప్రాంతాలలో విస్తరించడంలో నిరంతర పెట్టుబడి యొక్క అదే వ్యూహాన్ని అవలంబిస్తామని, కంపెనీ లాభదాయకతపై గొప్ప దృష్టితో ఏకీకృతం చేసి మళ్ళీ విస్తరిస్తుందని చెప్పారు.

## కొత్త ఎస్ 1000 ఆర్ఆర్ విడుదల చేసిన బిఎం డబ్ల్యూ మోటోరాడ్ ఇండియా




ఆటో ఎక్స్పో 2025 లో రెండవ రోజు కొత్త ఎస్ 1000 ఆర్ఆర్ బిఎం డబ్ల్యూ నుం విడుదల చేసింది . అత్యంత ప్రజాదరణ పొందిన ఈ సూపర్ స్పోర్ట్ బైక్ పూర్తిగా బిల్ట్-అప్ యూనిట్గా దేశంలో అందుబాటులో ఉంటుంది. బుకింగ్లు బిఎం డబ్ల్యూ మోటోరాడ్ డీలర్ నెట్వర్క్ వ్యాప్తంగా ప్రారంభం కాగా, డెలివరీలు ఏప్రియల్ 2025 నుంచి ప్రారంభమవుతాయి. విక్రమ్ పవా, ప్రెసిడెంట్ మరియు సిఈఓ బిఎం డబ్ల్యూ గ్రూప్ ఇండియా మాట్లాడుతూ, "కొత్త బిఎం డబ్ల్యూ ఎస్ 1000 ఆర్ ఆర్ అభివృద్ధి మరియు విజయం కోసం దాని అగ్రస్థానాన్ని కాపాడుకునేందుకు అంతులేని కృషిని కొనసాగిస్తోంది.

తదుపరి థ్రిల్ కోసం వేచి చూస్తున్న రేసింగ్ ఔత్సాహికులకు ఇది మరింత ఇష్టమవుతుంది. కొత్త బిఎం డబ్ల్యూ ఎస్ 1000 ఆర్ ఆర్ మరింత ఎక్కువ ట్రాక్ పనితీరుతో సూపర్బైక్ చిహ్నం. స్పోర్టి ఆకాంక్షలు మరియు బిఎం డబ్ల్యూ డీఎన్ఏపై బిఎం డబ్ల్యూ ఎస్ మోటోరాడ్ మరోసారి దృష్టి సారించి, మంచిని మరింత మెరుగ్గా చేస్తుంది.

## జేఈఈ మెయిన్ మొదటి సెషన్ ఫలితాల్లో సత్తా చాటిన తెలంగాణ విద్యార్థి

తెలంగాణబ్యూరో: దేశవ్యాప్తంగా వివిధ ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీల్లో బీఈ/ బీటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జేఈఈ (మెయిన్) తొలి సెషన్ ఫలితాలు విడుదలయ్యారు. మంళవారం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఈ ఫలితాలను విడుదల చేసింది. విద్యార్థులు సాధించిన పర్సంటైల్ స్కోర్ తో ఫలితాలు రిలీజ్ చేశారు. దేశవ్యాప్తంగా జనవరి 22 నుంచి 29 వరకు జరిగిన జేఈఈ మెయిన్ పరీక్షలకు 9 లక్షల మంది హాజరయ్యారు. విద్యార్థులు తమ స్కోర్ కార్డును తమ అప్లికేషన్ నంబర్, పాస్ వర్డ్, క్యాప్చా కోడ్ ఎంటర్ చేసి డౌన్ లోడ్ చేసుకోవచ్చు. ఈ ఫలితాల్లో 14 మంది విద్యార్థులు 100 పర్సంటైల్ స్కోర్ తో సత్తా చాటారు. వీరిలో తెలంగాణ నుంచి బాని బ్రత మాజీ , ఏపీ నుంచి సాయి మనోజ్ఞ ( ఉన్నారు. జేఈఈ మెయిన్ పరీక్షలకు దేశవ్యాప్తంగా 13,11,544 మంది రిజిస్టర్ చేసుకున్నారు. ఇందులో 4,43,622 బాలికలు, 8,67,920 మంది బాలురు, 2 థర్డ్ జెండర్ విద్యార్థులు ఉన్నారు. మొత్తం 12,58,136 మంది పరీక్షలకు హాజరుకాగా ఇందులో బాలికలు 4,24,810 మంది, బాలురు 8,33,325 మంది థర్డ్ జెండర్ 1 పరీక్షలు రాశారు.

**ఏప్రిల్ 1 నుంచి రెండో సెషన్:**
ఏప్రిల్ 1 నుంచి 8 వరకు జేఈఈ మెయిన్ రెండో సెషన్ పరీక్షలు జరగనున్నాయి. మొదటి విడత పరీక్షల్లో సాధించిన స్కోరుతో సంతృప్తి చెందని వారు రెండో విడత పరీక్షలు రాస్తుంటారు. ఈ రెండు విడతల్లో సాధించిన ఉత్తమ స్కోర్ ఎవిద్యార్థులకు ర్యాంకులు కేటాయిస్తారు.

**100 పర్సంటైల్ సాధించిన 14 మంది విద్యార్థులు:** 1.ఆయుష్ సింఘాల్ (రాజస్థాన్), 2.కుశగ్ర గుప్త (కర్ణాటక), 3.దక్ష్ (ఢిల్లీ ఎన్ సీటీ)), 4.హర్ష్ ఝా (ఢిల్లీ ఎన్ సీటీ), 5.రజిత్ గుప్తా (రాజస్థాన్), 6.శ్రేయస్ లోహియా (ఉత్తర ప్రదేశ్)
7.సాక్షం జిందాల్ (రాజస్థాన్), 8.సౌరవ్ (ఉత్తర ప్రదేశ్), 9.విశాద్ జైన్ (మహరాష్ట్ర) 10.అర్ణవ్ సింగ్ (రాజస్థాన్), 11.శివన్ వికాస్ తోష్నివాల్ (గుజరాత్), 12. సాయి మనోజ్ఞ గుత్తికొండ (ఆంధ్రప్రదేశ్), 13.ఓం ప్రకాశ్ బెహెరా (రాజస్థాన్), 14. బని బ్రతా మాజీ (తెలంగాణ).




# ఇంధన పరివర్తన నిర్ణయం ప్రపంచ గేమ్ ఛేంజర్

- ఏఐ ప్రయోజనాలను అందరితో పంచుకోవాలి
- లక్షలాది మంది జీవితాల వికాసానికి ఏఐ
- పక్షపాతం లేని ఏఐని అభివృద్ధి చేద్దాం
- ప్రపంచ సుస్థిరతపై భారత్కు నిబద్ధత ఉంది
- మూడో అతిపెద్ద సౌరశక్తిని ఉత్పత్తి చేసే దేశంగా నిలిచాం

ఫ్రాన్స్ :'21వ శతాబ్దం భారత్దేనని ప్రపంచంలోని నిపుణులు చెబుతున్నారు. భారత్ తన సొంత వృద్ధినే కాకుండా.. ప్రపంచ వృద్ధి రేటును నడిపిస్తోంది. మన ఇంధన రంగం కూడా ఇందులో ప్రధాన పాత్ర పోషిస్తుంది. వనరులు, మేథోసంపత్తి, ఆర్థిక బలం, రాజకీయ స్థిరత్వం, ప్రపంచ సుస్థిరతపై భారత్కు నిబద్ధత ఉన్నాయి. సౌర ఉత్పత్తి సామర్థ్యాన్ని రెండింతలు చేసి.. మూడో అతిపెద్ద సౌరశక్తిని ఉత్పత్తి చేసే దేశంగా నిలిచాం. మన శిలాజేతర ఇంధన శక్తి మూడు రెట్లు పెరిగింది. పారిస్ జీ20 ఒప్పంద లక్ష్యాలను చేరుకున్న మొదటి దేశం భారత్. రానున్న రెండు దశాబ్దాలు భారతదేశానికి అత్యంత కీలకం. మరో ఐదేళ్లలో ముఖ్యమైన మైలురాళ్లను దాటబోతున్నాం. 2030 నాటికి నికర జీరో కర్బన ఉద్గార లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం. అంతేకాక.. ఏటా 5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం' అని ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రస్తుతం ఫ్రాన్స్ పర్యటనలో ఉన్నారు. ఇవాళ పారిస్లో జరుగుతున్న ఏఐ శిఖరాగ్ర సమావేశంలో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుల్ మెక్రాన్తో కలిసి ప్రధాని మోదీ అధ్యక్షత వహించిన ఆయన..ఈ సమావేశంలో పలు విషయాల గురించి ప్రసంగించారు. మానవుల దైనందిన జీవితాల్లో కృత్రిమ మేధస్సు ఎలా కీలక పాత్ర పోషిస్తుందనే దాని గురించి విస్తృతంగా చర్చించారు. ఏఐ ప్రయోజనాలను అందరితో పంచుకోవాలని చెబుతూనే.. కృత్రిమ మేధస్సు పక్షపాతం చూపించే గురించి కూడా హెచ్చరించారు.

భారతదేశ ఇంధన పరివర్తన నిర్ణయం కేవలం జాతీయ ప్రయత్నం మాత్రమే కాదు, ప్రపంచ గేమ్ ఛేంజర్ అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఇది ప్రపంచ ఇంధన భవిష్యత్తును మారుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ 2030 నాటికి భారతదేశం 5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ను ఉత్పత్తి చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించారు. మంగళవారం ఇండియా ఎనర్జీ వీక్ 2025 కార్యక్రమాన్ని వర్చువల్గా ప్రారంభించిన క్రమంలో.. దేశం కొత్త ఇంధన భవిష్యత్తు ప్రణాళికలను ప్రకటించారు. ఈ క్రమంలో 2030 నాటికి 500 జిడబ్ల్యూ పునరుత్పాదక శక్తి సామర్థ్యాన్ని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో రాబోయే రెండు దశాబ్దాలు భారతదేశం వృద్ధికి చాలా కీలకమన్నారు. ఈ దశాబ్దాలలో ఎంతో ప్రగతిని సాధిస్తామని మోదీ అన్నారు.

**లక్ష్యాన్ని సాధించేందుకు..**
ఇదే సమయంలో భారత రైల్వేలు 2030 నాటికి జీరో కార్బన్ ఉద్గారాల లక్ష్యాన్ని సాధించేందుకు కట్టుబడి ఉన్నాయన్నారు. అదనంగా ఏటా 5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద సౌర విద్యుత్ ఉత్పత్తి దేశంగా ఉంది. ఈ క్రమంలో శిలాజేతర ఇంధన శక్తి సామర్థ్యాన్ని మూడు రెట్లు పెంచినట్లు ప్రధాని గుర్తు చేశారు. ఈ క్రమంలో ఇథనాల్ మిశ్రమ వినియోగం 19 శాతం పెరిగిందని, 2025 నాటికి 20 శాతం లక్ష్యంగా పెట్టుకున్నట్లు మోదీ చెప్పారు.

**వేగవంతమైన వృద్ధి..**
ఈ క్రమంలో ఇండియా బయోఫ్యూయల్ విభాగంలో 500 మిలియన్ మెట్రిక్ టన్నుల ఫీడ్బాక్ మద్దతుతో వేగవంతమైన వృద్ధిని సాధించగలదని మోదీ ధీమా వ్యక్తం చేశారు. G20 అధ్యక్షత వహించిన సమయంలో గ్లోబల్ బయోఫ్యూయల్ అలయన్స్ స్థాపించారు. ఇప్పటివరకు 28 దేశాలు, 12 అంతర్జాతీయ సంస్థలు దీనిలో చేరాయి. ఈ నేపథ్యంలో భారతదేశం తన హైడ్రోకార్బన్ వనరులను మరింత సద్వినియోగం చేసుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు మోదీ. భారతదేశం గ్యాస్ మౌలిక సదుపాయాలను వేగంగా విస్తరిస్తూ, సహజ వాయువు రంగంలో అధిక శాతం వాటా పొందేందుకు ప్రయత్నాలు చేస్తోందని మోదీ అన్నారు.

**కొత్త నిర్ణయాలు**
ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలో నాలుగో అతిపెద్ద శుద్ధి కేంద్రంగా ఉంది. ఈ క్రమంలో ప్రధానమంత్రి 21వ శతాబ్దం భారతదేశం శతాబ్దంగా మారుతుందన్న వాదనను పునరుద్ధరించారు ప్రధాని. ఈ నేపథ్యంలో భారతదేశం సొంత వృద్ధిని మాత్రమే కాదు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కూడా నడిపించడంలో కీలక పాత్ర పోషించనుందన్నారు. శక్తి రంగంలో తీసుకుంటున్న కొత్త నిర్ణయాలు, పునరుత్పాదక శక్తి, గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి రంగాలలో పునర్నిర్మాణం ద్వారా ప్రపంచ ఇంధన వాణిజ్యంలో భారత్ కీలక పాత్ర పోషించడానికి అవకాశం ఉందన్నారు మోదీ. ఈ క్రమంలో భారత్ ఇంధన పరివర్తన ప్రపంచ స్థాయిలో కొత్త మార్గాలను నిర్మిస్తుందన్నారు. ఏఐ అపూర్వమైన స్థాయిలో వేగంతో అభివృద్ధి చెందుతోంది. దీనిని మరింత వేగంగా అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి' అని మోదీ అన్నారు. సరిహద్దుల్లో కూడా లోతైన పరస్పర ఆధారపడటం ఉంది. అందువల్ల, మన ఉమ్మడి విలువలను ప్రతిబింబించే పాలన, ప్రమాణాలను స్థాపించడానికి, నష్టాలను పరిష్కరించడానికి, సమిష్టి ప్రపంచ ప్రయత్నాలు అవసరమని ప్రధాని మోదీ అన్నారు. కానీ పాలన అంటే కేవలం విభేదాలను, పోటీలను నిర్వహించడం మాత్రమే కాదు. ఇలాంటి ఆవిష్కరణలను ప్రోత్సహించడం, ప్రపంచ మంచి కోసం దానిని వర్తింపజేయడం గురించి కూడా. కాబట్టి, మనం ఆవిష్కరణ, పాలన గురించి లోతుగా ఆలోచించి బహిరంగంగా చర్చించాలన్నారు ప్రధాని మోదీ ఏఐ ఇప్పటికే మన ఆర్థిక వ్యవస్థను,



భద్రతను, చివరికి మన సమాజాన్ని కూడా పునర్నిర్మిస్తోంది' అని ప్రధానమంత్రి అన్నారు. ఈ శతాబ్దంలో మానవాళికి ఏఐ కోడ్ను రాస్తోంది. "మనం నమ్మకం, పారదర్శకతను పెంచే ఓపెన్ సోర్స్ వ్యవస్థలను అభివృద్ధి చేయాలి. మనం ఎటువంటి పక్షపాతం లేకుండా నాణ్యమైన డేటా సెంటర్లను నిర్మించాలి. మనం టెక్నాలజీని ప్రజాస్వామ్యీకరించాలని ప్రధాని మోదీ అభిప్రాయపడ్డారు. ఏఐ సానుకూల సామర్థ్యం ఖచ్చితంగా అద్భుతమైనది. అయితే, ఇందులో మనం జాగ్రత్తగా ఆలోచించాల్సిన అనేక పక్షపాతాలు ఉన్నాయి. అందుకే ఈ శిఖరాగ్ర సమావేశాన్ని నిర్వహించి, ఆహ్వానించినందుకు స్నేహితుడు అధ్యక్షుడు మాక్రాన్కు కృతజ్ఞుడనని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

**పక్షపాతం లేని ఏఐని అభివృద్ధి చేద్దాం**
"మనమంతా మన వనరులను, ప్రతిభను ఒకచోట చేర్చుకోవాలని ప్రధాని మోదీ ఏఐ సమ్మిట్లో వెల్లడించారు. నమ్మకమైన, పారదర్శకతను పెంపొందించే ఓపెన్ సోర్స్ వ్యవస్థలను అభివృద్ధి చేయాలని.. పక్షపాతం లేని నాణ్యమైన డేటాసెట్లను అభివృద్ధి చేసి ప్రపంచానికి ప్రయోజనం చేకూర్చాలని అన్నారు. AI అనేది ప్రజలే కేంద్రీకృతంగా పని చేసేలా ఉండాలి. సైబర్ భద్రత, తప్పుడు సమాచారం, నకిలీలకు సంబంధించిన ఆందోళనలను మనమే పరిష్కరించాలి" అని తెలిపారు.

**లక్షలాది జీవిత్ాలను మార్చేది ఏఐ:**
ప్రధానమంత్రి మోదీ ఏఐ లక్షలాది మంది జీవితాలను మార్చడానికి ఎలా సహాయపడుతుందో ఏఐ శిఖరాగ్ర సదస్సులో వివరంగా చెప్పారు. ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం ఇలా మరిన్ని రంగాలకు కృత్రిమ మేధ విస్తరణ చేయవచ్చని ఆయన అన్నారు. స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సులభంగా, వేగంగా చేరుకునే ప్రపంచాన్ని సృష్టించడంలో కూడా AI తప్పక సహాయపడుతుందని ఉద్ఘాటించారు.









## ఉక్రెయిన్ ఏదొక రోజు రష్యాలో భాగం కావొచ్చు

### అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలు



రష్యా- ఉక్రెయిన్ల మధ్య యుద్ధాన్ని ఆపేస్తానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటికే పలుమార్లు పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో ఉక్రెయిన్ ఏదొకరోజు రష్యా లో భాగం కావొచ్చు.. కాకపోవచ్చు అని పేర్కొన్నారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.'వారు (రష్యా- ఉక్రెయిన్లను ఉద్దేశిస్తూ) ఒప్పందం చేసుకోవచ్చు.. చేసుకోకపోవచ్చు. ఉక్రెయిన్లు రష్యన్లు కావొచ్చు.. కాకపోవచ్చు' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈసందర్భంగా ఉక్రెయిన్తో 500 మిలియన్ డాలర్ల డీల్తో పాటు అరుదైన ఖనిజాల వినియోగం అంశాన్ని ఆయన పునరుద్ఘాటించారు. ఈ పోరాటాన్ని ఆపేందుకు ప్రయత్నిస్తున్న తన రాయబారి కీత్ కెల్లాగ్ను త్వరలో కీవ్కు పంపనున్నట్లు ఆయన వెల్లడించారు. ఇక, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ వచ్చేవారం మ్యూనిచ్లో జెలెన్స్కీతో భేటీ అవుతారని అక్కడి అధికారి తెలిపారు.


దాదాపు మూడేళ్లుగా ఉక్రెయిన్- రష్యాల మధ్య యుద్ధం కొనసాగుతుంది. అయినా ఎక్కడా ముగింపుఛాయలు కనిపించడం లేదు. ఈక్రమంలో అధికారంలోకి వచ్చిన ట్రంప్.. తాను యుద్ధాన్ని ఆపేస్తానని పలుమార్లు పేర్కొన్నారు. అందులోభాగంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ , రష్యా అధ్యక్షుడు పుతిన్లు శాంతి చర్చలకు రావాలని పిలుపునిచ్చారు. రష్యా చర్చలకు వచ్చేందుకు నిరాకరిస్తే.. ఆంక్షలు విధిస్తానంటూ హెచ్చరికలు సైతం చేశారు.

ఇదిలాఉండగా.. ఇటీవల పుతిన్తో తాను ఫోన్లో మాట్లాడానని ట్రంప్ స్వయంగా తెలిపారు. యుద్ధం కారణంగా అమాయక ప్రజలు చనిపోవడం ఆపాలని పుతిన్ కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు.. ఉక్రెయిన్కు అమెరికా చేస్తున్న సాయానికి.. 500 మిలియన్ డాలర్ల డీల్ను ప్రతిపాదించగా, దీనికి వారు సైతం అంగీకరించారన్నారు. ఈ డీల్లో భాగంగా కీవ్ అధీనంలోని అరుదైన ఖనిజాలను అమెరికాకు ఇవ్వాల్సి ఉంటుంది. వీటితోపాటు గ్యాస్ను కూడా సరఫరా చేయాల్సివస్తుంది. తమకు ఖనిజాలు లభిస్తే.. ఆ దేశానికి అవసరమైన వాటిని అందిస్తామన్నారు.

## బలహీనంగా ఉంటే భవిష్యత్తు తెలియదు

### అంతర్జాతీయ క్రమబద్ధత, శాంతి సాధ్యం కాదు

### కేంద్రమంత్రి రాజ్నాథ్ సింగ్ వ్యాఖ్యలు



బెంగళూరు: అభివృద్ధి చెందుతున్న ప్రపంచ భద్రత, వినూత్న విధానాలు, బలమైన భాగస్వామ్యాలకు దారితీస్తాయని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఏరో ఇండియా 2025లో భాగంగా బెంగళూరులో ఏర్పాటుచేసిన 'బ్రిడ్జ్' కాన్క్లేవ్లో పాల్గొన్న ఆయన రక్షణ సామర్థ్యాల గురించి మాట్లాడారు. "నానాటికీ ప్రపంచంలో సంఘర్షణలు పెరిగిపోతున్నాయి. భవిష్యత్తులో ఏం జరుగుతుందో తెలియడం లేదు. కొత్తగా ఆయుధీకరణ, అభి వృద్ధి చెందిన సాంకేతికత ఇలా ఎన్నో అంశాలు ప్రపంచాన్ని బలహీన పరుస్తున్నా యి. ప్రపంచ భద్రత వినూత్న విధానాలు, బలమైన భాగస్వామ్యాలకు దారి తీస్తుందని నా ప్రగాఢ విశ్వాసం. శాంతిని పునరుద్ధరించేందుకు భారత్ ఎప్పుడూ ప్రయత్నిస్తూనే ఉంటుంది" అని రాజ్నాథ్ సింగ్ అన్నారు. "బలహీనంగా ఉంటే అంతర్జాతీయ క్రమబద్ధత, శాంతి సాధ్యం కాదు. కాబట్టి రక్షణ సామర్థ్యాలను పెంపొందించుకుంటున్నాం. మరింత మార్పును తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నాం. హిందూ మహాసముద్రం ప్రాంతంలో మేమంతా సాగర్ (సెక్యూరిటీ అండ్ గ్రోత్ ఫర్ ఆల్ ఇన్ ద రీజియన్) విధానాన్ని అనుసరిస్తున్నాం. మారిటైం సెక్యూరిటీ, ఆర్థికవృద్ధి, బ్లూ ఎకానమీపై దృష్టిసారించాం. మా నిబద్ధతకు బ్రిడ్జ్ ఓ ఉదాహరణ. ప్రస్తుతం రక్షణరంగంలో అభివృద్ధి, పరిశోధనలకు భారత్ గ్లోబల్ హబ్గా మారడం శుభపరిణామం. ఇది మన సామర్థ్యాలకు, ఆకాంక్షలకు నిదర్శనం" అని పేర్కొన్నారు.

## మీ చర్యలు సైనిక ఘర్షణకు దారితీస్తాయి

### అమెరికాకు ఉత్తర కొరియా హెచ్చరిక

### ఊహించని పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆగ్రహం



వాషింగ్టన్ : కొరియా ద్వీపకల్పంలో తీవ్ర ఉద్రిక్తతలకు కారణమయ్యేలా అమెరికా వ్యవహరిస్తోందని ఉత్తర కొరియా తీవ్రస్థాయిలో ఆరోపించింది. దక్షిణ కొరియాలో బూసాన్ రేవులో అమెరికా అణ్వాయుధ జలాంతర్గామిని నిలపడం అత్యంత ప్రమాదకరమని పేర్కొంది. తమ జాతీయ భద్రతకు వాషింగ్టన్ తీవ్రమైన ముప్పుగా కనిపిస్తోందని ప్యాంగ్యాంగ్ ఆరోపించింది. ఈమేరకు కేసీఎన్ఏ న్యూస్ ఏజెన్సీ ఉత్తర కొరియా రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటనను ప్రచురించింది.

"ఘర్షణ కోసం అమెరికా బలమైన ఉన్మాదానికి ఇది అద్దం పడుతోంది. వాషింగ్టన్ ప్రమాదకర కవ్వింపు చర్యలతో మేము ఆందోళన చెందుతున్నాం. ఇది కొరియా ద్వీపకల్పం చుట్టుపక్కల తీవ్రమైన సైనిక ఘర్షణకు దారితీయొచ్చు. కవ్వించేవారిపై చర్యలు తీసుకొనే మా చట్టబద్ధమైన హక్కును కచ్చితంగా వాడుకొంటాము" అని ఉత్తర కొరియా రక్షణశాఖ ఆ ప్రకటనలో పేర్కొంది. అమెరికా గుడ్డిగా తన బలాన్ని నమ్ముకొంటోందని వ్యాఖ్యానించింది.

అమెరికాకు చెందిన యూఎస్ఎస్ అలెగ్జాండ్రియా జలాంతర్గామిని బుసాన్ పోర్టులో నిలిపారు. ఇందులోని సిబ్బందికి అవసరమైన నిత్యావసరాలను సరఫరా చేసేందుకు ఈ నిర్ణయం తీసుకొన్నారు. ఈ విషయాన్ని దక్షిణ కొరియా కూడా ధ్రువీకరించింది. కాకపోతే.. ఈ జలాంతర్గామి రాకతో.. దక్షిణ కొరియా, అ అమెరికా పసిఫిక్ దళంలో యూఎస్ఎస్ అలెగ్జాండ్రియా అత్యంత కీలకమైంది. ఇది అత్యంత వేగంగా శత్రువుపై దాడి చేయగలదు. ఇందులో అమెరికాకు అత్యంత ఇష్టమైన తోమహాక్ క్షిపణులు ఉన్నాయి. మరోవైపు ఉత్తర కొరియా ప్రభుత్వ ప్రకటనపై సియోల్ స్పందించలేదు. కొరియా ద్వీపకల్పానికి అమెరికా- దక్షిణ కొరియాల సైనిక చర్యలు ప్రమాదకరమని ఆరోపించింది.

ఉత్తర కొరియా సరిహద్దుకు కేవలం 25 కిలోమీటర్ల దూరంలో వాషింగ్టన్-సియోల్ యుద్ధ విన్యాసాలు నిర్వహించాయి. దీనిపై ఆదివారం ప్యాంగ్ స్పందిస్తూ.. ఇరుదేశాలు ఊహించని పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది.

## మహిళలపై ఇజ్రాయెల్ సేనల కాల్పులు

### కాల్పుల్లో ఎనిమిది నెలల గర్భిణి మృతి



గాజా : గాజాలో కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో.. వెస్ట్బ్యాంక్లో పాలస్తీనా మిలిటెంట్లే లక్ష్యంగా ఇజ్రాయెల్ సైన్యం ఆపరేషన్ చేపట్టింది. హమాస్ కార్యకలాపాలను అడ్డుకునేందుకు ఈ ఆపరేషన్ కొనసాగిస్తున్నట్లు పేర్కొంది. ఈ క్రమంలో వెస్ట్బ్యాంక్లో ఓ ఎనిమిది నెలల గర్భిణి ఐడీఎఫ్ బలగాల కాల్పుల్లో చనిపోవడం స్థానికంగా తీవ్ర ఆందోళనకు కారణమైంది. ఉత్తర వెస్ట్బ్యాంక్లోని తుల్కరమ్ నగరానికి సమీపంలో నూర్ షామ్స్ శరణార్థి కేంద్రం ఉంది. దీనిపై ఇజ్రాయెల్ సైనిక దళాలు ఇటీవల దాడి చేశాయి. ఈ ఘటనలో సోండోస్ జమాల్ అనే ఎనిమిది నెలల గర్భిణి (23) ప్రాణాలు కోల్పోయింది. కడుపులో ఉన్న శిశువును కాపాడేందుకు వైద్యులు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఈ ఘటనలో ఆమె భర్త కూడా తీవ్రంగా గాయపడినట్లు పాలస్తీనా ఆరోగ్యశాఖ వెల్లడించింది.దీనిపై పాలస్తీనీయన్ల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. వెస్ట్బ్యాంక్లోనూ యుద్ధం తరహాలో ఇజ్రాయెల్ సైన్యం వ్యూహాలు అమలు చేస్తోందని ఆరోపిస్తున్నారు. ఐడీఎఫ్ తీరుపై తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ వ్యవహారంపై స్పందించిన ఇజ్రాయెల్ సైన్యం.. గర్భిణిపై కాల్పుల ఘటనపై నేర విచారణకు ఆదేశించినట్లు ప్రకటించింది.

**మరో యువతి మృతి..** అదే ప్రాంతంలో 21ఏళ్ల యువతి కూడా ఇజ్రాయెల్ సైన్యం చేతిలో ప్రాణాలు కోల్పోయింది. ఆమె ఇంటి ముందు సైన్యం అమర్చిన బాంబు పేలడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. అయితే, దీనిపైనా ఇజ్రాయెల్ ఆర్మీ స్పందించింది. ఆ యువతి ఇంట్లో ఓ వాంటెడ్ టెర్రరిస్ట్ ఉన్నాడని, అందుకే తలుపులు పేల్చి వేసినట్లు తెలిపింది. తాము ఎంత వారించినా ఆ యువతి అక్కడ నుంచి కదల్లేదని సైన్యం పేర్కొంది. అయితే, ఆపరేషన్లో సాధారణ పౌరులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని ఓ ప్రకటనలో తెలిపింది.గాజాలో యుద్ధం మొదలైనప్పటి నుంచి వేలాది మంది మృత్యువాతపడ్డారు. అటు వెస్ట్బ్యాంక్, తూర్పు జెరూసలెంలో 905 మంది పాలస్తీనీయన్లు ప్రాణాలు కోల్పోయినట్లు అక్కడి ఆరోగ్య విభాగం వెల్లడించింది. ఇజ్రాయెల్ సైన్యం దాడుల్లో అనేక మంది మిలిటెంట్లు హతమైనప్పటికీ.. ఇటీవల సామాన్యుల మరణాలు పెరుగుతుండటంపై వెస్ట్బ్యాంక్వాసుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది.

# నో వెహికల్ జోన్గా ప్రయాగ్ రాజ్

- కుంభమేళాకు భారీ గా తరలి వస్తున్న భక్తులు
- సుమారు 350 కి.మీ. పొడవున వాహనాలు నిలిచిపోయిన వైనం
- భారీ ట్రాఫిక్ జామ్లు తో కొత్త ఆంక్షలు అమల్లోకి
- మరో 48 గంటల పాటు ఎవరూ ప్రయాగ్రాజ్ కు వెళ్లొద్దని ఎంపి సిఎం వినతి

ప్రయాగ్ రాజ్ : మాఘ పూర్ణిమతో పాటు ఇంకొన్ని రోజుల్లో కుంభమేళా పూర్తికావొస్తుండటంతో ప్రయాగ్రాజ్కు భారీగా భక్తులు తరలిరానున్నారు. ఇప్పటికే గత వారాంతం ఎఫెక్ట్తో 350 కి.మీ. దూరం వరకు వాహనాలు నిలిచిన సంగతి తెలిసిందే. వీటన్నింటిని దృష్టిలోపెట్టుకొని అధికారులు కొత్త ఆంక్షలను అమల్లోకి తీసుకువచ్చారు. మంగళవారం ఉదయం 4 గంటల నుంచి కుంభమేళా ప్రాంతాన్ని నో వెహికల్ జోన్గా మార్పు చేశారు. సాయంత్రం 5 గంటల నుంచి ప్రయాగ్రాజ్ మొత్తాన్ని నో వెహికల్ జోన్గా మారుస్తామని వెల్లడించారు.

శని, ఆదివారాల్లో లక్షల మంది కుంభమేళా యాత్రికులు ఏకంగా 24 గంటలకు పైగా రహదారి పైనే వాహనంలో ఉండిపోవాల్సి వచ్చింది. జబల్పూర్-ప్రయాగ్రాజ్ మార్గంలోని జాతీయరహదారిపై సుమారు 350 కి.మీ. పొడవున వాహనాలు నిలిచిపోయాయి. ఈ ఘటన ప్రపంచంలోనే అతి పొడవైన ట్రాఫిక్ జామ్గా చరిత్ర పుటలకు ఎక్కింది. మరో 48 గంటల పాటు ఎవరూ ప్రయాగ్రాజ్కు వెళ్లొద్దని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రకటించారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ట్రాఫిక్ పరిస్థితులను గూగుల్లో చూసుకుంటూ ముందుకుసాగాలన్నారు. మధ్యప్రదేశ్లోని జబల్పూర్, సివనీ, కట్నీ, మైహర్, సాత్నా, రివా జిల్లాల్లో భారీగా ట్రాఫిక్ జామ్లు అవుతున్నాయి. 50 కి.మీ. మేర దూరం వెళ్లడానికే 10 నుంచి 12 గంటల సమయం పడుతుందని ప్రయాణికులు వాపోతున్నారు.




ఇక, ట్రాఫిక్ ఏర్పాట్ల గురించి సోమవారం రాత్రి ఉత్తర్ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్తో పోలీసులు, అధికారులు సమావేశమయ్యారు. "రోడ్లపై వాహనాలు భారీగా చేరకుండా చూడాలి. రద్దీ లేకుండా చూసుకోవాలి. పార్కింగ్ ప్రాంతాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలి" అని సీఎం ఆదేశాలు ఇచ్చారు. ప్రయాగ్రాజ్లో జరుగుతున్న మహా కుంభమేళా లో మౌని అమావాస్య సందర్భంగా భారీగా భక్తులు తరలిరావడంతో తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. సంగం ఘాట్ వద్ద చోటుచేసుకున్న ఆ దుర్ఘటనలో 30 మంది ప్రాణాలు కోల్పోయారు. దానిని దృష్టిలో ఉంచుకొని మాఘ పూర్ణిమ రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకుండా యూపీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

# ఈవీఎం డేటాను డిలీట్ చేయెుద్దు

- ఈసీకి సుప్రీంకోర్టు ఆదేశాలు
- డేటా తొలగించడానికి ఎలాంటి ప్రక్రియను అనుసరిస్తున్నారు
- సవివరంగా ధర్మాసనానికి తెలియజేయాలని ఎన్నికల సంఘానికి సుప్రీం ఆదేశం



దిల్లీ: ఎన్నికలు పూర్తయిన తర్వాత ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లకు సంబంధించి ఎలాంటి నిర్ణీత ప్రమాణాలు పాటిస్తున్నారంటూ సుప్రీంకోర్టు మంగళవారం ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించింది. ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాత కూడా ఈవీఎంలలో డేటాను తొలగించరాదంటూ దాఖలైన పిటిషన్పై ఈరోజు సుప్రీంలో విచారణ జరిగింది. ఈ పిటిషన్ను అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ దాఖలు చేసింది. "ఈవీఎంలలో డేటాను తొలగించకూడదు. కొత్తగా జోడించకూడదు. వాటిని పరిశీలించాల్సి ఉంది" అని సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. అలాగే ఎన్నికల తర్వాత ఈవీఎంల నుంచి డేటాను తొలగించడానికి ఎలాంటి ప్రక్రియను అనుసరిస్తారో వెల్లడిస్తూ.. 15 రోజుల్లోగా నివేదికను సమర్పించాలని ఆదేశించింది.ఇదిలా ఉంటే.. ఈవీఎం-వీవీప్యాట్ క్రాస్ వెరిఫికేషన్ వ్యవహారంపై దాఖలైన పిటిషన్లను గతంలో సుప్రీం తిరస్కరించిన సంగతి తెలిసిందే. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లో నమోదైన ఓట్లతో 100 శాతం వీవీప్యాట్ల స్లిప్పులను సరిపోల్చి లెక్కించాలన్న పిటిషన్లను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది.ఈవీఎంలో సింబల్ లోడింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత ఆ యూనిట్ను సీల్ చేయాలని ఆదేశించింది. దాన్ని కనీసం 45 రోజుల పాటు భద్రపర్చాలని సూచించింది. ఫలితాల ప్రకటన తర్వాత అభ్యర్థులు ఏడు రోజుల్లోగా తమ అభ్యంతరాలను తెలియజేయాలని పేర్కొంది. అప్పుడు ఇంజినీర్ల బృందం మైక్రో కంట్రోలర్ ఈవీఎంలో బర్న్ చేసిన మెమొరీని తనిఖీ చేయాలని తెలిపింది. ఈ వెరిఫికేషన్కు అయ్యే ఖర్చులను అభ్యంతరాలు లేవనెత్తిన అభ్యర్థులే భరించాలని వెల్లడించింది. ఒకవేళ ఈవీఎం ట్యాంపర్ అయినట్లు తేలితే... ఖర్చులు తిరిగి ఇవ్వాలని సూచించింది.



# తెలంగాణ బీజేపీ అధ్యక్ష పీఠం

# ఎవరికి దక్కేనో?

## ఉత్కంఠ రేపుతున్న అధ్యక్ష పదవి

## రేసులో పలువురు సీనియర్లు - జూనియర్లు

**భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి ఎవరెవరి వరిస్తుందోనన్న చర్చ జరుగుతుంది. పార్లమెంట్ ఎన్నికలు పూర్తయినప్పటి నుండి అధ్యక్ష పదవి రేపు మాపు అంటూ కాలం వెల్లదీశారు. తెలంగాణ బీజేపీలో రగడ రచ్చకెక్కుతోందా..? సంస్థాగత ఎన్నికల్లో అడ్డగోలుగా జిల్లా పార్టీ అధ్యక్షుల నియామకం జరిగిందా..? 38 జిల్లాలు ఒకేసారి అధ్యక్షులను ప్రకటిస్తామని ప్రచారం చేసుకున్న బీజేపీ, కేవలం 19 జిల్లాకు మాత్రమే ఎందుకు పరిమితం అయ్యింది..? అన్ని జిల్లాలకు ఒకేసారి ముహూర్తం ఫిక్స్ చేసుకున్నాక 19 జిల్లాలను పెండింగ్ పెట్టడం వెనక లోగుట్టు ఏంటి..? అసలు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి నియామకంలో ఎందుకు అంత జాప్యం జరుగుతోంది?**

అంతన్నారు, ఇంతన్నారు. ఇదిగో అధ్యక్షుడు, అదిగో అధిష్టానం, ఇదిగో ప్రకటన, అదిగో అనౌన్స్ మెంట్ అంటూ ఊదరగొట్టారు తీరా చూస్తే తుస్ మనిపించారు. రాష్ట్రంలో బీజేపీ పార్లమెంట్ ఎన్నికలో ఫర్వాలేదు అనిపించినా, అసెంబ్లీ పర్వంలో మాత్రం బొక్క బోర్లపడింది. ఇక ఆ ఎన్నికల పర్వం తరువాత బీజేపీ సంస్థాగతంగా ఎన్నికలు నిర్వహించుకుంటోంది. గత ఐదు మాసాల నుంచి సంస్థాగతంగా పోలింగ్ బూత్ నుంచి మండల, జిల్లా, రాష్ట్ర అధ్యక్షుల ఎంపిక ప్రక్రియ కొనసాగిస్తోంది.

తెలంగాణ బీజేపీ అధ్యక్షుడెవరన్నదానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈసారి అధ్యక్ష పీఠాన్ని దక్కించుకునేందుకు ఎవరికి వారు తమ తమ పద్ధతుల్లో ప్రయత్నాలు చేస్తున్నారు. సరిగ్గా ఏడాది కిందట అకస్మాత్తుగా బండి సంజయ్ స్థానంలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని అధిష్టానం నియమించింది. అప్పటి నుంచి కిషన్రెడ్డి తాత్కలికంగా బీజేపీ సారథ్య బాధ్యతలు నెట్టుకొస్తున్నారు. ఈ పదవి కోసం ఇప్పటికే ఈటల రాజేందర్, రఘునందన్ రావు, డీకే అరుణ, ధర్మపురి అర్విందు్ల పోటీపడుతుండగా తాజాగా రాజాసింగ్, పాయల్ శంకర్ సైతం ఆశిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. వీరంతా ఢిల్లీ వేదికగా లాబీయింగ్ చేపడుతున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. అయితే ఫుల్ టైం అధ్యక్షుడిగా రాష్ట్రమంతగా తిరిగి పార్టీని పటిష్టం చేసే నాయకుడికోసం తెలంగాణ బీజేపీ నేతలు, కార్యకర్తలు ఎదురుచూస్తున్నారు. అయితే సంస్థాగత ఎన్నికలు, సభ్యత్వం పేరుతో అధిష్టానం బీజేపీ అధ్యక్షుడి ఎంపిక పెండింగ్ లో పెట్టింది. నాన్చుడు ధోరణితో పార్టీ శ్రేణుల్లో, ఆశవాహుల్లో అధ్యక్షుల పదవులపై ఉత్కంఠ రేపుతూ వచ్చిన కాషాయ పార్టీ.. ఎట్టకేలకు జిల్లా అధ్యక్షులను ప్రకటించింది, బీజేపీ చెప్పుకుంటున్న 38 జిల్లాలకు ఒకేసారి అధ్యక్షులను ప్రకటించి, పార్టీ శ్రేణుల్లో, నేతల్లో నెలకొన్న ఉత్కంఠకు తెరదించుతుందని అందరు అనుకున్నారు . కానీ అందుకు భిన్నంగా 19 జిల్లాకు మాత్రమే అధ్యక్షులను ప్రకటించి మరో 19 జిల్లాలను పెండింగ్ పెట్టడంపై అసహనాలు, నిరసనలు వెల్లువెత్తుతున్నాయి.

### 19 మంది జిల్లా అధ్యక్షులు నియామకం

తెలంగాణలో మొత్తం 19 జిల్లాలకు అధ్యక్షులను ప్రకటించి, మిగతా 19 జిల్లాల అధ్యక్షుల నియామకాన్ని పెండింగ్ లో పెట్టడంతో అధ్యక్షుల నియామకంపై బీజేపీలో రగడ రాజుకుంది. పార్టీలో అసంతృప్తి రాగాలు పీక్ స్టేజికి చేరుకున్నాయి. పాత, కొత్త నేతల మధ్య కిరికిరి బీజేపీ రాష్ట్ర కార్యాలయం మెట్లు నాంపల్లి క్రాస్ రోడ్డుకు చేరుకున్నాయి. పదవి ఆశించి దక్కని వారు నిరాశలో, పదవి దక్కిన వారు సంబరాల్లో మునిగి తేలుతున్నారు. పార్టీ కోసం పనిచేసే వారికి కాకుండా అడ్డగోలుగా నియామకం జరిగిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా ఉన్న కిషన్రెడ్డి మరోసారి కేంద్ర మంత్రి పదవి చేపట్టడడంతో రాష్ట్ర అధ్యక్ష పదవి ఇంకొకరికి ఇస్తారనే ప్రచారం నడుస్తోంది. బీజేపీలోనూ ఒకే వ్యక్తికి ఒక పదవి అనే సంప్రదాయం కొనసాగుతోంది. ఈ పరిస్థితుల్లో కొత్త అధ్యక్షుడి నియామకం తప్పని పరిస్థితి. కొత్త అధ్యక్షుడి నియామకం ఎప్పుడనే విషయంపై స్పష్టత లేనప్పటికీ, అంతర్గత పోరు మాత్రం ముదురుతోంది. పాత వారికి అధ్యక్ష పదవి ఇవ్వాలని కొందరు అంటుంటే మేము అర్హులం కాదా? అని కొత్త వాళ్లు బహిరంగంగానే మాట్లాడుతున్నారు. అధ్యక్ష ఎంపిక విషయంలో అన్ని అర్హతలు తమకు ఉన్నా.. అధిష్టానం ఏ ఈక్వేషన్లను క్రైటీరియాగా తీసుకుందో అంతుపట్టడం లేదని ఆశావహులు మండిపడుతున్నారు.

తొలుత ఏకాభిప్రాయం కుదిరిన 27 జిల్లాలను ప్రకటిస్తామని చెప్పిన నాయకత్వం, 19 జిల్లాలను ప్రకటించి మరో 19 జిల్లాలను పెండింగ్ లో పెట్టడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అంతా ఫైనల్ అని ఫిక్స్ చేసుకున్నాక ప్రకటన చేయకుండా పెండింగ్ పెట్టడం వెనుక మతలబేంటనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. దానికి సంబంధించిన కారణాలపై పలువురు ఆశావహులు ఆరా తీస్తూ, మంతనాలు జరుపుకుంటున్నారు. ఎవరైనా కావాలనే అడ్డుకట్ట వేశారా..? అనే చర్చ జరుగుతోంది.జిల్లా అధ్యక్షుల పేర్లను ఏ జిల్లాకు ఆ జిల్లా ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి పేరిట అనౌన్స్ చేశారు. నిజామాబాద్, వరంగల్, హన్మకొండ, నల్లగొండ, ఉమ్మడి మహబూబ్ నగర్, మేడ్చల్, మల్కాజిగిరి సెగ్మెంట్లలో పాటు సెంట్రల్ హైదరాబాద్ జిల్లాల అధ్యక్షుల ఎంపికపై వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ విషయంలో సీనియర్ నేతలంతా ఒక్కటైనట్లు తెలుస్తోంది. వారంతా రాష్ట్ర నాయకత్వంపై ఆగ్రహంగా ఉన్నట్లు సమాచారం. ఇతర జిల్లాల్లోనూ ఇలాంటి వ్యతిరేకత ఎదురవుతున్నట్లు పార్టీలో చర్చ జరుగుతోంది. అంతే కాదు పలు జిల్లాల పార్టీ శ్రేణులు రాష్ట్ర కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న పరిస్థితి ఉంది. మరికొన్ని జిల్లాల్లో పదవులు దక్కని వారంతా మూటాముల్లె సర్దుకుని పార్టీకి గుడ్ బై చెప్పే యోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. కొందరు నేతల ప్రోద్బలంతో 19 జిల్లాల ప్రెసిడెంట్ల నియామకాన్ని పెండింగ్ పెట్టారన్న టాక్ వినిపిస్తుంది దీని వెనుక చక్రం తిప్పిందెవరనే అంశంపై ఆశావహులు కూపీ లాగా పనిలో పడ్డారంట. ఫైనల్ అయ్యాక కూడా పెండింగ్ పెట్టడంపై రాష్ట్ర నాయకత్వంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. అంతేకాదు మహిళా బిల్లును అమలు చేశామని కాషాయ పార్టీ గొప్పలు చెప్పుకుంటోంది. బీజేపీలో మహిళలకు ప్రాధాన్యమిస్తామని, పార్టీ పదవుల్లోనూ 33 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని ప్రగల్భాలు పలికిన కమలనాథులు తొలి విడుతలో ప్రకటించిన 19 జిల్లాల్లో ఒక్కటంటే ఒక్కటి కూడా మహిళకు ఇవ్వకపోవడం గమనార్హం. గత టర్మ్ లో నలుగురు మహిళలు ఉండగా.. ఈసారి ప్రకటించిన 19 జిల్లాల్లో ఒక్కరు లేకపోవడంపై ఆ పార్టీ మహిళా నేతలు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. మిగిలిన 19 జిల్లాల్లో అయినా మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తారా..? లేదా..? అన్నది సస్పెన్స్ గా మారింది.

### బీసీ సామాజిక వర్గానికే అధ్యక్ష పదవి?

బీసీ సామాజిక వర్గానికి చెందిన వారికే అధ్యక్ష పీఠం ఇవ్వాలని అధిష్టానం భావిస్తుండగా ఎంపీ ఈటల రాజేందర్ కు అధ్యక్ష పీఠం దక్కే అవకాశం ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఏడుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు మంత్రిగా పనిచేసిన అనుభవం ఈటలకు ఉండటంతో మరింత బలం చేకూరింది. మరోవైపు మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ సైతం బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవిపై ఆశలు పెట్టుకున్నారు. ఇప్పటికే బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా కొనసాగుతున్న అరుణ.. కేబినెట్లో చోటు కోసం లాబీయింగ్ కు పాల్పడ్డప్పటికీ అవకాశం రాకపోవడంతో కనీసం బీజేపీ చీఫ్ పదవి అయినా దక్కుతుందనే ఆశతో ఉన్నట్లు సమాచారం.

### అధ్యక్ష పీఠాన్ని ఆశిస్తున్న ఆ నలుగురికీ పరీక్ష

తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవిపై పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, రఘునందన్ రావు, ధర్మపురి అర్వింద్ తో పాటు మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు ఆశలు పెట్టుకున్నారు. ఈ ముగ్గురిలో ఎవరికి వారే తమ ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా సీనియర్ నేత ఈటల రాజేందర్ చాలాకాలంగా అధ్యక్ష పదవి ఇస్తారని ఎదురుచూస్తున్నారు. తెలంగాణలో మాజీ సీఎం కేసీఆర్ కు తానే ప్రత్యామ్నాయ నేతగా ఎదగాలనే లక్ష్యంతో బీజేపీలో చేరిన ఈటల బీజేపీ సభ్యత్వం తీసుకున్న నాటి నుంచి అధ్యక్ష పదవిపైనే గురిపెట్టారు. పార్టీ కూడా ఆయనకు ఆ స్థాయి గౌరవమే ఇచ్చింది. కానీ, కాషాయ సిద్ధాంతాలను అనుసరించి ఇప్పటివరకు ఈటలకు అధ్యక్ష పదవిపై ఇవ్వకుండా నెట్టుకొచ్చింది. ఇక ఆయన పోటీగా మరో ఇద్దరు ఎంపీలు, మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు అధ్యక్ష పీఠాన్ని ఆశిస్తుండటంతో పార్టీ ఈ నలుగురికి పరీక్ష పెట్టిందంటున్నారు.

మొత్తం మీద తెలంగాణలో 19 జిల్లాలకు అధ్యక్షులను ప్రకటించి, రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు అర్హత సాధించినట్లయిందని చెప్పుకుంటున్న కమలదళం ప్రకటించిన అధ్యక్షుల్లో ఒక్క మహిళా కూడా లేకపోవడం, రాష్ట్రంలో ప్రధానంగా ఉన్న యాదవ్ సామాజికవర్గానికి చెందిన వారికి ప్రాధాన్యత ఇవ్వకపోవడం తీవ్ర విమర్శల పాలవుతోంది. కాంగ్రెస్ పార్టీ బీసీని తెలంగాణ అధ్యక్షుడిగా నియమించిన నేపథ్యంలో బీజేపీ కూడా ఈసారి బీసీకే సారథ్య బాధ్యతలు అప్పగించే అవకాశం కనిపిస్తోంది. ఫ్లోర్ లీడర్గా మహేశ్వర్ రెడ్డిని నియమించిన అధిష్టానం, అధ్యక్ష పదవి బీసీకే అప్పగిస్తామనే సంకేతం పంపింది. ఈ కోణంలో కసరత్తు చివరి దశకు చేరుకుంది. ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్ లో ఎవరో ఒకరికి సారథ్య బాధ్యతలు అప్పగించే అవకాశం కనిపిస్తోంది. ఈ దిశగా ఏకాభిప్రాయం కుదరకపోతే కిషన్ రెడ్డి యథావిధిగా మరికొంత కాలం కొనసాగించే అవకాశముంది. ఇదే గనుక జరిగితే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి ఉత్సాహాన్ని కోల్పోతుందని చెప్పక తప్పదు.




### కార్యకర్తల్లో బలం ఉన్న నేతకే పట్టం

తెలంగాణపై భారీగా ఆశలు పెట్టుకున్న కమలం పార్టీ కొత్త అధ్యక్షుడిగా సరైన నేతను ఎంపిక చేయాలని చాలా కాలంగా కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా పలువురు నేతల పేర్లను పరిశీలిస్తున్న బీజేపీ పెద్దలు%ొ% కార్యకర్తల్లో బలం ఉన్న నేతకే పట్టం కట్టాలని నిర్ణయించుకున్నట్లు తాజా సమాచారం. ఇందులో భాగంగా పార్టీ అధ్యక్ష పదవి ఆశిస్తున్న నేతలు అందరికీ పార్టీ సభ్యత్వ నమోదు పరీక్ష పెట్టినట్లు చెబుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణలో బలపడుతూ వస్తున్న బీజేపీ వచ్చే ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే కార్యకర్తల బలం ఎక్కువగా ఉండాలని భావిస్తోంది. ఇందుకోసం గత ఎన్నికల్లో పోలైన 70 లక్షల ఓట్లను పార్టీ సభ్యత్వంగా నమోదు చేయించాలని ఆశిస్తోందంటున్నారు. ఈ టార్గెట్ను చేరుకోడానికి పార్టీ నేతలకు బాధ్యతలు అప్పగించినట్లు చెబుతున్నారు.



# టీమిండియా కు రవిశాస్త్రి వార్నింగ్



: ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఈనెల 19 నుంచి ప్రారంభం కాబోతోంది. డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో పాకిస్థాన్ హైబ్రిడ్ మోడల్లో టోర్నీకి ఆతిథ్యం ఇస్తోంది. ఈ క్రమంలోనే భారత్ మ్యాచ్లు దుబాయ్ వేదికగా జరగనున్నాయి. భారత్తో సహా పాకిస్థాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్ ఒకే గ్రూప్లో ఉన్నాయి. క్రికెట్ లవర్స్ అంతా ఫిబ్రవరి 23 జరగబోయే దాయాదుల మధ్య పోరును ప్రత్యక్షంగా చూసేందుకు కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే టీమిండియా కు భారత మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి వార్నింగ్ ఇచ్చాడు. సొంత గడ్డపై పాక్ జట్టు అత్యంత ప్రమాదకర జట్టని భారత మాజీ చీఫ్ కోచ్ రవిశాస్త్రి అన్నాడు. అద్భుతమైన పేస్ ఎటాక్ ఆ జట్టు సొంతమని అన్నారు. వరుస మ్యాచ్లలో విజయం సాధించి ఆ జట్టు సెమీ ఫైనల్కు సునాయసంగా వెళ్లే ఛాన్స్ ఉ ందని అన్నారు. డిఫెండింగ్ ఛాంపియన్ పాకిస్థాన్ వరుసగా దక్షిణాఫ్రికా, జింబాబ్వే, ఆస్ట్రేలియాలపై వన్డే సిరీస్ విజయాలు సాధించిన ఉత్సాహంతో ఛాంపియన్స్ ట్రోఫీలో అడుగు పెడుతోందని అన్నారు. అదేవిధంగా 8 నెలలుగా వన్డేల్లో ఆ జట్టు ప్రదర్శన అద్భుతంగా ఉందని కొనియాడారు. మరోవైపు దక్షిణాఫ్రికా లో మంచి ప్రదర్శనలు ఇచ్చిందని గుర్తు చేశారు. పాక్ ఓపెనర్ సయిమ్ అయూబ్ ) సేవలు అందుబాటులో లేకపోయినా సొంతగడ్డపై పాక్ ప్రమాదకర జట్టేనని అన్నారు. నాకౌట్కు అర్హత సాధిస్తే పాక్ మరింత ప్రమాకర జట్టుగా తయారవుతుందని రవిశాస్త్రి జోస్యం చెప్పారు. అయితే, రవిశాస్త్రి చేసిన వ్యాఖ్యలను ఆస్ట్రేలియా మాజీ సారథి రికీ పాటింగ్ ) ఏకీభవించాడు. పాక్ ఫాస్ట్ పేస్ విభాగం స్ట్రాంగ్గా ఉందన్నారు. ఆ జట్టులో షహీన్ అఫ్రిది ( నసీమ్ షా లాంటి టెక్నిక్ ఉన్న బౌలర్లు ఉన్నారని.. వారు ఏ జట్టు బ్యాటింగ్ లైనప్ను అయినా కూల్చేయగలరని కామెంట్ చేశారు.

# భారత్, పాక్ మ్యాచ్ అంపైర్లు వీరే




చాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా మ్యాచ్లకు దుబాయ్ ఆతిథ్యమిస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం భారత జట్టు ఇంగ్లాండ్తో వన్డే సిరీస్ ఆడుతుంది. ఇప్పటికే సిరీస్ భారత్ కైవసం చేసుకోగా.. బుధవారం ఆఖరి వన్డే జరగనుంది. ఈ నెల 19 నుంచి చాంపియన్స్ ట్రోఫీ ప్రారంభంకానుంది. అందుకు నాలుగు రోజుల ముందు అంటే ఈ నెల 15న రోహిత్ సేన దుబాయ్కు వెళ్లనున్నట్టు తెలుస్తోంది. ఐసీసీ టోర్నీకి ముందు టీమిండియా ఎలాంటి వార్మప్ మ్యాచ్ ఆడటం లేదు. సాధారణంగా ఐసీసీ ఈవెంట్కు ముందు ఒక్కటైనా ప్రాక్టీస్ మ్యాచ్ ఆడతారు. కానీ, బిజీ షెడ్యూల్ కారణంగా భారత జట్టు వార్మప్ మ్యాచ్ లేకుండానే టోర్నీలో బరిలోకి దిగనుంది. టోర్నీలో ఈ నెల 20న భారత్ తొలి మ్యాచ్లో బంగ్లాదేశ్తో తలపడనుంది.

క్రికెట్ అభిమానులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న భారత్, పాక్ మ్యాచ్ ఈ నెల 23న జరగనుంది. ఈ దాయాదుల పోరుకు మ్యాచ్ అఫీషియల్స్ను ఐసీసీ సోమవారం ఖరారు చేసింది. పాల్ రీఫిల్(ఆస్ట్రేలియా), రిచర్డ్ ఇల్లింగ్వర్త్(ఆస్ట్రేలియా) ఫీల్డ్ అంపైర్లుగా వ్యవహరించనున్నారు. టీవీ అంపైర్గా మైఖేల్ గోఫ్, ఫోర్త్ అంపైర్గా అడ్రియన్ హోల్డ్స్టాక్, మ్యాచ్ రిఫరీగా డేవిడ్ బూన్ బాధ్యతలు నిర్వర్తించనున్నారు.

# హైదరాబాద్లో ఐపిఎల్ మ్యాచ్‌లు?




మార్చి 21 నుంచి ఐపీఎల్-2025 సీజన్ మొదలవుతుందని ఇప్పటికే బీసీసీఐ ధ్రువీకరించింది. అయితే, ఇంకా షెడ్యూల్ రిలీజ్ చేయలేదు. చాంపియన్స్ ట్రోఫీ ముగిసిన వెంటనే లీగ్ మొదలుకానుంది. మరో 38 రోజులు ఐపీఎల్కు తెరలేవనుండటంతో షెడ్యూల్పై బోర్డు కసరత్తు చేస్తున్నది. వచ్చే వారంలో లీగ్ షెడ్యూల్ విడుదల కానున్నట్టు సంబంధిత వర్గాల సమాచారం. గతేడాది కోల్కతా నైట్ రైడర్స్(కేకేఆర్) టైటిల్ గెలిచిన విషయం తెలిసిందే. డిఫెండింగ్ చాంపియన్ లీగ్ను ప్రారంభించడం ఆనవాయితీ. మార్చి 21న జరిగే ఓపెనింగ్ మ్యాచ్లో ఏ జట్టుతో కేకేఆర్ తలపడనుందో చూడాలి. అలాగే, వచ్చే సీజన్ ఫైనల్కు కోల్కతాలోని ఈడెన్ గార్డెన్స్ ఆతిథ్యమివ్వనున్నట్టు వార్తలు వస్తున్నాయి. క్వాలిఫయర్ 2 కూడా కోల్కతాలోనే నిర్వహించనున్నట్టు తెలుస్తోంది. ఇక, క్వాలిఫయర్ 1, ఎలిమినేటర్ మ్యాచ్లకు హైదరాబాద్లోని ఉప్పల్ స్టేడియాన్ని పరిశీలిస్తున్నట్టు సమాచారం.

# ఐసీసీ అవార్డు గెలుచుకున్న విండీస్ స్పిన్నర్



వెస్టిండీస్ స్పిన్నర్ జోమెల్ వారికన్ జనవరి నెల ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డును గెలుచుకున్నాడు. నామినీలుగా ఎంపికైన టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి పాకిస్థాన్ స్పిన్నర్ నోమన్ అలీని ఓడించి ఈ అవార్డు సొంతం చేసుకున్నాడు. "ఈ అవార్డు గెలుచుకోవడం గౌరవంగా ఉంది" అని అవార్డు గెలుచుకున్న తర్వాత వారికన్ తెలిపాడు. టెస్ట్ క్రికెట్ లో నా మొదటి లక్ష్యం 5 వికెట్లు పడగొట్టడమని.. నా ప్రదర్శనకు ఐసీసీ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని విండీస్ స్పిన్నర్ తెలిపాడు.

జనవరిలో పాకిస్తాన్తో జరిగిన 2 మ్యాచ్ల టెస్ట్ సిరీస్లో అద్భుతంగా బౌలింగ్ తో రాణించాడు. తొలి టెస్టులో రెండు ఇన్నింగ్స్ ల్లో 10 వికెట్లు తీసుకున్న వారికన్.. బ్యాటింగ్ లోనూ రాణించి అజేయంగా 31 పరుగులు చేశాడు. రెండో టెస్టులో 11వ స్థానంలో బ్యాటింగ్ కు వచ్చి విలువైన 36 పరుగులు చేశాడు. బౌలింగ్ లో 9 వికెట్లు పడగొట్టి ఈ మ్యాచ్ లో వెస్టిండీస్ గెలవడంతో కీలక పాత్ర పోషించాడు. ఓవరాల్ గా ఈ సిరీస్ లో 19 వికెట్లు పడగొట్టి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు గెలుచుకున్నాడు. మరోవైపు భారత స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఇంగ్లాండ్ పై నాలుగు టీ20 మ్యాచ్ ల్లో 12 వికెట్లు పడగొట్టాడు.

మహిళల విభాగంలో ఆస్ట్రేలియా బ్యాటర్ బెత్ మూనీకి ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు లభించింది. మూనీ వెస్టిండీస్కు చెందిన కరిష్మా రామ్హారక్, అండర్ 19 మహిళల టీ20 ప్రపంచ కప్ విజేత గొంగడి త్రిషలను ఓడించి ఈ అవార్డు గెలుచుకుంది. ఆస్ట్రేలియాకు ఇది వరుసగా రెండో ప్లేయర్ ఆఫ్ ది మంత్. డిసెంబర్ నెలలో కూడా ఆస్ట్రేలియా ప్లేయర్ అన్నాబెల్ సదర్లాండ్ ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు గెలుచుకుంది.

# రసవత్తరంగా ఐఏ అండ్ ఏడీ సౌత్ జోన్ టోర్నమెంట్

**ఉత్కంఠంగా సాగిన మ్యాచ్ లో ఆంధ్ర, తెలంగాణ జట్టుపై**

**తమిళనాడు అనూహ్య విజయం**

**రెండో మ్యాచ్ లో కేరళ జట్టుపై కర్ణాటక ఘన విజయం**




:

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: విజయవాడలోని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయం నేతృత్వంలో ఇండియన్ ఆడిట్స్ మరియు అకౌంట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మంగళగిరి ఏసీఏ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరుగుతోన్న ఐఏ అండ్ ఏడీ సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ -2025 లో భాగంగా రెండో రోజు జరిగిన రెండు మ్యాచ్ లు ఉత్కంఠభరింతగా సాగాయి. మంగళవారం ఉదయం 9 గం.లకు ఆంధ్ర - తెలంగాణ రాష్ట్రాల జట్టు, తమిళనాడు రాష్ట్ర జట్టు మధ్య తొలి మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన తమిళనాడు రాష్ట్ర జట్టు బౌలింగ్ ఎంపిక చేసుకోగా బ్యాటింగ్ ప్రారంభించిన ఆంధ్రా - తెలంగాణ రాష్ట్ర జట్టు నిర్ధేశిత 20 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 154 పరుగులు చేసింది. ఆంధ్రా - తెలంగాణ రాష్ట్ర జట్టు బ్యాట్స్ మెన్ యష్ కొటారి 57 బంతుల్లో మూడు సిక్స్ లు, ఏడు ఫోర్లతో 77 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచారు. తరుణ్ 27 పరుగులు చేశారు. తమిళనాడు జట్టుకు చెందిన అశ్విన్ బాలాజీ 4 ఓవర్లలో 39 రన్స్ ఇచ్చి 2 వికెట్లు పడగొట్టగా రవితేజ డీబీ 4 ఓవర్లలో 45 పరుగులిచ్చి 2 వికెట్లు తీశారు. రాహుల్ బుద్ధి 1 వికెట్ తీసి 12 పరుగులు ఇచ్చారు. అశ్వత్ శ్రీధర్ 3 ఓవర్లలో కేవలం 6 పరుగులు ఇచ్చి 1 వికెట్ తీసి స్కోర్ కట్టడి చేయడంలో కీలక పాత్ర పోషించారు. అనంతరం 155 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ కు దిగిన తమిళనాడు జట్టు ఐదు వికెట్ల తేడాతో ఆంధ్రా, తెలంగాణ జట్టుపై విజయం సాధించింది.



ముగిసే నాటికి నాలుగు వికెట్లు కోల్పోయి తమిళనాడు జట్టు లక్ష్యం చేరేందుకు చివరి 27 పరుగులు చేయాల్సి రాగా 19వ ఓవర్లో చేయటంతో చివరి ఆరు బంతుల్లో 23 ఈ క్రమంలో ఆంధ్రా, తెలంగాణ జట్టు మొదటి రెండు బంతులు బాట్స్ సిక్స్ లు కొట్టడంతో బంతికి క్యాచ్ అవుట్ వ రు గు లు

తమిళనాడు జట్టు 18 ఓవర్లు 128 పరుగులు చేసింది. రెండు ఓవర్లలో 12 బంతుల్లో నాలుగు పరుగులు మాత్రమే పరుగులు చేయాల్సి వచ్చింది. గెలుస్తుందనుకున్న తరుణంలో మెన్ ఫ్రాన్సిస్ రోకిన్స్ వరుసగా లక్ష్యం క్రమంగా తగ్గింది. మూడో కాగా చివరి మూడు బంతుల్లో 11 చేయాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో బ్యాటింగ్ కు వచ్చిన విఘ్నేష్ సింగిల్ తీయగా వేదాంత్ భరద్వాజ్ వరుసగా ఫోర్, సిక్స్ కొట్టడంతో విజయం తమిళనాడు జట్టును వరించింది. తొలి మ్యాచ్ లోనూ అద్భుత ప్రదర్శన కనబర్చిన వేదాంత్ భర ద్వాజ్ రెండో మ్యాచ్ లోనూ తనదైన శైలిలో ఆడి కేవలం 53 బంతుల్లో 3 సిక్స్ లు, 4 ఫోర్లతో 62 పరుగులు సాధించారు. అబ్దుల్ బాజిత్ 24 బంతుల్లో 3 సిక్స్ లు, 2 ఫోర్లతో 33 పరుగులు చేశారు.

మధ్యాహ్నం కర్ణాటక, కేరళ మధ్య జరిగిన మ్యాచ్ లో మొదట టాస్ గెలిచిన కర్ణాటక ఫీల్డింగ్ ఎంచుకొంది. ఈ క్రమంలో బ్యాటింగ్ కు దిగిన కేరళ నిర్ధేశిత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 127 పరుగులు చేసింది. కేరళ బ్యాట్స్ మెన్స సచిన్ 29 పరుగులు, శ్యామ్సన్ 24 పరుగులు చేశారు. కర్ణాటక బౌలర్స్ దర్శన్ 4 ఓవర్లలో 21 రన్స్ ఇచ్చి 3 వికెట్లు పడగొట్టగా అర్జున్ గౌడ 4 ఓవర్లలో 29 పరుగులు ఇచ్చి 2 వికెట్లు పడగొట్టారు. ఏఎం కిరణ్ 4 ఓవర్లలో 18 పరుగులు ఇచ్చి 1 వికెట్ పడగొట్టారు. అనంతరం బ్యాటింగ్ చేపట్టిన కర్ణాటక కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 128 పరుగులు చేసి 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్ లో కర్ణాటక బ్యాట్స్ మెన్ అభిరాత్ రెడ్డి 37 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్ లతో 50 పరుగులు చేయగా అర్జున్ హొయసాలా 25 బంతుల్లో 6 ఫోర్లు, ఒక సిక్స్ కొట్టి 41 పరుగులు చేశారు. ఎస్ఎస్ 21 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్ లతో 29 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.. కేరళ బౌలర్లలో మణుకృష్ణన్ 25 పరుగులు ఇచ్చి 1 వికెట్ పడగొట్టగా, మిథున్ 29 పరుగులు ఇచ్చి 1 వికెట్ పడగొట్టారు. అంతిమంగా కర్ణాటక విజయాన్ని ఆపలేకపోయారు.



బుధవారం ఉదయం 9 గం.లకు కేరళ మరియు తమిళనాడు జట్ల మధ్య, అనంతరం మధ్యాహ్నం 1 గం.లకు ఆంధ్రా- తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల మధ్య జరగనున్నాయి.

ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్స్ భాస్కర్ కల్లూరు, కిషోర్ రెడ్డి, ఆర్. శ్యామ్, రాకేష్ నాయక్, ఎన్. నిఖిలలు అభినందించారు. మె- రుగైన ఆటతీరు కనబర్చిన టీమ్ ను ప్రశంసించారు.

# మరో మైల్‌స్టోన్‌కు దగ్గరలో రోహిత్

**ఒకే దెబ్బతో నలుగురి రికార్డ్ బ్రేక్ చేసే ఛాన్స్!**

**ఇంగ్లాండ్ తో మూడో వన్డే- భారీ రికార్డు పై రోహిత్ కన్ను**

**రెండో బ్యాటర్ గా నిలిచే ఛాన్స్!**



ఇంగ్లాండ్తో రెండో వన్డేలో టచ్లోకి వచ్చిన టీమ్ఇండియా రోహిత్ శర్మ మరో భారీ రికార్డ్పై కన్నేశాడు. వన్డేల్లో ఓ అరుదైన రికార్డుకు హిట్మ్యాన్ అతి చేరువలో ఉన్నాడు. మరో 13 పరుగులు చేస్తే వన్డేల్లో వేగంగా 11,000 పరుగులు చేసిన రెండో ఆటగాడిగా నిలుస్తాడు. అయితే రోహిత్ శర్మ ఇప్పటివరకు 267 వన్డేల్లో 49.27 సగటుతో 10,987 పరుగులు చేశాడు. ఇందులో 32 సెంచరీలు, 57 హాఫ్ సెంచరీలు ఉండటం విశేషం.

కాగా, వన్డేల్లో అత్యంత వేగంగా 11వేల పరుగులు చేసిన జాబితాలో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ముందున్నాడు. అతడు 222 మ్యాచ్లోనే ఈ మైలురాయి అందుకున్నాడు. ఆ తర్వాతి స్థానాల్లో సచిన్, పాంటింగ్ వరుసగా ఉన్నారు.


**వన్డేల్లో అత్యంత వేగంగా 11వేల పరుగులు చేసిన ఆటగాడు**

విరాట్ కోహ్లీ (భారత్) - 222 ఇన్నింగ్స్లో
సచిన్ టెండూల్కర్ (భారత్) - 276 ఇన్నింగ్స్లో
రికీ పాంటింగ్ (ఆస్ట్రేలియా) - 286 ఇన్నింగ్స్లో
సౌరభ్ గంగూలీ (భారత్) - 288 ఇన్నింగ్స్లో
జాక్వెస్ కలిస్ (దక్షిణాఫ్రికా) %-% 293 ఇన్నింగ్స్లో
కుమార సంగక్కర (శ్రీలంక) - 318 ఇన్నింగ్స్లో
ఇంజామామ్ ఉల్ హక్ (పాకిస్థాన్) - 324 ఇన్నింగ్స్లో
సనత్ జయసూర్య (శ్రీలంక) -354 ఇన్నింగ్స్లో
మహేల జయవర్ధెనె (శ్రీలంక) - 368 ఇన్నింగ్స్లో

**రోహిత్ శర్మ సాధించిన రికార్డులు**

రోహిత్ శర్మ తాజా శతకంలో పలు రికార్డులను బద్దలు కొట్టాడు. వన్డే క్రికెట్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో టాప్-10లోకి దూసుకొచ్చాడు. రాహుల్ ద్రవిడ్ (10,889 పరుగులు, 318 ఇన్నింగ్స్ లు)ను అధిగమించి హిట్ మ్యాన్ పదో స్థానంలో నిలిచాడు. ప్రస్తుతం రోహిత్ 10,964 పరుగులు (264 ఇన్నింగ్స్ లు)చేశాడు.

ఇక భారత్- ఇంగ్లాండ్ మధ్య మూడో వన్డే బుధవారం జరగనుంది. హిట్మ్యాన్ మరోసారి విజృంభిస్తే, ఈ మ్యాచ్లోనే అతడు ఈజీగా ఈ మైలురాయి అందుకునే ఛాన్స్ ఉంది. మూడో మ్యాచ్కు అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియం వేదిక కానుంది.



# ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్ ఫేవరెట్లు ఎవరంటే?

**ముత్తయ్య మురళీధరన్**

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 సమరం మరో వారం రోజుల్లో మొదలవనుంది. ఈ మెగా టోర్నీలో భారత్, పాకిస్థాన్ ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఇంగ్లాండ్, సౌతాఫ్రికా, అఫ్గానిస్థాన్, బంగ్లాదేశ్ జట్లు పాల్గొననున్నాయి. భారత్ ఆడే మ్యాచ్లు దుబాయ్లో మిగతా మ్యాచ్లన్నీ పాక్లో నిర్వహించేలా షెడ్యూల్ రూపొందించారు. 29 ఏళ్ల తర్వాత పాకిస్థాన్ ఐసీసీ ఈవెంట్కు ఆతిథ్యమిస్తుండటం విశేషం. టోర్నీ ఆరంభానికి మరికొన్ని రోజులే మిగిలి ఉండటంతో ఏఏ జట్లు సెమీస్కు చేరతాయి, ఏ జట్టు విజేతగా నిలిచే అవకాశముందనే దానిపై మాజీలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. భీకరమైన పేస్ దాడి కలిగిన పాక్ సెమీఫైనల్ చేరుకుంటుందని భారత మాజీ చీఫ్ కోచ్ రవిశాస్త్రి, ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ ఇప్పటికే అంచనా వేశారు. తాజాగా శ్రీలంక దిగ్గజ స్పిన్నర్ ముత్తయ్య మురళీధరన్భా రత్, పాకిస్థాన్లను టైటిల్ ఫేవరెట్లుగా ఎంచుకున్నాడు.

'టోర్నీలో భారత్, పాకిస్థాన్ టైటిల్ ఫేవరెట్లు. కానీ, కచ్చితంగా ఈ జట్టే ఛాంపియన్గా నిలుస్తుందని నమ్మకంగా చెప్పలేం. టోర్నీలో స్పిన్ బౌలింగ్ అనేది కీలకం. పాక్ పిచ్లు స్పిన్నర్లకు సహకరిస్తాయి. యూఏఈ పిచ్లు కూడా స్పిన్ బౌలింగ్కు అనుకూలిస్తాయి. ఈ టోర్నీలో స్పిన్నర్లు ఎక్కువ ప్రభావం చూపిస్తారు. భారత జట్టులో నలుగురు స్పిన్నర్లున్నారు. అఫ్గానిస్థాన్, బంగ్లాదేశ్ స్పిన్ ఎటాక్ బలంగా ఉంది. టీమ్ఇండియా, పాకిస్థాన్ జట్లు స్పిన్తోపాటు పేస్ బౌలింగ్లో పటిష్టంగా ఉన్నాయి' అని మురళీధరన్ పేర్కొన్నాడు. విరాట్ కోహ్లీ పేలవఫామ్తో ఇబ్బందిపడుతుండగా.. రోహిత్ శర్మ ఇంగ్లాండ్పై సెంచరీ చేసి ఫామ్లోకి వచ్చాడు. ఈ అంశంపై మురళీధరన్ మాట్లాడాడు. 'ఇద్దరు అసాధారణ ఆటగాళ్లు. వరల్డ్ క్లాస్ బ్యాటర్లు. ఫామ్ అనేది తాత్కాలికం. క్లాస్ అనేది శాశ్వతమని నేనెప్పుడూ చెబుతుంటా. రోహిత్ సెంచరీ చేశాడు. విరాట్ కూడా ఫామ్లోకి వస్తాడు. ఈ ఇద్దరు రాణిస్తే టోర్నీలో భారత్ ఛాంపియన్స్ ట్రోఫీని సాధిస్తుంది" అని మురళీధరన్ వివరించాడు.

ఛాంపియన్స్ ట్రోఫీ చివరి ఎడిషన్ 2017లో నిర్వహించగా పాకిస్థాన్ ఛాంపియన్గా నిలిచింది. ఫైనల్లో భారత్పై పాక్ 180 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. తర్వాత ఇరు జట్ల మధ్య ఆరు వన్డేలు జరగ్గా ఐదు మ్యాచ్లో టీమ్ఇండియాదే విజయం. ఒక మ్యాచ్ రద్దయింది. ఈ ఛాంపియన్స్ ట్రోఫీలో చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్థాన్ మ్యాచ్ఫి బ్రవరి 23న జరగనుంది. ఈ మ్యాచ్లో గెలిచి 2017 ఫైనల్లో ఓటమికి ప్రతీకారం తీర్చుకోవాలని టీమ్ఇండియా పట్టుదలతో ఉంది.

సూర్య
suryachitramagazine@gmail.com
విజయవాడ
బుధవారం
12 ఫిబ్రవరి 2025
10
సూర్య సినిమా

# 'సంక్రాంతికి వస్తున్నాం'ని సెలబ్రేట్ చేసుకోవడం చాలా ఆనందంగా వుంది

విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్ ఫుల్ బ్యానర్ శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పొంగల్ బ్లాక్ బస్టర్ 'సంక్రాంతికి వస్తున్నాం'. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని గ్రాండ్ గా నిర్మించారు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్ గా నటించారు. సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో చార్ట్ బస్టర్ మ్యూజిక్ ఇచ్చారు. జనవరి 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం అందరినీ అద్భుతంగా అలరించి, అత్యధిక వసూళ్ళు సాధించిన మొదటి తెలుగు రిజినల్ చిత్రంగా చరిత్ర సృష్టించి సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ విక్టరీ వేడుకని నిర్వహించింది. దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు ఈ వేడుకకు అతిథిగా హాజరయ్యారు. డైరెక్టర్ హరీష్ శంకర్, వశిష్ట, వంశీపైడిపల్లి స్పెషల్ గెస్ట్ లు గా హాజరయ్యారు. ఈ వేడుకలో నిర్మాతలు చిత్ర యూనిట్ తో పాటు ఎగ్జిబిటర్స్ డిస్ట్రిబ్యూటర్స్ కి షీల్డ్స్ అందించారు. విక్టరీ వేడుకలో విక్టరీ వెంకటేష్ మాట్లాడుతూ.. ఇండస్ట్రీ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ 'సంక్రాంతికి వస్తున్నాం'ని సెలబ్రేట్ చేసుకోవడం ఆనందంగా వుంది. ఓ మంచి దేవుడా.. నేను అడగకుండానే కలియుగ పాండవులు సినిమా ఇచ్చావు. నేను అడగకుండానే చాలా హిట్లు ఇచ్చావు. చంటి లాంటి సినిమా ఇచ్చి పెద్ద బ్లాక్ బస్టర్ చేశావు(నవ్వుతూ) ప్రేమించుకుందాం రా, బొబ్బిలిరాజా, సీతమ్మవాకిట్లో, గణేష్, లక్ష్మి,తులసి, రాజా ఇలా ఎన్నో ఇచ్చావు. 2000 లో మళ్ళీ ఒక ఇండస్ట్రీ హిట్ కలిసుందాంరా ఇచ్చావ్. 2025లో ఏం ఆడకుండా



సైలెంట్ గా ఇంత పెద్ద బ్లాక్ బస్టర్ ఇచ్చావు. ఇది కలా నిజమా తెలియడం లేదు. అభిమానులు ప్రేక్షకులు ఇండస్ట్రీలో వున్న వారంతా కోరుకోవడం వలనే ఇది సాధ్యపడిందని భావిస్తున్నాను. ఇంత పెద్ద బ్లాక్ బస్టర్ ఇచ్చిన అందరికీ థాంక్ యూ. ఈ సినిమా బిగినింగ్ నుంచి చాల ఎంజాయ్ చేశాను. మా గురువు గారు రాఘవేంద్రరావు మంచి ఫ్యామిలీ ఫిల్మ్ చేయ్ పెద్ద హిట్ అవుతుందని చెప్పేవారు. ఆయన నమ్మకం నిజమైయింది. నా ఫ్యాన్స్ ఫ్యామిలీ ఆడియన్స్ ఈ సినిమా చాలా గొప్పగా ఆదరించారు. మీ ప్రేమ అభిమానం ఎప్పుడూ కావాలి. పదేళ్ళుగా సినిమా చూడని ఆడియన్స్ కూడా థియేటర్స్ కి వెళ్లి ఈ సినిమా చూడటం చాలా ఆనందాన్ని ఇచ్చింది. అనిల్ అద్భుతమైన పనితీరు కనబరిచాడు, 2027లో మళ్ళీ సంక్రాంతికి వస్తాం. రికార్డులు కాదు. మంచి ఎంటర్ టైన్మెంట్ ఫిలిమ్స్ తో ఆడియన్స్ ఎంజా య్ చేసేలా చూడటం నాకు ఇష్టం. అందరికీ థాంక్ యూ' అన్నారు.

## కన్నప్ప నుంచి శివా శివా శంకరా పాట




డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్టు కన్నప్ప చిత్రాన్ని అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద డా. మంచు మోహన్ బాబు భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. ఈ మూవీకి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఏప్రిల్ 25న ఈ మూవీని ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే కన్నప్ప టీం ప్రమోషన్స్ను మరింతగా పెంచేసింది. మ్యూజికల్ ప్రమోషన్స్లో భాగంగా కన్నప్ప నుంచి ఫస్ట్ సింగిల్ను రిలీజ్ చేశారు. బెంగళూరులోని ఆర్ట్ ఆఫ్ లివింగ్లో శ్రీ శ్రీ రవి శంకర్ గురూజీ చేతుల మీద ఈ పాటను విడుదల చేశారు. బెంగుళూరులోని శ్రీ శ్రీ రవి శంకర్ గారి ఆశ్రమంలో డా.మోహన్ బాబు, విష్ణు మంచు, దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్, కన్నడ డిస్ట్రిబ్యూటర్ రాక్లైన్ వెంకటేష్, నటి సుమలత, భారతి విష్ణువర్ధన్, సంగీత దర్శకుడు స్టీఫెన్ దేవస్సీ, నటుడు అర్పిత్ రాంకా, రామజోగయ్య శాస్త్రితో సహా కన్నప్ప బృందంతో ఈ పాటను రిలీజ్ చేశారు. ఈ చిత్రం భక్తిశ్రద్ధలతో కూడినది, మా మొదటి పాటను శ్రీ శ్రీ రవిశంకర్ గురూజీ ఆవిష్కరించడం నిజంగా మా అదృష్టం అని కన్నప్ప టీం తెలిపింది. కన్నప్ప నిర్మాత డా. మోహన్ బాబు మాట్లాడుతూ..శ్రీశ్రీ రవిశంకర్ గురూజీ ఈ పవిత్ర గీతాన్ని ఆవిష్కరించడం గౌరవంగా భావిస్తున్నాను. కన్నప్ప అనేది శివునితో మమేకం చేయ బడిన చిత్రం. ఇదే మా ప్రయాణానికి అపారమైన ఆధ్యాత్మిక విలువను జోడిస్తుంది అని అన్నారు.శివా శివా శంకరా అంటూ సాగే ఈ పాటను విజయ్ ప్రకాష్ ఆలపించారు.

## మళ్లీ విడుదలవుతోన్న సూర్య సన్నాఫ్ కృష్ణన్



సూర్య ద్విపాత్రాభినయంలో సిమ్రన్, సమీరా రెడ్డి, రమ్య ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'సూర్య సన్నాఫ్ కృష్ణన్'. గౌతమ్ వాసుదేవ్ మీనన్ డైరెక్ట్ చేసిన చిత్రం ఇది. తమిళ్ లో వారనమ్ అయిరమ్ పేరుతో విడుదలైన ఈ చిత్రాన్ని తెలుగులో సూర్య సన్నాఫ్ కృష్ణన్ గా డబ్ చేశారు.2008 నవంబర్ 14న విడుదలైన ఈ చిత్రం తమిళ్ కంటే తెలుగులోనే పెద్ద విజయం సాధించింది. ఆ మధ్య రీ రిలీజ్ చేస్తే అప్పుడూ అద్భుతమైన విజయం అందుకుందీ సినిమా. తాజాగా ఈ ప్రేమికుల రోజు సందర్భంగా మరోసారి తెలుగులో విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా తెలుగు అనువాద బ్యానర్ సి.ఎల్.ఎన్ మీడియా ప్రొడక్షన్ హౌస్ వారు మాట్లాడుతూ.."సూర్య సన్నాఫ్ కృష్ణన్ తెలుగులో ఈ నెల 14న ప్రేమికుల రోజు సందర్భంగా విడుదలవుతోంది. ఈ మూవీలో సూర్య అద్భుతమైన నటన చూపించారు. గౌతమ్ మీనన్ ప్రేమ నేపథ్యంలో ఓ కళాఖండాన్ని సృష్టించారు. హ్యారిస్ జయరాజ్ మ్యూజిక్ ఇప్పటికీ అన్ని వేదికలపైనా ఈ మూవీ పాటలు లేకుండా కనిపించదు. అంతటి ప్రజాదరణ పొందిన పాటలున్న చిత్రం ఇది.పివిఆర్ థియేటర్స్ వాళ్లు ఒక కంటెస్ట్ లవర్స్ డే వీక్ అనే ప్రోగ్రామ్ చేశారు. ఆ వీక్ లో తెలుగు నుంచి సూర్య సన్నాఫ్ కృష్ణన్ ను 12న ప్రదర్శించబోతున్నారు. ఈ మూవీ బుకింగ్స్ ఓపెన్ అయిన కాసేపట్లోనే ఫుల్ అవుతోంది.13న మరో షో వేస్తున్నారు. అది కూడా ఫుల్ అవుతోంది. ప్రేక్షకులకు ఇది అంతటి ఇష్టమైన సినిమా ఇది. ఇక 14న రెండు తెలుగు రాష్ట్రాల్లో అన్ని థియేటర్స్ లోనూ విడుదల కాబోతోంది. ఈ రెండు రాష్ట్రాల్లో అన్ని ప్రాంతాలతో పాటు తెలుగు వెర్షన్ కర్ణాటక, ఓవర్సీస్ మొత్తం మేమే విడుదల చేస్తున్నాము. టోటల్ గా 300లకు పైగా షోస్ ను ప్లాన్ చేశాం. యూత్ అంతా ఈ మూవీ కోసం ఈగర్ గా ఎదురుచూస్తున్నారు అన్నారు.

## 'లైలా' పర్ఫెక్ట్ ఎంటర్టైనర్ : డైరెక్టర్ రామ్ నారాయణ్

మాస్ కా దాస్ విశ్వక్సేన్ యూనిక్ రొమాంటిక్ యాక్షన్ ఎంటర్టైనర్ 'లైలా' ఎక్సయిటింగ్ ప్రమోషనల్ కంటెంట్తో స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రానికి రామ్ నారాయణ్ దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్పై సాహు గారపాటి నిర్మించారు. ఆకాంక్ష శర్మ హీరోయిన్ గా నటిస్తోంది. పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. లైలా ఫిబ్రవరి 14న బిగ్ స్క్రీన్స్ లో విడుదల కానుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ రామ్ నారాయణ్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**లైలా ఐడియా ఎప్పుడు వచ్చింది? ప్రాజెక్ట్ ఎలా స్టార్ట్ అయ్యింది?**

బట్టల రామస్వామి బయోపిక్ సినిమా చేశాను. అది 2021లో రిలీజై మంచి హిట్ అయ్యింది. ఈ సినిమా తర్వాత ఓ యూనిక్ కథ చేయాలనుకున్నాను. హీరో లేడి గెటప్ వేయడం యూనిక్ కాన్సెప్ట్. ఈ మధ్య అలాంటి కథలు రాలేదు. క్యారెక్టరైజేషన్ కుదిరితే అద్భుతంగా వస్తుంది. బ్యూటీపార్లర్ లో పని చేసే మేల్ క్యారెక్టర్ ని పెడితే లాజికల్ గా జస్టిఫికేషన్ వస్తుందనే ఆలోచన కథ రాయడం మొదలుపెట్టాను. ఓల్డ్ సిటీ బ్యాక్ డ్రాప్ నాకు చాలా ఇష్టం. ఆ బ్యాక్ డ్రాప్ లో సినిమా బాగా కుదిరింది. ఇది పెర్ఫెక్ట్ ఎంటర్ టైనర్.

హీరోని వెదకడం చాలా ఛాలెంజ్ గా అనిపించింది. ఈ క్యారెక్టర్ చేయడానికి చాలా గట్స్ కావాలి. లాస్ట్ హోప్ గా విశ్వక్ గారు ఓకే చేశారు. విశ్వక్ ఒప్పుకోవడం సాహు గారి గ్రేట్ నెస్. విశ్వక్ కి మాస్ ఇమేజ్ వుంది. కథ చెప్పినవుడు తను ఎలా తీసుకుంటారో అనే భయం వుండేది. విశ్వక్ కి ఇలాంటి లేడీ గెటప్ చేయాలని కోరిక వుండేది. ఇంతకుముందు రెండు కథలు విన్నారట. ఈ కథ ఆయనకి బాగా కనెక్ట్ అయ్యింది. విశ్వక్ రావడంతో ప్రాజెక్ట్ నెక్స్ట్ లెవల్ కి వెళ్ళింది.

**ట్రైలర్ చూస్తే బోల్డ్ నెస్ ఎక్కువైయిందని అనిపిస్తోంది?**

ఇందులో వల్గారిటీ వుండదు. నాటీనెస్ వుంటుంది. ఈ కథకు ఆ నాటీనెస్ కావాలి. విజువల్ గా సినిమా చాలా క్లీన్ గా వుంటుంది. క్లాస్ మాస్ ఫ్యామిలీ ఆడియన్స్ అందరూ ఎంజాయ్ చేసేలా వుంటుంది.

**విశ్వక్ కి లేడి గెటప్ కోసం ఎలాంటి వర్క్ చేశారు?**

లేడి గెటప్ అంటే మాకూ భయమే. అయితే రెమో సినిమాకి ప్రోస్తటిక్ చేసిన నిక్కీని సంప్రదించాం. విశ్వక్ లేడి గెటప్ లో అదిరిపోతారని నిక్కీ చెప్పడంతో మాకు ఇంకా నమ్మకం వచ్చింది. మేము ముందు ఎఐ లో క్రియేట్ చేసి చూసుకున్నాం. తర్వాత లుక్ టెస్ట్ చేశాం. ఫస్ట్ లుక్ రిలీజ్ చేసినప్పుడు అవి విశ్వక్ కళ్ళు కాదని చాలమంది అనుకున్నారు. నిజానికి అవి ఆయన కళ్ళే. నా దగ్గర ఒరిజినల్ ఫొటోస్ కూడా వున్నాయి.

**ఇందులో మదర్ ఎమోషన్ వుందని విన్నాం?**

అవును.సోనూ మోడల్ కి ఆ పార్లర్ అంటే ఎందుకు అంత ఇష్టం అనేది చాలా ఎమోషనల్ గా వుంటుంది. కామెడీ యాక్షన్ రోమాన్స్ ఎమోషన్ అన్నీ వుంటాయి. విశ్వక్ సినిమా నుంచి ఏం ఆశిస్తామో అందుకు పదిరెట్లు ఎక్కువగా వుంటుంది.

**ఇందులో విశ్వక్ రెండు పాటలు రాశారు కదా?**

అవును. ఆయన లిరిక్స్ కూడా రాస్తారా అని నాకు తెలీదు. ట్యూన్ పంపిన తర్వాత తను ఓ పాట వినిపించారు. ఎవరు రాశారని అడిగాను. నేనే అని చెప్పారు. తను అప్పటికప్పుడే రాసేస్తాడు. లియోన్ జోన్స్ మంచి మ్యూజిక్ ఇచ్చాడు. తనకి విశ్వక్ కి మంచి సింక్ వుంది. అది ఈ సినిమాకి ప్లస్ అయ్యింది. రిచర్డ్ ప్రసాద్ బ్యూటీఫుల్ విజవల్స్ ఇచ్చారు. ఆయన చాలా విజనరీ కెమరామ్యాన్.

విశ్వక్లో డైరెక్టర్ కూడా వున్నాడు కదా..

**అది మీకు హెల్ప్ అయ్యిందా?**

-ఖచ్చితంగా ప్లస్ అవుతుంది. ఒక నటుడికి అన్నీ తెలిసుంటే చాలా హెల్ప్ అవుతుంది. డైరెక్టర్ చాలా ఫ్రీ అయిపోతాడు. తన విజన్ నాకు చాలా ఇష్టం. చాలా మంచి పాజిటివ్ గా ఈ జర్నీ జరిగింది.



**కామాక్షి క్యారెక్టర్ గురించి?**

మేము ఇంకా ఆ క్యారెక్టర్ రివిల్ చేయలేదు. చాలా స్పెషల్ క్యారెక్టర్. సినిమా చూసి 'వావ్' అంటారు. అద్భుతంగా నటించారు. చాలా సపోర్ట్ చేశారు.

**లైలా టైటిల్ గురించి?**

ఇందులో సోను మోడల్ లైలా..ఈ రెండు క్యారెక్టర్స్ పై కథ నడుస్తుంది. లైలా ఈ సినిమాకి యూఎస్పీ. లైలా వచ్చిన తర్వాత స్క్రీన్ పై మ్యాజిక్ వుంటుంది. అందుకే సినిమాకి లైలా యాప్ట్ టైటిల్. లైలా గెటప్ లో విశ్వక్ చూసి వారి ఫ్యామిలీ చాలా సర్ ప్రైజ్ అయ్యారు. ఈ క్యారెక్టర్ కోసం చాలా కష్టపడ్డారు. ఆయన కష్టానికి తగిన ఫలితం వస్తుంది. ఇందులో కామాక్షి, ఆకాంక్ష, అభిమన్యు సింగ్ క్యారెక్టర్స్ కూడా చాలా కీలకంగా ఉంటాయి. ఇందులో అభిమన్యు సింగ్ కామెడీని చాలా ఎంజాయ్ చేస్తారు. ఆకాంక్ష ది జిమ్ ట్రైనర్ క్యారెక్టర్. తను మంచి డ్యాన్సర్. వారి కెమిస్ట్రీ చాలా బ్యూటీఫుల్ గా వుంటుంది.

## చందమామకి చుక్కెదురైందా?



ఒకప్పుడు టాలీవుడ్ని ఏలిన భామ చందమామ. సీనియర్ హీరోల నుంచి దాదావు మెగా కాంపౌండ్లో ఉన్న హీరోలందరితోనూ జతకట్టింది. మరి అలాంటి కాజల్ అగర్వాల్కి ప్రస్తుతం టైమ్ బాలేదా.. అంటే బాలేదనే చెప్పాలి. అమ్మడికి బ్యాడ్ లక్ ఆచార్య నుంచి మొదలైంది. ఆసినిమాలో మెగాస్టార్ చిరంజీవి కి జోడీగా కొరటాల శివ ఎంపిక చేసాడు. కాజల్ పోర్షన్ షూటింగ్ కూడా చేసారు. కట్ చేస్తే సినిమాలో ఎక్కడా కాజల్ కనిపించలేదు. సినిమా రిలీజ్ అయ్యే వరకూ కాజల్ లేదు అన్న సంగతి ఎవరికీ తెలియదు. ఆచార్య సినిమాకి హీరోయిన్ అవసరం లేదని కొరటాల షూటింగ్ పూర్తయిన తర్వాత భావించడంతో ఎడిటింగ్ లో తీసేసారు. అలాగని కాజల్ కి ఎలాంటి నష్టం చేయలేదు. తనకు చెల్లించాల్సిన పారితోషికం మొత్తం చెల్లించారు. ఆ తర్వాత నాగార్జున హీరోగా నటించిన ఘోస్ట్ లోనూ హీరోయిన్ గా ఎంపికైంది. కానీ చివరి నిమిషంలో ఆసినిమా నుంచి తప్పించారు. అటుపై నటసింహ బాలకృష్ణ హీరోగా నటించిన భగవంత్ కేసరి'లో నటించింది. ఇందులో పేరుకే చందమామ తెరపై కనిపిస్తుంది. కథ అంతా నడిపించింది బాలయ్య, శ్రీలీల మాత్రమే. అలా సినిమాలో ఉన్నా? కాజల్తో ఎలాంటి ఉపయోగం లేదనిపించాడు అనీల్ రావిపూడి. ఇక మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ గా భావించిన 'ఇండియన్ -2 విషయం లోనూ ఆచార్య తరహా సన్నివేశమే కనిపించింది. కమల్ హీసన్ కి జోడీగా శంకర్ ఎంపిక చేసారు. షూటింగ్ కూడా చేసారు. కానీ లెంగ్త్ ఎక్కువ అవ్వడం సహా కాజల్ పాత్ర అవసరం లేదని భావించిన శంకర్ చివరి నిమిషంలో తీసేసారు. ఇండియన్ -3 లో ఉంటుందని అప్పట్లోనే వెల్లడించారు. ఇంక ఇండియన్ 3 ఉంటుందా? ఊడుతుందా? అన్నది ఆ పెరుమాళ్లకే తెలియాలి. ప్రస్తుతం కాజల్ కన్నప్పలో పార్వతి పాత్ర పోషిస్తుంది. ఇప్పటికే ఆమె లుక్ కూడా రిలీజ్ చేసారు. మరి ఈసినిమాతోనైనా కాజల్ కి న్యాయం జరుగుతుందేమో చూడాలి. లేదంటే కాజల్ పరిస్థితి ఇక ఇంటికే అన్నట్లు సోషల్ మీడియాలో కామెంట్లు వస్తున్నాయి. కాజల్ సీనియర్ హీరోల పక్కన జోడీగా చాలా బావుంటుంది. మరి ఎందుకని దర్శకులు ఆమెను పట్టించుకోవడం లేదో అర్ధం కావడం లేదు.

## 'సింగిల్' గా శ్రీవిష్ణు



ది కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ ఈజ్ బ్యాక్! డిఫరెంట్ స్క్రిప్టను ఎంచుకుంటూ ఎంటర్టైన్మెంట్ ని అందించే హీరో శ్రీ విష్ణు ప్రస్తుతం తన శ్రీవిష్ణు18 మూవీ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ సమర్పిస్తోంది. నిను వీడని నీడను నేనే ఫేం కార్తీక్ రాజు దర్శకత్వం వహిస్తున్నారు. మెగా నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్ కలిసి శ్రీవిష్ణు 18 చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. ఈ చిత్ర టైటిల్ను హిలేరియస్ పోస్టర్, ఆసక్తికరమైన గ్లింప్స్ ద్వారా మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్లో శ్రీ విష్ణు రిబెలియస్ లుక్లో, ఒక చేతిలో మ్యూజిక్ సిస్టం, మరొక చేతిలో దీపావళి క్రాకర్ పట్టుకుని రావడం ఆకట్టుకుంది. 35 ఏళ్ల వయసులో కూడా తాను ఎందుకు ఒంటరిగా ఉన్నాడో హిలేరియస్ గా వివరిస్తూ వెన్నెల కిషోర్ డైలాగ్ తో టైటిల్ గ్లింప్స్ ప్రారంభమవుతుంది. శ్రీ విష్ణు వాలెంటైన్స్ డే రోజున ఒక పార్కులోకి మ్యూజిక్ సిస్టమ్, క్రాకర్ కాల్చడం వంటి సన్నివేశాలు అలరిస్తాయి. అతను రెడ్ బెలూన్లు పేల్చడం, అతని చుట్టూ ఉన్న జంటలను అప్సెట్ అవుతారు. ఆసక్తికరంగా, ఇద్దరు వేర్వేరు అమ్మాయిలు అతన్ని ప్రేమిస్తున్నప్పటికీ, అతను ఒంటరిగా ఉండటం, సినిమా టైటిల్ సింగిల్ అని రివిల్ అవ్వడం క్యురియాసిటీ పెంచింది. పోస్టర్, గ్లింప్స్, టైటిల్ యుత్ ఫుల్ గా వున్నాయి. శ్రీ విష్ణు స్టైలిష్ మేకోవర్ ఆకట్టుకుంది. ఈ గ్లింప్స్ హీరోయిన్లు కేతికా శర్మ, ఇవానా పరిచయమయ్యారు.

## రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ ట్రైలర్



దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమలో ప్రముఖ నిర్మాణ సంస్థల్లో ఒకటైన ఎంటర్టైన్మెంట్ వరుసగా హిట్ చిత్రాలను నిర్మిస్తోంది. ఎంటర్టైన్మెంట్, ప్రదీప్ రంగనాథన్ కాంబోలో బ్లాక్ బస్టర్ లవ్ టుడే చిత్రం వచ్చింది. ఇప్పుడు మళ్లీ ఈ కాంబో రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. ఈ చిత్రాన్ని కల్పాతి ఎస్. అఘోరం, కల్పాతి ఎస్. గణేష్, కల్పాతి ఎస్. సురేష్ నిర్మించారు. ఒరి దేవుడా సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న అశ్వత్ మరిముత్తు దర్శకత్వం వహించారు. ఈ మూవీ ఫిబ్రవరి 21న రాబోతోంది. ఈ క్రమంలో తాజాగా ట్రైలర్ను రిలీజ్ చేశారు. తెలుగులో ఈ చిత్రాన్ని మైత్రీ మూవీస్ విడుదల చేస్తున్నారు. కోస్తాంధ్రలో పూర్వీ పిక్చర్స్ రిలీజ్ చేస్తున్నారు. ఈ ట్రైలర్లో అన్ని రకాల అంశాలను జోడించారు. యూత్కి కావాల్సినంత వినోదం, ప్రేమ, రొమాన్స్, ఫ్యామిలీ ఎమోషన్స్ ఇలా అన్నింటినీ జోడించారు. ఇంజనీరింగ్లో 48 బ్యాక్లాగ్లు పెట్టుకున్న హీరో.. కాలేజీలో పనీ పాటా లేనీ గాలికి తిరిగే ఓ కుర్రాడిగా కనిపించాడు. ప్రేమ, బ్రేకప్, లైఫ్లో సెటిల్ అవ్వడం కోసం కష్టపడే తీరు ఇలా అన్నీ చూపించారు. ఫ్యామిలీ ఎమోషన్ను కూడా ట్రైలర్లో చూపించారు. బాధత్యారాహిత్యంగా ఉండే కుర్రాడి జీవితంలో వచ్చే సమస్యలు, సవాళ్లను చూపిస్తూ.. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఓ ఎంటర్టైనర్ మూవీ అవుతుందని ట్రైలర్ చూస్తేనే తెలుస్తోంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.